



ఆంధ్రసచిత్రవారపత్రిక

50 పైసలు

12-5-72



బిచ్చం పెట్టడంలో కూడా
మీరు బాగా పొదుపు చేస్తు
న్నా రమ్మగారూ!!




ఆ అమ్మాయి నిన్ను
చూసే నవ్వుతోంది అని
అనుకోవడం పొరపాటేమో!


క్షమించండి సార్!
ఉమ్ము ఆపుకో
లేక పోయా!!


కొత్తరకం హేర్ కటింగ్ చేస్తానన్నాడు!! సరే నన్నా!!




క్రొత్త
ఎక్సోటికా టాల్క్
EXOTICA
ప్రశస్తమైన ఆ పరిమళం
ఘుమ ఘుమ ఘుమ చిరకాలమూ
ఘుమ ఘుమా ఘుమ ఘుమా ఘుమ ఘుమా

కాని, వీరికి వందరో[?]ది
కారణం కినుక కనిష్ట వికటకవిన్నైనచో.

3. కిరీటములేని రాణిన్
కిరీటిని మించె యోధుడు ఏకలవ్యుడు
కిష్టిరన్నై గావింతునే
కింపుగ వినుడు కనిష్ట వికటకవి నైనచో.

4. కీచకులను నిర్లక్ష్యంతున్
కీడెంచె కీచకంత కిరాతులు వీర్ని
కీలుబొమ్మనే కాదు
కీటకులు, కనిష్ట వికటకవి నైనచో.

'దుర్గాప్రసాద్' (న్యూఢిల్లీ)

కథలు

14—4—72 సంచికలో ప్రచురించిన గొల్లపూడి రాజ్యలక్ష్మిగారి 'అరిటాకు—ముల్లు' కథ పేరు చూచి అపోహ పడ్డాను. కాని చదివిన తర్వాత కొంచెం ఆశ్చర్యం కలిగింది. ఇలాంటి కథ మీ పత్రికలో వచ్చిందేమా అని. రెండువారాలు చదివిన అనంతరం మంచి కథ చదివామన్న సంతృప్తి కలిగింది.

బి. సీతాదేవి (హైదరాబాద్)

ముఖచిత్రం

31—3—72 ముఖచిత్రం (జమున) చక్కాంతగానో ఆకర్షించినది.

—బొల్లెంపల్లి అన్నపూర్ణ (నవుడూరు)

* * *

ఈ మధ్య కొన్ని అభ్యంతరములు మీ పత్రికలో (మీద) రావడం నేను చదివాను. కొందరికి ముఖచిత్రం మగవారిది, మరికొందరికి స్త్రీలదని ఏవేవో మొదలగునవి, తారలుమీద, వారు నటించడం వల్ల ద్వేషము చూపడం జరిగింది.

నే కోరేదిమిమ్మల్ని, ఏ పాఠకుని విమర్శను పాటించక తుది నిర్ణయము సంపాదకులదేనని భావించు— పాఠకుడు

తరుణీప్రకాశం (హైదరాబాదు

ఉత్తరాలు

సినిమా

నాగేశ్వరరావుగారు సెక్స్ దృశ్యాలన్నీ ద్వంద్వార్థ పాటలను బహిష్కరించమని చెబుతూ వాటి ప్రోత్సహించుచున్నారు అని మేము వ్రాశాము. 14—4—72 వారపత్రికలో గుంటూరు నుంచి శాంతిప్రియగారు మేము వ్రాసినది సవ్యంగా లేదని వ్రాశారు. శాంతిప్రియగారు మా లేఖను మరియు నాగేశ్వరరావుగారి (విజయవాడ, అప్సరథియేటర్) మీటింగులో చెప్పిన ఉపన్యాసం ఒక్కసారి సరిగా చదువుకుని వారి అభిప్రాయం వ్రాస్తే బాగుంటుందేమో!

నటులు వరకట్నం నిషేధించాలి అని చిత్రాల్లో నటిస్తూ వారి కుమారులకు వరకట్నం పుచ్చుకుంటున్నారు అని శాంతిప్రియగారు వ్రాశారు.

ఆ నటులు వారి కుమారులకు వరకట్నం పుచ్చుకున్నది శాంతిప్రియగారు నిరూపించగలరా?

మల్లెలవిజయకుమార్, పెండెంకోటయ్య షేక్‌సర్దార్. హాలీవుడ్ ఫిలింఫాన్స్ అసో సియేషన్, హాలీవుడ్‌సెంటర్ (విజయవాడ

మీకు తెలుసా?

సినిమా శీర్షికలో మీరు ప్రచురించుచున్న 'మీకు తెలుసా?'లో పాఠకులకు అనవసరమైన విషయములు ప్రచురించుచున్నారు. ఉదాహరణకు 31—3—72 పత్రికలో సినీనటి సిమిగారు తమ సౌందర్య పోషణకై ల్యాక్‌హెక్సాకేలమిన్ వాడతారని వ్రాశారు. ఇది ఒక ఎడ్వర్టైజ్‌మెంట్‌లాగ ఉంది. అలాగే 21—4—72 సంచికలో జితేంద్రను 'జితూ' అని పిలుస్తారని, రుషికపూరును 'చింటూ' అని పిలుస్తారని, యింకాయిటువంటివి ప్రతిసంచికలో ఏవో కొన్ని ఉంటూనే ఉన్నవి. ఎవరు సౌందర్యపోషణకు ఏమివాడితే మాకెందుకు, ఏ సినీ నటుని ముద్దుపేరు ఏదైతే మాకెందుకు?

కె. నరసింహారావు (గుంటూరు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

స్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 12–5–72
(శ్రీ విరోధినామ సం॥ అధికవైశాఖమాస॥ బ॥ చతుర్థి)

సంపుటము : 65 సంచిక : 38

స్థాపితము
1908

సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు - 1
విడిప్రతి వెల 50 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	31·20
6 మాసముల చందా	15·60
3 మాసముల చందా	7·80

విషయానుక్రమణిక

ముఖచిత్రం : నటి సీలా.
(ఫొటో : శ్రీ వి. ఎం. కె. మణి)

కథలు :

కంటే వరించిన (పెద్దకథ)	— 10
డ్రీమ్‌గర్ల్	— 17
రామాయణాన్ని మించిన విరహవేదన	— 32
మమత	— 48

సీరియల్ నవలలు :

నాలుగు కుంభాలు	— 24
రాగధార	— 40

వ్యాసాలు, శీర్షికలు, సినిమా:

ఉత్తరాలు—2, ఊమెన్ కార్టూన్ — 5, మోషెదయాన్‌తో నా ప్రణయ జీవితం — 6, హరిరామ్ (కార్టూన్) —13, పిల్లలు—ఆరోగ్యము — 15, వారఫలం — 16, పళ్ళు—గుణాలు 22, ధర్మపథం - 23, కల్కి (గేయం) - 26, హీమోఫీలియా — 31, నిద్ర—నిజాలు—38, పిల్లలమీద కసి, అనురాగరమణి (గేయం)—47, ప్రశ్నావళి 52, ఒకవారం విహరిణం — 53, చిత్రసమీక్షలు — 54, సిప్పాపాటీ — 55, నటి రేణుకతో ఇంటర్వ్యూ — 56, సినిమా, సినిమాడైరీ — 58, మీకు తెలుసా ? — 60, పుస్తకాలు—64.



సున్నిత శాంతికి భారత దేశం సంసిద్ధత
అవసరానికి మించిన ఆహార ఉత్పత్తి జరుగుతుందని
అదిముంచిదే! ఇక నుంచి వాళ్ళ అవసరం మనకి లేదు
ఇవతలకి వచ్చేయి మిత్రమా! అపడవలో నువ్వెక్కడికీ వెళ్ళ లేవు
కాశ్మీరులో కారవక్త్ర
పొరపాటు మాలు
పాకిస్తాన్ వోటమి తరావాత కాశ్మీరులోని పరిస్థితి

మోషే దయాన్‌తో నా ప్రణయ జీవితం

ఎలిషెవా జిన్సిన్

(ఇజ్రేలు భద్రతలకు బాధ్యుడైన రక్షణమంత్రి మోషెదయాన్ అందుకు బదులుగా తానే ఆ రక్షణకు అడ్డై కూర్చున్నారా! ఆయన ప్రేమించి, వదిలేసిన అరబ్‌దేశీయుని కూతురి ద్వారా అంత పని జరుగుతుందా!

'డబ్బుతో నా నోరు మూయరు' అని అన్నది ఎలిషెవా. ఆమె దయాన్‌కన్నా 30 ఏళ్ళు చిన్నది. ఆ చిన్నారి అంతతో ఆగక, తమ ప్రేమాయణ గాథలు లోకానికి చెప్పనారంభించింది.)



దయాన్‌కీ తనకీ మధ్య నడచిన ప్రేమగాథలో ఏ ఒక్క విషయాన్నీ దాచకుండా 'స్టెర్న్' పత్రికా విలేఖరికి వివరించింది ఎలిషెవా.

(గత సంచిక తరువాయి)

వారిద్దరికీ పరిచయమైన మొదటి రోజుల్లోనే మోషెదయాన్ పద్ధతులు కొన్ని ఎలిషెవాను బాధపెట్టేవి. ఎప్పుడూ తనను గురించి తాను పొగుడుకుంటూ చెప్పడం, అత్యాశపడడం ఆయన కెక్కువ నామె అభిప్రాయపడ్డది.

'ఒకసారి మేమిద్దరం హార్టిన్ కేఫ్‌లో వుండగా దయాన్ తక్కున లేచెళ్ళి ఆ హోటలు మేనేజరునడిగి 300 ఇజ్రేలీ పౌనులు అప్పు తీసుకుని, దానికగ్గాను ఓ చెక్కు రాసియిచ్చారు. ఇచ్చేసి, నా దగ్గర కొచ్చి, 'ఈ వెర్రిపీనుగ ఆ చెక్కు బ్యాంకులో మారుస్తా డనుకుంటున్నావా!' అని నవ్వారు.

'ఎందుకివ్వడు ?' అని నేనడిగితే 'ఇలే దానివి. ఆ చెక్కుమీదున్న నా సంతకం అతనికి శిరోధార్యం' అనేశారు, అని చెప్పిం దామె.

ఎలిషెవా కథనం ప్రకారం దయాన్ తన సంతకాలను యీ విధంగా చాలా పనులకు వాడేవారట. ఆయన భార్యకు వున్న ఓ పురావస్తు విక్రయశాలలోని కొన్ని పురావస్తువులమీద ఆయన తన సంతకం చేసేవారు. విదేశంనుంచి వచ్చేవాళ్ళు తన సంతకమున్న ఆ వస్తువుల నెక్కువ ఖరీదిచ్చి కొనడానికగ్గానాయని పని చేసేవారట.

ఇజ్రేలీ పార్లమెంటులో యిదీ ఓ ప్రశ్నగా రూపొందుకొన్నట్లుంది.

*

'మొదట్లో నాతో తన స్నేహాన్నాయన బాహాటంగానే వుంచుకునేవారు. షాపులకు వచ్చి పట్టపగలు రాజవీధిలో కూడా నాతో తిరిగేవారు. డాన్ హోటల్లో కూడా ఆయన నాతో స్వేచ్ఛగా తిరిగేవారు. కాని నాకే ఎందుకో యీ పద్ధతి నచ్చేది కాదు.

'లోకులకు మన మెందుకు భయపడాలి!

కావాలనుకుంటే రేపైనా మనం తిరిగా పెళ్ళి చేసుకోబోతున్నాము కదా' అనేవారు.

'నా ఇరవై రెండో జన్మదినోత్సవానికి రిమూనా ప్రశయుంవద్దనున్న ఏవియా హోటల్లో ఆయన నాకో చక్కని పార్టీ యిచ్చారు. అక్కడంతా చీమని కూడా అనధికారంగా దూరనివ్వని ఆయన రక్షకభటులు మయమే.

ఆ హోటల్లోని హాలు హాలంతా ఖాళీ గానే వుంది హాలు మధ్య మాత్రం ఒక టేబులుంది అది నా పుట్టినరోజు పార్టీ కోసం వేసిన బల్లన్నమాట

'మాయజ్ ఫ్రంట్ క్లిష్టమైన యుద్ధపు రోజులలో కూడా ఆయన తన వుద్యోగాన్నీ వుల్లాసాన్నీ కలిపి హాయిగా అనుభవించేవారు. యుద్ధంనుంచి అర్ధరాత్రయినా సరే తిన్నగా నా వద్దకు వచ్చేసేవారు.

ఏదైనా ఒకనాడు ఆ రోజంతా జరుసెలమ్‌లో కాబినెట్ సమావేశమైనాకూడా కనీసం భోజనం వేళలోనైనా వీలుచేసుకుని, నన్ను చూడ్డానికి ఏవియన్ హోటలుకు హెలికాప్టరు మీద వచ్చేసేవారు.

కానీ, 1969 నవంబరు ఎన్నికల ముందు ఆయనెందుకో కాస్త ఆందోళన పడుతున్నట్టు కనబడ్డారు

ఎలిషా! యీ ఎన్నికలలో గనుక నేను గెలవకపోతే ఏమవుతుందో తెలుసా! గట్టిగా వో సైకిలు కొనడానికి కూడా నా దగ్గర స్తోమత లేనట్టే లెక్క, అన్నారు

దాని తరువాత నెమ్మది నెమ్మదిగా నా మీద ఆయన ప్రేమ చల్లారసాగింది'

అని అన్నది ఎలిషా

కానీ ఎందుకో ఆమెకు బోధపడలేదు. రాజకీయాలకు తన స్నేహం అడ్డమనుకున్నారా? లేక మరోక స్త్రీ స్నేహం దొరికిందా!

దీనికి సమాధానమేమైనాగాని, 57ఏళ్ళ వయస్సున్న వుత్సాహవంతుడు మోషె దయాన్‌కు ఎదురేలేదు. ఆయన మీద జనానికున్న అపేక్ష, ప్రేమ, భక్తి విశ్వాసాలకంతులేదు ఆయన మీదున్న స్త్రీలోలత్వపు కధలు, గాధలు కూడా ఆయన పేరుప్రతిష్ఠలను పిసరు కూడా తగ్గించలేకపోయాయి

ఆ మాటకొస్తే యీ స్త్రీలోలత్వపు కధల వల్ల ఆయన మరి కొంత ఎక్కువ మంది కిష్టుడా యిష్టుడయ్యాడేమోనని చెప్పాలి.

[illegible] ప్రేమాయణం



1967లో దయాన్ దంపతులు తమ కుమార్తె, కుమారుల వివాహాలు చేశారు. దయాన్ దంపతులు విడిపోయిన తర్వాత కుమార్తె వారి తండ్రి, కుమారుని వద్ద తల్లి ఉండటానికి తీర్మానించుకున్నారు.



[illegible] 17ఏళ్ళ ప్రేమాయణం [illegible]



టెల్ ఎవివ్‌లోని ఒక బార్‌లో అపరిచితురాలైన ఒక యువతితో సరాగాలాడుతున్న దయాన్.

త్రం అలా అవలేదు.

ఈ ప్రేమాయణం మూడేళ్ళు విలిచింది.

అన్నాళ్ళు నిలిచినా, ఎంత తక్కువ ప్రారంభమయిందో, అంత తంగునా ఆగిపోయింది దీనికి ఎలిషెవా మాత్రం వూరుకోలేదు. ఆమె ఇజ్రేలీ అరబ్ తండ్రికీ, హిట్లరు కాలం నాటి వియన్నా మంచి వచ్చిన కాందిశీకురాలైన తల్లికి

మోషె దయాన్...

పుట్టినది. 'ఆమె ఎలాగైనా దయాన్ మీద పగతీర్చుకోవాలని విశ్చయం చేసుకుంది.

'ఇంకో అమ్మాయిని పట్టుకోడానికి నన్ను అయన వొదిలారని నేననుకోను. దీనికి ప్రబల రాజకీయ కారణాలేవో వున్నాయి.' అని ఎలిషెవా సచిత్రపత్రిక 'స్పైర్స్'తో అన్నది స్థిరంగా.

'నా కొహెనాడో విచిత్రమైన టెలిఫోను వచ్చింది. ఫోనులో మాట్లాడినాయన తాను మోషెదయాన్‌కు అంగరక్షకుడనని పరిచయం చేసుకున్నాడు. ఆనక, 'రెండు వారాలలో ఎన్నికలు జరుగబోతున్నాయి. ఎంతలేదన్నా దయాన్ నిన్నొదిలిపెట్టేది ఖాయం. కనుక నీ పనులేవైనా వుంటే అవి ముగించుకోమని నా సలహా. ఆ తరువాత మంత్రిగారిని చూడ నీకు వీలుపడదు' అన్నాడు. అంతేగాని దయాన్‌కు పదిహేడేళ్ళనుంచీ పరిచయమున్న రాఖేల్‌రాబినోవిట్స్ విషయము, మా యిద్దరి పరిచయ విషయాలు కూడా తనకు తెలుసునని చెప్పాడు' అని ఎలిషెవా అన్నది.

* * *

ఎలిషెవా దయాన్ను కలిసింది చెక్కుగొడవతో ప్రారంభమైన తమ స్నేహం దాదాపు అంతంపొందినట్టేనని దయాన్ చెప్పారు.

'ఎన్నిక చూడదల్చుకోలేదు అంతే' అన్నారాయన.

'ఏం! ఎందుకు? అసలేం జరిగింది?' అందామె.

దయాన్ చెక్కుచెదరలేదు, బెదరనూ లేదు. 'అదంతే! నేనివిధంగనే జరగాలని అనుకున్నాను' అన్నారాయన స్థిమితంగా. ఎలిషెవా ఏడుస్తూ పరుగున వెళ్ళిపోయింది. ఆ క్షణంనుంచీ ఆమెలో ప్రతీకారవాంఛ రగుల్కొంది.

తన భార్య రత్‌కు తాను విడాకులిచ్చాక ఎలిషెవాను వివాహం చేసుకుంటానని మాటిచ్చి, ఆ మాట నిలబెట్టుకోనందుకు ఆయన మీద 'వాగ్దాన భంగం' అనే కేసు బనాయించాలని ఎలిషెవా, ఆమె తల్లీ ఆలోచించారు. దాంతో దేశరక్షణ మంత్రిగారి రహస్య ప్రేమాయణ విషయం పెద్దర్ల చేతుల్లో కూడా తిరిగింది. తత్ఫలితంగా ఎలిషెవాకు వో 10వేల ఇజ్రాయిల్ పౌనులు లభించాయి. సమస్య పరిష్కారమైనట్టు కనుపించింది.

ఈ డబ్బు ఆమెకు, 'ఆయన — అవబోయే ఆరోగ్య సంబంధమైన' ఖర్చులకుగాను ఏపత్తిడి లేకుండా దయాన్ యిచ్చారు. దీనికి బదులుగా ఎలిషెవా ఆయన మీద చేసిన కొన్ని నేరారోపణల నుః నంహరించుకొని, వాటికి క్షమాపణకోరా



దయాన్ చిన్ననాటి స్నేహితుని భార్య హడ్డాసా ఇర్మియా ఆమె తనకి కన్పిస్తూ ఉండాలనే ఉద్దేశ్యంతో ఆ [illegible] దయాన్ [illegible] వేశారు.

ఈ షరతులకు హొప్పుకోమని లాయర్ని తనను వత్తిడిచేసి, హొప్పందాల మీద సంతకాలు చేయించుకున్నారని ఆ డబ్బును మూడు దఫాల్లో తనకు ముట్ట చెప్పారని ఏలిషెవా అన్నది.

ఇంతకూ ఆమె వుపసంహరించుకో వాల్సిన నేరారోపణ లేమిటి ?

తనకూ, దయాన్‌కూ సంబంధం తెగాక, ఆమె ఆయనకు రాసిన వుత్తరంలో వున్నాయవి.

'నేనా విధంగా వుత్తరం రాసుండకూడదని, నా దగ్గరున్న ఆ వుత్తరం నకలు కాపి చింపివేయాలని చెప్పారు. కానీ నేనా వుత్తరాన్ని చింపలేదు.' అని చెప్పింది ఏలిషెవా.

కానీ యిప్పుడు తానానాడు తీసుకున్న డబ్బు తిరిగి ఆయ్యకు యిచ్చేసెయ్యదల్చుకున్నట్టూ, తన నోరు మూయించడానికి పెట్టిన ఆ డబ్బు తిప్పికొట్టదల్చుకున్నట్టూ చెప్పి, ఏలిషెవా తన వుత్తరంలోని విశాగాలను ఒక్క దయాన్‌కే గాక, ఇజ్రేల్‌కు, అంతర్జాతీయ ప్రెస్సుకూ కూడా తెలియచేసింది.



టెల్ ఎవివ్‌లో జరిగిన ఒక విందులో మో షెదయాన్, డెబ్ సుదియాన్, రశీదయాన్.

(64వ పేజీ చూడండి)

కలలే ఫలించితే

సింగరాజు రామచంద్రమూర్తి



పెద్దకథ:

మా ఆఫీసు ఒక కాలేజిలాంటిది. అందరూ ఇంచుమించు ఒకే వయస్సువారు—కొత్తగా కాలేజి వదిలినవారు. అందువలన కాలేజీలో ఉండే వాతావరణం యావత్తూ మా ఆఫీసులోనూ ఉంటుంది. ఆటల పోటీలు, నాటకాల పోటీలు, సరిగా అటువంటి ఆటలపోటీలో మా బ్రాంచిలో నేను నెగ్గడం వలన హెడ్డాఫీసులో జరిగే పోటీలో మా బ్రాంచి ప్రతినిధిగా విశాఖపట్నం వెళ్లమన్నారు.

అక్కడికి వెళ్ళవలసి రావడం నాకు ఆనందం కలిగించిన విషయం మాత్రం ఇదికాదు. సరోజని చూడగలుగుతున్నా నన్నది మాత్రమే!

ఇద్దరం కలసి చదువుకున్నవాళ్ళం. దగ్గర దగ్గర ఇళ్ళవాళ్ళం. నా అదృష్టం బాగుంటే అంతకన్న దగ్గర కాదగిన వాళ్ళం. ఈ మూడునెలలకాలం సరోజ లేని లోటు నాకు అనుక్షణం కనబడుతూనే ఉంది. అంతగా ఆమెను చూడటానికి మాట్లాడటానికీ అలవాటు పడిపోయాను నేను. అసలు సరోజవైపునుంచి ఆమె తలిదండ్రుల వైపు నుంచి ప్రోత్సాహమే ఉంటే ఈ పాటికి "మదర్పిత చందన తాంబూలాలు..." అంటూ అందరికీ శుభలేఖలు పంచి ఉండేవారు.

అయితే అక్కడే సరోజ ప్రవర్తన నాకు దురూహ్యంగా ఉండిపోయింది. నేనంటే పోనీ ఇష్టం లేదు అంటే అదీ లేదు. ఎంతో బాగా మాట్లాడుతుంది. సరదాగా నవ్వుతుంది. నన్ను చూడగానే ఆమె ముఖంలో కనబడే వెలుగు చాలు నాకు తృప్తి నివ్వటానికి. అసలు మా ఇద్దరి పరిచయం చూసినవారెవ్వరూ మా స్నేహం అంతవరకేనంటే నమ్మలేరు కూడా!

స్కూలు అవగానే ఇద్దరం కొంచెం వేడంగా బయలు దేరే వాళ్లం ఇంటికి. మాపేట వూరికి కొంచెంగా దూరంగా ఉండడం నా అదృష్టం అనుకోటానికి కారణం కూడా అదే! రద్దీలేని ప్రాంతం రాగానే ఇద్దరం పక్కపక్కగా నడుచుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ ఇళ్ళకు — [illegible] వాళ్ళం. మా [illegible]

ఇంకొంచెం పైగా వాళ్ల ఇల్లు. అందువలన ఉదయం స్కూలుకి వెళ్ళాలంటే తనొచ్చి పిన్ను పిలిచే దాకా నేను ఇంట్లోనే ఉండే వాడిని. అప్పుడిద్దరం కలిసి వెళ్లే వాళ్ళం. జనంలో పడగానే తనకి నాకు పదిగజాల దూరం ఉంచి నడిచేవాడివి. కాలేజీలో చేరాక ఆపది గజాలల్లా ఏభయిలోకి పెరిగింది. కలిసి నడవడం కూడా పదిగజాలుగా మారింది. అంటే రోడ్డుకి ఒక పక్క తను మరో అంచున నేనూను.

నాకనిపిస్తుండేది అప్పుడు—ఆడపిల్లలు

మగపిల్లలు క్రొత్తవాళ్లూ స్వభావాలేంటే మన కాలేజీల పద్ధతులు మారాలని. అసలు వాళ్లమధ్య సాన్నిహిత్యం పెరిగితే ఆడ పిల్లల నలా వింతగా చూడడం, పార పాటున మాట్లాడితే గోడలమీదికి పేర్లు ఎక్కడం తగ్గిపోతుందని నా నమ్మకం. ఇదంతా సరోజతో నేనిదివరకులా స్వేచ్ఛగా మాట్లాడలేక పోతున్నానన్న కసి మీద వచ్చిన అభిప్రాయాలయి ఉండవచ్చును కూడా.

మా మధ్య ఈ దూరం సరోజ పెంచినదే కాని నావలన జరిగినది కాదు. ఎటూ ఆమె ఒప్పుకుంటే మావాళ్ళు కూడా నాకు ఆమెను చేసుకుందుకు సిద్ధంగా ఉన్నారని నాకు తెలుసు. కనుక ఇతరులకి భయపడవలసిన అవసరం ఏమీ లేదని నా అభిప్రాయం. అయితే అలా అని సరోజతో నా అభిప్రాయం చెప్పే ధైర్యం నాకుండేది కాదు. దానికి ఆమె ప్రవర్తన కారణం కావచ్చును. నావర్యల వలన ఆమెకా విషయం అర్థమయేలా మాత్రం ప్రవర్తించేవాడిని.

అందుకనే నా ఈ ప్రయాణం నాకెంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పడం. ఉన్న వూళ్లోనే అతి మంచి ఉద్యోగం రావడాన చదువు మానిన వాడిని నేను. తీరికగా ఉండడం ఇష్టం లేక విశాఖవెళ్ళింది సరోజ ఎమ్మే చదివేందుకు. ఇద్దరికీ సంబంధించిన విషయాలు మాట్లాడుకునే వయస్సు ఇద్దరికీ వచ్చిందన్న నానమ్మకం నాది'

సరోజ హాస్టలు గది నంబరు వగయిరాలు తీసుకున్నాను వాళ్ళింటిలో. ట్రెయిన్ దిగడం నేరుగా హాస్టలుకి బయలు దేరాను. అప్పటికి సాయంత్రం నాలు గ్గంటలయింది. అప్పుడు మా ఆఫీసుకి వెడితే కూడా జరిగే పని ఉండదు. పైగా వా ఖంగారు సరోజని కలుసుకోవాలన్నది. ఆలస్యం అయినకొద్దీ ఆమె ఎక్కడి కయినా వెళ్లే ప్రమాదం ఉండవచ్చును.

అప్పుడే యూనివర్సిటీ నుంచి బస్సులు రావడం మొదలవడం వలన హాస్టలు ప్రాంగణమంతా కళకళ లాడుతోంది. ఎక్కడ చూసినా వడిలిపోయిన ముఖాలతో ఉన్న ఆడపిల్లలు _ భుజాలమీద టవల్సు వేసుకుని సబ్బుపెట్టెలతో తిరుగు తున్నారు.

గడుసుదానిలా కాక మామూలుగా అగ పడిన ఒకమ్మాయి దగ్గరకు వెళ్ళి అడిగాను ఫలానా రూంలో సరోజ అనే అమ్మాయి కావాలని.

"వన్ మినిట్ కనుక్కుని వస్తానుండండి" అంటూనే లోపలికి వెళ్ళింది.

"ఎవరి తాలూకో?" అని పరిశీలనగా చూస్తున్న కళ్ళని లక్ష్యపెట్టకుండా అలానే నిలబడ్డాను. వెళ్లిన అమ్మాయి మరో అమ్మాయిని వెంటబెట్టుకుని వచ్చింది. ఆ రెండవ అమ్మాయి నావంక వింతగా చూసి "సరోజకోసమా మీరూను" అనడిగింది.

ప్రశ్న కొంచెం వింతగా తోచినా "అవు నండి" అంటూనే వివరాలు చెప్పాను.

"తెలుసునండి నేను తను రూమ్మేట్సుమి" అని పక్కనున్న అమ్మాయిని చూసి మెల్లిగా ఏమిటో అంది.

"చెప్పు, భయం దేనికి" అందాఅమ్మాయి.

"అసలు ఈయనెవరు?" అంది రెండవ అమ్మాయి ఇందాకకన్న కొంచెం పెద్దగా.

ఇద్దరూ నవ్వుకున్నారు. నేను కొంచెం ఇబ్బందిగా దగ్గాను.

"మరేమీ అనుకోకండి మీరు సరోజకి బంధువా?"

"కాదండి. ఒక ఊరివాళ్లం. మా ఇంటిదగ్గరే వాళ్ళ వాళ్ళున్నారు. నే నేదో ఆఫీసు పనిమీద వస్తే చూసి పోదామని ఇటువచ్చాను." అని నవ్వి "వాళ్ళ వాళ్ళు చూసిరమ్మంటే వచ్చినవాడిని మాత్రం కాను. నా అంతట నేను—వాలంటరీ అన్నమాట!"

వాళ్ళూ నవ్వారు. కొంచెం ధైర్యం కూడా వచ్చినట్లుంది— మొదటి అమ్మాయి అంది "చూడండి, మాకు మా వూళ్ళనుంచి నుంచి ఎవరెవరో వస్తుంటారు. వాళ్ళకి మా పెద్దవాళ్ళు చెప్పి పంపిస్తుంటారు "మా అమ్మాయిని చూసిరమ్మ"నమని. వీళ్ళు ఒకటి చూసి ఇంకోరకంగా చెబుతారు అక్కడి వాళ్లకి. దాంతో మాకు సంజాయిషీలు అడుగుతూ ఇంటినుంచి ఉత్తరాలు రావడం మామూలు; ఇంకోరకం కూడా ఉన్నారు; బాయ్ స్టూడెంట్సు వచ్చి అడుగుతారు ఫలానావాళ్ళు లేరని తెలిసి. అప్పుడు పొర పాటున ఏమయినా చెప్పామనుకోండి. టముకు వేసేస్తారు" అని సాధకబాధకాలు వివర రంగా చెప్పింది.

నేన్నవ్వేశాను. "రెండు రకాలవాడిని కాను నేను. కలిసి చదువుకున్నాము. అంతే! మరీ మీకిబ్బందయితే నే వెడతాను. ఎప్పుడొస్తుందో అయినా చెప్పండి" అన్నాను.

మళ్ళా రెండవమ్మాయి మొదటమ్మాయి వంక చూసిన నవ్వి "ఏం చెప్పగలను" అంది.

"నీ ముఖం, అసలు విషయం ఏమిటని?" అనడిగింది మొదటమ్మాయి.

గొంతుతగ్గించి "రోజారాడూ, వనజా వాళ్ల పినతల్లికొడుకు, అతనితో షికారుకి వెళ్లింది. ఇప్పుడేం ఖర్మ గంటయింది. సినిమాక్కూడా వెడతారేమో" అంది.

మొదటమ్మాయి నా వంక తిరిగి చూసి నవ్వి "ఎక్కడికో వెళ్లిందిటండి. రేపిదే టైముకి రండి. మీపేరు చెబుతే తను రాగానే చెపుతాము" అంది.

కాగితం మీద నా పేరు, నేను ఆఫీసు పని మీద వచ్చిన వైనం రాసి రేపు సాయంత్రం మళ్ళా అయిదు గంటలకి ఉండమని రాసి వాళ్ళ రూమ్మేటు కిచ్చాను "సరోజ కివ్వండి. తప్పకుండా వస్తానని కూడా చెప్పండి".

"అలాగేనండి" అని తీసుకున్నదా అమ్మాయి.

"థాంక్స్" చెప్పి బయట పడ్డాను. సరోజ లేకపోవడం నాకు చాలా నిరుత్సాహాన్ని కలిగించింది. రేపు ఈపాటి దాకాచూడకుండా ఉండాలి మరి! నిరీక్షణలో కొంత ఆనందం ఉండకపోదు. చూడాలనుకున్న వారిని చూసే అవకాశం తప్పకుండా ఉంటే ఆ చూడడంలోని ఆలస్యం నిజానికి అందమయినదే! సరోజ ఉన్న వూళ్లోనే ఉన్నాను. నేనిప్పుడు. తేలికగా ఒక అయిదారురోజు లుండవలసి వస్తుంది. కనుక ఆమెను చూడటమన్నది తప్పక జరిగే విషయమే!

అయితే సరోజ ఎవరితోనో కలిసి వెళిందన్న విషయం విన్న తరువాత కొంత కలవర పడ్డాను. స్నేహితులన్న వారుండడం సహజం. మగ స్నేహితులు కూడా ఎంద

ఉండకూడదు? యూనివర్సిటీలో చదువు కునే పిల్ల కదా! అని సర్దుకున్నాను. అయితే నా మనస్సు పూర్తిగా సమాధానపడలేదని నాకూ తెలుసు.

హోటల్‌లో గది తీసుకుని సామానం టులో పడేసి నాతోపాటే ఆఫీసులో చేరి ఇక్కడ పనిచేస్తున్న ఇద్దరు ఉంటే వాళ్ల ఇళ్లు వెతుక్కుంటూ వెళ్లాను. వాళ్లని కలుసుకుని ఆఫీసు విషయాలు, ఇతర విష యాలు సీరియస్‌గాను, తేలికగాను చర్చించు కుంటూ నడుస్తున్నాను. హటాత్తుగా నా దృష్టి ఒక రిక్షామీద పడినది. వీధిదీపాల గుడ్డివెలుతురులో ముందు పోల్చుకోలేక పోయానుగాని నా పక్కనుంచి రిక్షా వెడు తున్నప్పుడు లోపలనున్నది సరోజ అన్న విష యం స్పష్టమయింది.

అప్పుడనిపించింది పక్కనున్నదెవరో చూడలేదని!

"ఏమిటి గురూ, ఉండుండి బిగిశావు. రిక్షాలో అమ్మడేమయినా మన తాలూకా--- విషయం ఏమయినా ఉందా?" అనడిగాడు పాపారావు.

నేను మాట్లాడకుండా అతనివంక చూశాను— నా మనస్సంతా ఆ రిక్షామీదనే ఉంది.

"విషయం ఏమయినా ఉంటె అది (టాజి డీవే! పక్కన హీరో ఉన్నాడు మరి రిక్షాలో" అన్నాడు నవ్వుతూ ప్రభాకర్.

తేరుకుని "చూశావా లోపల ఉన్న మని షిని. ఎలా ఉన్నాడు?" అనడిగాను.

ఇద్దరూ నవ్వారు. "ఇక్కడిది మామూలు గురూ, మనం ఇక్కడికొచ్చి మనూరు అమ్మాయిల్ని ముఖ్యంగా మన క్కావలసిన అమ్మాయిల్ని చూడకూడదు. మనస్సు పాడయి పోతుంది. అందరూ అలాంటివాళ్ళు కాదనుకో. కొందరు మాత్రమే. ఆ కొంద రిని మన ఊరు వచ్చినపుడు చూస్తే మనకే శాంతి. లేకపోతే కూడే కూడే కాపరాలు కూలిపోగలవు—. ఏరా ప్రభా?" అన్నాడు పాపారావు.

ఇద్దరూ మళ్లీ నవ్వారు. నాకు వినుగే సింది "చూశారా లేదా అతన్ని అని నేనడి గితే అంత వ్యాఖ్యానం చేస్తారేమిటి?..... మా వూరి అమ్మాయి—అంతకిమించి ఏమీ లేదు" అన్నాను.

"సారి గురూ, జోక్కొంచెం అతిగా లాగాం. కుర్రాడు మంచి దర్జాగాఉన్నాడు. ఆ అమ్మాయి అతనిమీదికీ, అతనా అమ్మాయి మీదికి పడిపోయి మాట్లాడుకుంటున్నారు. చాలా?"

నాక్కూడా వాళ్లిద్దరూ బాగా చనువుగా ఉన్నట్టే అనిపించింది . . .!

నాతో ఉన్నవాళ్లని హోమ్ సెకండు షోకి లాక్కెళ్లాను — వాళ్లకీ నేనే భరించాను. వాళ్లని వాళ్ల ఇళ్ల దగ్గర దింపి నాకు నిద్ర ముంచుకొచ్చేదాకా తిరిగి రూముకి చేరాను!

మర్నాడు సాయంత్రం ఆఫీసులో పని పూర్తయేసరికి అయిదున్నర అయింది. అప్పటిక్కూడా వాళ్లని తొందర పెడితేనే తెమల గలిగాను! హడావుడిగా రిక్షామీద సరోజకోసం బయలుదేరాను. ఆలస్యం అయినా తప్పకుండా ఉంటుందన్న నమ్మ కంతో వెళ్లిన నేను ఆమె లేదని తెలుసు కుని తెల్లపోయాను.

"అయిదాటాక ఒక పావుగంట చూసిం దండి మీ కోసం. ఏదో పనుందిట, "సారీ" అని చెప్పమంది" అని చెప్పింది ఆమె రూమ్మేటు.

నాకు కోపం వచ్చింది. ఎంతో దూరం నుంచి వచ్చినవాడిని. కలిసి తనతో చదువు కున్నవాడిని. పని కట్టుకుని కలుసుకునేం దుకు వస్తే ఇదా తను చేసే పని! . . "నిన్న రాత్రి అతనెవరితోనో కలిసి తిరుగు తోంది రిక్షాలో. ఈ రోజూ ఆయనో నేనా తొందరపని మీద వెళ్లింది?" అనడిగాను కసిగా.

నవ్విందా అమ్మాయి. "తెలియదండి" అంది నవ్వుతూనే.

నేనూ నవ్వు తెచ్చుకుని "మీరు దాని ఏం ప్రయోజనం లెండి. కాసేపు ఏదయినా రోడ్డుమీద నిలబడితే వాళ్ళు కనబడక పోరు!" అన్నాను.

ఆ అమ్మాయి నవ్వుతూనే "ఇంకేం ప్రయత్నించండి, గుడ్‌లక్!" అంది.

అంతలోనే నిన్న నేను మాట్లాడిన అమ్మాయి వచ్చిందటుకేసి. "మీరు మళ్లీ వచ్చారా! తను వెళ్లిపోయిందిగా మామూలు ప్రకారం. ఎప్పుడో నాలుగ్గంటలకే వచ్చా డుగా" . . . మధ్యలోనే ఆపేసింది.

సరోజ రూమ్మేటు ఆ అమ్మాయిని గిల్లడం కూడా అగపడింది నాకు. "గిల్ల కండి పాపం!" అన్నాను. ముగ్గురం నవ్వేశాం



"అలాగా, థాంక్సండి, వస్తాను" అన్నాను.

"మళ్లీ ఎప్పుడొస్తారని చెప్పమంటారు?"

"అక్కర్లేదు లెండి. చెప్పివెడితే ఏం ప్రయోజనం కలిగింది కనుక?"

"అయితే మీరు వూరు వెళ్లిపోతున్నారా?"

"నో, నో. రేపు, ఎల్లుండి పిక్నిక్ ఏర్పాటు చేశారు మా వాళ్లు. మొత్తానికింకా నాలుగు రోజాలుంటాను. ఎప్పుడొప్పుడు వచ్చి కలుసుకుంటానన్నానని చెప్పండి."

"సర్‌ప్రయిజ్ చెకింగన్నమాట!"

"ఆ భయం అక్కరలేదు లెండి. చెక్ చేసేందుకు నే నెవరినిట! జస్ట్ ఎ ఫ్రండ్ .. గుడ్‌నైట్."

నేనన్న నా ఆఖరిమాటలు నా చెవుల్లోనే ప్రతిధ్వనిస్తున్నాయి. సరోజ ఇంతగా మారిపోతుందని నేనూహించలేదు. ఇంతగా దిగజారిపోయింటవుతానని కలలో కూడా అనుకోలేదు.

తరువాత మూడు రోజాలపాటు సింహాచలం, అరకు వగయిరా చూడవలసిన, చూడదగిన ప్రదేశాలు చూడడంలో గడిచి

కలలే ఫలించిన

పోయింది. తీరిక చిక్కినా కూడా హాస్టలుకేసి వెళ్ల బుద్ధి కాలేదు. చివరికి రాత్రికి వెళ్లిపోతాననగా బయలు దేరాను. ఇంటికి వెళ్లిన తరువాత వాళ్లవాళ్లు అడుగుతారు. చూడకుండా చూశానని చెప్పలేను కదా! పైగా ఎంతగా కాదనుకున్నా నాకూ తెలుసు. నా మనస్సామెను చూడాలని ఎంతగా తహతహలాడుతున్నదీను.


వాళ్ల హాస్టలుకి వెళ్లాను. నా మామూలు ప్రకారం మళ్లా ఆ ఇద్దరమ్మాయిలూ అగపడ్డారు— ఈసారి గేటు దగ్గరే! ఎక్కడికో వెడుతున్నట్లున్నారు. వాళ్లే 'విష్' చేశారు. విష్‌చేసి ఒకరినొకరు చూసుకుని నవ్వుకున్నారు. నేనూ నవ్వేశాను.

"మామూలు మనిషీ, మామూలు సమాధానమేనా?" అన్నాను.

"అదేనండి నవ్వొస్తోంది మాక్కూడా! ఈ నాలుగు రోజాలూ మీ దర్శనాలు లేవేం?" అనడిగింది సరోజ రూమ్మేటు.

చనువుగా అన్న ఆమె మాటకి నవ్వొచ్చింది "వచ్చింటే కనబడేదా?"

"మేమయినా కనబడే వాళ్లంగా!"



ఇద్దరూ నవ్వారు.

"మరి నేను మా ఊరు వెడుతున్నానండీ. కనీసం మీ రయినా సరదాగా మాట్లాడినందుకు థాంక్స్!"

"దాని దేముందండి. అసలు సరోజ కూడా మొదట్లో బాగానే ఉండేదండీ— ఈ మధ్యనే కొంచెం . ."

"దట్సాల్ రైట్. అది సహజం కూడా! కొత్త వూరు కొత్త పరిచయాలు. నాచురల్!"

"అవుననుకోండి. మా హాస్టల్లోనే ఉండే ఒకమ్మాయికి బంధువతను. మరి తన ఉద్దేశ్యం తెలియదు గానండి ఇద్దరూ చాలా క్లోజ్‌గా ఉంటున్నారు."

నేన్నవ్వుతూ "నా కన్నీ చెప్పేస్తున్నారండోయ్" అన్నాను.

"ఇన్నిసార్లు మీరు తిరిగినందుకు ప్రతిఫల మన్నమాట. మీ మనస్సులో ఉంచుకోండి— వాళ్లిద్దరి మధ్య స్నేహం మరోక రూపంలోకి వెడుతుంది త్వరలోనే" అంది సరోజ రూమ్మేటు.

"ఐసీ" అన్నాను ఏమనాలో తెలియక. మొత్తానికి వీళ్లిద్దరూ సర్ది పదించుకునే నా కివన్నీ చెబుతున్నారనిపించింది.

"తను, అతను వేరే కులాల వాళ్లు కూడా" అని నవ్వి, "కులాలెందుకులెండి— తను శాకాహారి, అతను మాంసాహారి." అంది మళ్లీ.

"నా కివన్నీ చెబుతున్నారు. వాళ్ళ వాళ్లకి చెప్పమనా, చెప్పద్దనా?"

వాళ్లు ఒకరినొకరు చూసుకున్నారు.

"అది మీకే వదిలేస్తున్నాము. వాళ్ళు తిరిగే తిరుగుడు మాత్రం మాకూ వింతగానే ఉంది. మేమింతమందిమి లేమూ ఆడపిల్లలం?"

"అయితే నాకు చెప్పి మీ బాధ్యత తగ్గించుకుంటున్నారు. మరి నే నేం చేయాలి?"

"చెప్పాంగా, మీకే వదిలేస్తున్నాం తను కూడా చెప్పిందిలెండి, వాళ్ల కుటుంబానికి మీరు బాగా క్లోజ్ గా ఉంటారని".

"ఆమాత్రం గుర్తించినందుకు థాంక్స్ చెప్పానని చెప్పండి. మరి నే వస్తాను, శలవు" అని చెప్పి వచ్చేశాను.

(ముగింపు పైవారం)

పిల్లలు-ఆరోగ్యము



అతి ముఖ్యమైన పోషక పదార్థాలు

మాంసకృత్తులు : వీటివల్ల శరీరానికి పుష్టి, కాంతి, పెరుగుదల, శక్తి వస్తాయి. ఇవి లోపించడం వల్ల పిల్లలు సరిగా పెరగక పోవటం, బుద్ధిమాంద్యం, నీరసం, చర్మంపై కురుపులు, పసుళ్ళు ఏర్పడతాయి. కడుపు ఉబ్బరిస్తుంది. మరీ ఎక్కువగా లోపిస్తే కాళ్ల నొప్పులు వస్తాయి.

సాధారణంగా 1 సంవత్సరం లోపు పిల్లలకి ఒకరోజుకి 1 కిలోగ్రాము బరువుకి 3 గ్రాముల మాంసకృత్తులు యిచ్చి ఆతర్వాత సరాసరి 1 కిలోగ్రాముకి 2 లేక 2.5 గ్రాముల మాంస కృత్తులు యివ్వవలసి ఉంటుంది.

మాంసము, గ్రుడ్లు, పాలు మాంసకృత్తులు ఎక్కువగా లభించే పదార్థాలు. వేయించిన శనగపప్పు పిల్లలకి ఎంతో మంచిది. అలాగే రాగులు కూడా ఎంతో మంచివి. ఈ రెండిటిని వేరు వేరుగా పొడి కొట్టుకొని ఉంచుకోవాలి. ఈ రెండు పొడులని ఒక్కొక్కటి ఒక్కొక్క చెంచాచేసి దానిలో ఒకటిన్నర చెంచాలు పంచదార గానీ, బెల్లంగానీ కలిపి జావలాగా కాని రెండు ఉండలా పిల్లలకి యిస్తే ఎంతో మంచిది. వేయించిన శనగపప్పు పిల్లలకి పెడితే కడుపు నెప్పి వస్తుందనుకుంటారు. కానీ అది పూర్తిగా నిరాధారము. ఈ శనగపప్పు పొడిని, రాగుల పొడిని కలిపి యివ్వడం వల్ల పిల్లలు చక్కగా పెరుగుతారు.

కొవ్వు పదార్థాలు: వీటివల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. సాధారణంగా పిల్లల ఆహారంలో 40 శాతం కొవ్వుపదార్థాలు కలసి ఉంటాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతకి, చర్మం ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. పాలు, గుడ్లు, మాంసము, నూనెలు, నెయ్యిలో ఇవి సమృద్ధిగా లభిస్తాయి.

పిండి పదార్థాలు : ఇవి శరీరానికి శక్తిని యిస్తాయి. పిల్లల ఆహారంలో ఇవి సమృద్ధిగానే ఉంటాయి కాబట్టి వేరుగా వీటిని ఇవ్వవలసిన అవసరం లేదు. పిండిపదార్థాలు సరైన మోతాదులో లభించకపోతే పిల్లలు నీరసంగా ఉంటారు. గ్రహణశక్తి లోపిస్తుంది.

మాంసకృత్తులు, కొవ్వుపదార్థాలు, పిండి, పదార్థాలు లోపించినట్లయితే పిల్లలు మరీ సన్నగా, కళ్లు లోతుకి పోయి, చర్మం ముడతలు పడి ఉంటారు. కడుపు ఉబ్బరం చేస్తూండటం, అప్పుడప్పుడు విరోచనములు అవుతూ నీరసపడి పోతారు. ఇలాంటి పిల్లలని వెంటనే డాక్టరు దగ్గరికి తీసికెళ్ళి వ్యాధి ముదరకముందే సలహా పొందటం వల్ల వారిని కాపాడవచ్చును.

విటమినులు : ఇవి శరీరారోగ్యం క్రమం తప్పకుండా కాపాడేందుకు చాలా అవసరం. ఇవి లోపించడం వల్ల అనేక రకాలైన అస్వస్థతలకి గురి కావడం జరుగుతుంది.

కంటికి, చర్మానికి అనారోగ్యం రాకుండా విటమిన్ ఎ కాపాడుతుంది. ఎ విటమిను లోపం వల్ల పిల్లలకి రాత్రిపూట కళ్లుకనిపించక పోవటం, చర్మము పొడిగా, పగుళ్లతో ఉండటం జరుగుతుంది. అప్పుడప్పుడు దగ్గు, జలుబు వస్తూ ఉంటాయి.

సాధారణంగా చిన్నపిల్లల కళ్లు తెల్లగా మెరుస్తూ ఉంటాయి. విటమిన్ ఎ లోపించినప్పుడు కళ్లు పసుపు పచ్చగా, కాంతి హీనంగా ఉంటాయి. చర్మం కూడా గరుకుగా ఉంటుంది. ఈ జబ్బు ముదిరితే కంటిలో తెల్లని పొర ఏర్పడి కళ్లు కన్పించకుండా పోతాయి. మనదేశంలోని అంధులలో 20 శాతం ఎ విటమిన్ లోపం వల్ల అంధత్వాన్ని వచ్చిన వారే.

కారట్, ఆకుకూరలు (ముఖ్యంగా మునగ ఆకు), కోడిగుడ్లలో ఎ విటమిన్ ఎక్కువగా ఉంటుంది.

విటమిన్, బి కాంప్లెక్స్ శరీరానికి పుష్టిని, శక్తిని కల్గించడానికి అవసరం. వీటి లోపం వల్ల నోటిలో పుండ్లు, అజీర్ణములో మంటలు, నరాల బలహీనత, ఆకలిలేమి, గ్రహణశక్తి లోపించడం జరుగుతాయి.

పాలు, ఆకుకూరలు, పప్పుదినుసులలో ఇవి ఎక్కువగా ఉంటాయి

విటమిన్ సి డబ్బా పాలు తాగే పిల్లలకి సరిగా సమకూరదు కనక దీనిని విడిగా యివ్వటం చాలా అవసరం. ఇది చిగుళ్ల ఆరోగ్యానికి, ఎముకల పటుత్వానికి, రక్తనాళముల పెరుగుదలకి ముఖ్యమైనది. దీని లోపం వల్ల చిగుళ్ల నుంచి రక్తం కారటం, కురుపులు, గాయాలు త్వరగా మానకుండుట ఎముకలు పటుత్వంగా లేకపోవటం, చర్మం లోపల, ఎముకల మీదాది పొర క్రింద రక్తస్రావాలు జరుగుతాయి.

నారింజ, బత్తాయి, నిమ్మ, ద్రాక్ష, టొమాటో, కాబేజిలలో సి విటమిను ఎక్కువగా ఉంటుంది. పిల్లలకి రెండవ నెల నుంచి రోజూ ఒక చెంచా బత్తాయి రసం యివ్వాలి. కొందరు దానివల్ల జలుబు చేస్తుందనుకుంటారు కానీ అది సరికాదు.

విటమిన్ డి ఎముకలు, దంతాలు సరిగా పెరగటానికి దోహదం చేస్తుంది. దీని లోపం వల్ల పిల్లలకి సకాలంలో పళ్లు రాకపోవటం, ఎముకలు సరిగా పెరగక పోవడం, వంకర్లు తిరిగి ఉండటం జరుగుతుంది. ఈ విటమిను శరీరంలోనే తయారవుతుంది. చేప, పాలు, వెన్న, గుడ్లు మొదలైన వాటిల్లో ఎక్కువగా ఉంటుంది.

ఖనిజములు : విటమినుల లాగే ఖనిజాలు కూడా శరీరానికి ఎంతో అవసరమైనవి. కాల్షియం, ఇనుము పిల్లలకి కావలసిన ముఖ్యమైన ఖనిజాలు.

కాల్షియం, దంతాలు, ఎముకలు బలంగా పెరగటానికి అవసరమైనది. దీని లోపంవల్ల ఎముకలు బలహీనంగా ఉంటాయి. ఆకుకూరలు, పాలు, వెన్న మొదలైన వాటిలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది.

పాలు తాగే పిల్లలకి అదనంగా ఇనుము ఉన్న మందులని యివ్వటం చాలా ముఖ్యమైన విషయం. ఇనుము లోపించడం వల్ల రక్తంలోని ఎర్రకణాలు సరిగా లేక కాళ్ల వాపులు, నిస్సత్తువ, ఎగ శ్వాస మొదలైనవి వస్తాయి. చిన్న పిల్లలకి నియోఫెర్రం, ఇన్‌ఫెంట్స్ లాంటి డ్రాప్స్‌ని రోజుకి 4 నుంచి 6 చుక్కలు వేయాలి. కొస్త పెద్దవారైతే ఆకుకూరలు ఎక్కువగా పెడితే ఈ లోపం రాదు. ఇవికాక లివర్, మాంసము, గుడ్లు మొదలగు వాటిలో ఇనుము ఎక్కువగా ఉంటుంది.

-డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

వారఫలం

12–5–1972 శుక్రవారం మొదలు
18–5–1972 గురువారం వరకు

మేషం: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

వృషభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కర్కాటకం: వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

సింహం వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కన్య అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరతాయి. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

తుల మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం: ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరగలదు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

ధనుస్సు: రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన ఇబ్బంది కలుగుతుంది. సాటివారితో వాదప్రతివాదాలు తగవు. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. వారం ఆఖరులో మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. రాజకీయ వ్యవహారాల్లో ప్రయాస కలుగుతుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి.

స్త్రీలకు:— ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కుంభం: సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మీనం: వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

—మహేష్



డ్రీమ్ గర్ల్

టి. గోపాలకృష్ణ
శియమ్మీరావు

ఒక ఆదివారం మధ్యాహ్నం,

గోపాలం వంటింట్లో పీట వాల్చుకుని, మోకాళ్ళమీద మోచేతులాన్చి, ముక్కాలి పీట ముందు పెట్టుకుని కూర్చున్నాడు. జానకి పకోడీలు వేస్తోంది.

'డ్రీమ్ గర్ల్! ప్లేటు పకోడి' అన్నాడు గోపాలం నవ్వుతూ.

'డ్రీమ్ గర్ల్ లేదు, స్వీట్ గర్ల్ లేదు. అలా పిలవద్దన్నానా!' అంది జానకి చిరు కోపంతో.

'సారీ జాకీ! అయినా నువ్వు కోపంలో కూడా చాలా అందంగా ఉన్నావు.'

'అదుగో జాకీ ఏమిటి? కుక్కపిల్లను పిల్చినట్లు' అంది ప్లేట్లో పకోడీలు పెడూ్తూ.

పకోడీలు తింటూ ఫక్కుమని నవ్వాడు గోపాలం.

తెల్లబోయి చూసింది జానకి, బుగ్గన వేలుపెట్టి.

ఆ పోజుకోసమే నవ్వాడా అన్నట్లు నవ్వడం మానేసి, జానకిని చూస్తూ కూర్చున్నాడు గోపాలం.

'సరిపోయింది, తినండి' అంది జానకి.

'నే వేస్తాను' అన్నాడు గోపాలం ముందుకు వంగి.

'వీల్లేదు' అంది విక్కచ్చిగా జానకి.

'ఏం? ఎందుకు వీల్లేదు? మా ఆఫీసులో వాళ్ళంతా ఇంటిదగ్గర పకోడీలు వేయటంలా! మొన్న సుబ్బారావు ఎంత బాగా వేసాడు. వాడికంటే దద్దమ్మనా?'

'కాకపోవచ్చు. మీరు వేస్తే ఇంక తిన్నట్టే.'

'అహా! నువ్వేస్తే నే తినటంలా! నీకంటే మా బామ్మే చాలా మంచిది. ఎప్పుడు పకోడీలు చూసినా మీ బామ్మే జ్ఞాపకం వస్తుంది.' అన్నాడు గోపాలం.

'అలాగా! నే వేసే పకోడీలుమా బామ్మలా లేవే? ఎలా జ్ఞాపకం వస్తోందబ్బా!' అంది జానకి నవ్వుతూ.

'డర్టీ జోక్. సరే ఓ కథ చెప్పనా?' హరికథ దాసులా లేచి నుంచున్నాడు గోపాలం.

'అక్కర్లేదు. కూర్చోండి. ఈ ఆరు నెలల్లో అరవై కథలు చెప్పి బోరు కొట్టించారు' అంది జానకి నవ్వుతూ.

'ఆల్‌రైట్ బోరు కొట్టించను. పకోడీలు వేస్తాను.'

'వీల్లేదు.'

'అయితే కథ విను.'

'చచ్చినట్లు.'

* *

ఆఫీసులో జాయిన్ అయిన మర్నాటి సాయంత్రమే కాఫీ త్రాగి అద్దె ఇంటి అన్వేషణకు బయల్దేరాడు చిరుద్యోగి గోపాలం. క్రొత్తపేట, బ్రాడీపేట తిరిగిన గోపాలాన్కి సంసారులుండే ఇల్లు అద్దెకు దొరకలేదు. గోపాలం సిగరెట్ త్రాగుతూ ప్రతి ఇంటికేసి చూస్తూ తిరుగుతున్నాడు. అద్దె ఇంటి అన్వేషణలో ఉన్న కష్టాలు తెలియని చిన్నారి గోపాలాన్కి అనేక ఆశయాలు, కోరికలు సహజమైనవి ఉన్నాయి. మేడ మీద గది అయితే బాగుంటుంది. వీటాచ్‌డు బాత్‌రూం, లేవెటరీ ఉండాలి. క్రింది బామ్మగారు ఇంటి ఓనర్ అయితే బాగుంటుంది. ఆమెకో మనమరాలు, మంచి కలర్ (అమ్మాయి) ఉంటే మరీ మంచిది. ఓహ్! గట్టిగా దమ్ములాగి సిగరెట్ క్రిందపడేసి రోడ్డు ప్రక్కగా కన్పించిన [illegible]

డ్రీమ్ గర్ల్

చూసాడు. తన ఆశయాలకు తగ్గట్టుగా కన్పించిందా డాబా. 'కాని, ఎక్కడా 'టు లెట్' బోర్డు కనపడదే' సందేహం వచ్చింది గోపాలాన్కి. 'బహుశా, మర్చిపోయుంటారు' అని నిశ్చయించుకొని, నెమ్మదిగా గేట్ తీసుకొని లోపలకు వెళ్ళాడు. కాలింగ్ బెల్లు కనబళ్ళేదు. తలుపు గొళ్ళెం పట్టుకు బాదాడు.

సమాధానం లేదు.

'బామ్మగారూ!' అన్నాడు గట్టిగా. అన్న తర్వాత తెలిసింది తన పొరపాటు. తను ఊహాలోకంలో పడి 'బామ్మగారు' అని పిల్చాడు.

'కొంపతీసి వినలేదు కదా!' అనుకున్నాడు గోపాలం.

'వస్తున్నా' అన్న సమాధానం వచ్చింది.

ఆ కంఠం ఆడో, మగో, చిన్నో, పెద్దో ఎవరిదో తెలియలేదు గోపాలాన్కి.

'బామ్మగారో, మనవరాలో' అని నిశ్చయించుకొని, కాలరు, షర్టు సరిజేసుకున్నాడు.

తలుపు తెర్చుకుంది. గోపాలం నిశ్చేష్టుడయిపోయాడు. నిజంగా బామ్మగారు

'నమస్కారమండీ' అన్నాడు వినయంగా గోపాలం.

'ఏంకావాలి నాయినా ?' అందావిడ ముసుగు సవరించుకుంటూ, గోపాలం కాలర్ సవరించుకున్నట్టు.

'అబ్బే! ఏం లేదండీ. రూం ఏమైనా ఖాళీగా ఉందా అనండి' నసిగాడు.

'ఏం చేస్తున్నావు ?'

'ఇక్కడే ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నానండి.'

బామ్మగారు గోపాలాన్ని ఒక్కక్షణం నిశితంగా చూసింది.

'సరే! మేడ మీద గది ఖాళీగా ఉంది. ఇంతవరకు అద్దె కివ్వాలనే ఉద్దేశ్యమే లేదు. మొన్ననే మా అబ్బాయి ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళాడు. ఆ మధ్యే ఖాళీ అయ్యింది. సరే, పైకి రా' అంది.

గోపాలం మనస్సు మనస్సులో లేదు. 'బామ్మగారు, మేడ మీద గది, బహుశ, బామ్మగార్కి మనమరాలు ఉండే ఉంటుంది. ఆబోయ్! తనకు కథల్లో హీరో లక్షణాలు చాలా ఉన్నాయి. ఎల్లాగైనా ఈ రూం సంపాదించాలి. బామ్మగార్ని కాకా పట్టాలి' గోపాలం ఆలోచిస్తున్నాడు.

బామ్మగారు మెట్లు ఎక్కుతోంది.

'జాగ్రత్త బామ్మగారు. మీరు మెట్లు ఎక్కలేరు' అన్నాడు గోపాలం.

'పర్వాలేదు నాయనా. పెద్ద కాలం కదా కొంచెం కష్టమే' అందావిడ.

'గట్టి పిండం' అనుకున్నాడు గోపాలం.

'బామ్మగారు! మిమ్మల్ని చూస్తుంటే నాకు ఒహాటే విచారంగా ఉందండి' అన్నాడు.

'ఏం పాపం?' అందావిడ నిస్తుబోయి, మెట్టుమీద నుంచొని.

'మా బామ్మ అచ్చం మీలాగే ఉండేదండి. నేనంటే పంచప్రాణాలు. మొన్నిమధ్యే స్వర్గస్థురాలయిందండీ' అన్నాడు గోపాలం వెక్కుతూ, చొక్కాతో కళ్ళు తుడుచుకున్నాడు.

'బామ్మా! క్షమించు. కేవలం అద్దె ఇంటికోసమే అబద్ధం ఆడుతున్నాను. నీతోడు' క్షమార్పణ చెప్పుకున్నాడు నిక్షేపంలా బ్రతుకున్న బామ్మను తల్చుకుని గోపాలం.

'బాధపడకు నాయనా, బ్రతికినన్నాళ్ళు బ్రతకం కదా!' అందావిడ.

'భంపావుపో. నీతో సమ్మా కలిపావ్. నాకు ఇరవై రెండు. ఇంకో ఇరవై రెండు బ్రతకనా? మన భారతీయుల సగటు జీవిత కాలం నలభైనాలుగు అని నీకెవ్వరు చెప్పారు బామ్మా?' అనుకున్నాడు కసిగా.

బామ్మగారు అవలీలగా మెట్లు ఎక్కి, రూం తాళాలు తీసింది. ఒక్కటే గది. గోపాలంకోసమే కట్టించినట్టు ఎట్లాచ్డ్ బాత్‌రూం, లేవ్రటీ ఉన్నాయి. మంచి గాలి, వెలుతురు ఉన్నాయి. గోపాలాన్కి పట్టరాని సంతోషంగా ఉంది. అన్నీ ఉన్నాయి. ఇంక కావల్సింది, ఒక్క బామ్మగార్కి అందమైన మనమరాలు ఉండటం. అది కూడా ఉంటే ఇంక తనంత అదృష్టవంతుడు వుండడు.

'నెమ్మదిగా దిగు నాయనా' అంది ఈసారి బామ్మగారు గోపాలాన్ని ఉద్దేశించి.

'బ్రహ్మాండమైన జోక్ బామ్మగారు' అందామనుకున్నాడు. కానీ, ఆవిడకు అర్థం కాదని ఊరుకున్నాడు. ఇదే ఆఫీస్‌లో అయితే ఆఫీసర్ నోరు తెరవగానే 'బ్రహ్మాండమైన జోక్ సార్' అని బ్రహ్మాండంగా నవ్వుండేవాడు.

బామ్మగారు క్షేమంగా మెట్లు దిగారు.

'కూర్చో నాయనా!' అందావిడ కుర్చీ చూపిస్తూ.

'అద్దెంత బామ్మగారూ!' అన్నాడు గోపాలం కూర్చుంటూ.

'ఆ! నీకు తెలియకనా నాయనా, యాభై మాత్రమే' అందావిడ బహు తేలిగ్గా.

'మరి, మనవరాలు ఉందా?' అందామనుకున్నాడు గోపాలం.

కుర్చీలో కూర్చున్న గోపాలం చుట్టూ చూసాడు. గోడకు ఒక ఫోటో కనబడింది. లేచి గోడ దగ్గరకు వెళ్ళి నుంచున్నాడు. 'అమ్మాయి, అందమయిన అమ్మాయి, కలర్, ఈస్ట్‌మన్ కలర్, ఏది ఇంట్లో ఎక్కడా కనబడదే, బహుశ, కాలేజీకి వెళ్ళుంటుంది' గోపాలం ఊహాలోకంలో విహరిస్తున్నాడు.

'ఏం నాయనా ఎలా ఉంది?' బామ్మగారి ప్రశ్న.

'చాలా బాగుంది' అన్నాడు గోపాలం ఫోటో కేసి చూసి.

'ఏమిటి?' అందావిడ గోపాలం పరధ్యాన్నం కని పెట్టి.

'ఇల్లు' అన్నాడు సర్దుకుని.

'కాదు. అద్దె' అందావిడ.

'అంత బాగాలేదు.'

'ఏం?' బామ్మగారి ప్రశ్న.

'నేనా చిరుద్యోగిని. కొంచెం ఆలోచించుకోవాలి బామ్మ...గారూ.' కొంచెం దీసాడు బామ్మగారు అద్దె తగ్గిస్తుందేమోనని.

'సరే ఆలోచించు. అప్పటిదాకా ఉంటే నీకే అద్దెకిస్తాను.' బామ్మ మహా గట్టిపిండం.

గోపాలం ది గ్రేట్ డైలమాలో పడ్డాడు. మేడమీద గది, బామ్మగారు, మనుమరాలు ...గోపాలం మనస్సులో గిర్రమని తిరుగుతున్నారు. వెంటనే అయిదుపదులు లెక్క పెట్టి.


'బామ్మగారూ! అడ్వాన్స్' అన్నాడు.

'నే అడగలే'

'తప్పదు. నామీద ఒట్టు. తీసుకోవాలి' మొహమాట పెట్టాడు.

బామ్మగార్కి తప్పలేదు.

'సరే, బామ్మగారు! రేపు సాయంత్రం



బినేలా స్టార్‌డస్ట్ టాల్క్‌లో మత్తెక్కించే సుగంధం ఉంది. రోజంతా వంటిని అంటి పెట్టుకుని ఉంటుంది. ఎంతో మంచి సెంటు రాసుకున్నట్టుగా, బినేలా టాల్క్ వంటికి రాసుకుంటే అత్తరూ, సెంటూ రాసుకున్నట్టే. బినేలా మీ లావణ్యాన్ని చిందించగల ఒకే ఒక టాల్క్.

బినేలా

స్టార్‌డస్ట్ టాల్క్

CBIT-1 TEL

వస్తాను. నాకేమి సామాన్లు లేవులెండి ఒకపెట్టె, బెడ్డింగు... వెళ్ళొస్తానండి.' గోపాలం నమస్కారంపెట్టి, హుషారుగా బయటకు వచ్చాడు. ఆరోజు రాత్రి బామ్మగారి మనుమరాలితో అరడజను డ్యూయెట్లు పాడి అలసిపోయాడు.

మర్నాటి సాయంత్రం నాలుగ్గంటలకల్లా పెట్టె బెడ్డింగ్‌తోసహా రిక్షాలో తయారయ్యాడు గోపాలం. రిక్షాకు కిరాయిచ్చి పెట్టె బెడ్డింగు ఈడ్చుకుంటూ తలుపు దగ్గరకు జేరాడు. తలుపు తట్టగానే మళ్ళీ బామ్మగారే వచ్చింది 'రా నాయనా' అంటూ.

'డామిట్! ఈసారయినా మనుమరాలు రాకూడదా!' అనుకున్నాడు.

ఈసారి బామ్మగారి మొహంలో నిన్నటి కళ లేదనిపించింది గోపాలాన్కి ఎందుకో.

'బామ్మగారూ! గది తాళాలు ఇవ్వండి, పెట్టె పైన పెట్టివస్తాను' అన్నాడు గోపాలం.

'ముందు అలా కూర్చో నాయనా. పకోడీలు పట్టుకొస్తాను' అందావిడ.

'ఎందుకండీ ఇప్పుడవన్నీ' మొహమాట పడుతూ కూర్చున్నాడు.

బామ్మ రెండునిముషాల్లో పకోడీలు పట్టుకొచ్చింది.

డ్రీమ్ గర్ల్

'బామ్మగారూ! అలా ఉన్నారేమిటి? ఆరోగ్యం బాగుండలేదా?' గోపాలం కాకా ధోరణిలో అన్నాడు.

'ఏంలేదు నాయనా. ఆ కాఫీకూడా త్రాగు. తర్వాత చెప్తా' అందావిడే.

చచ్చాం. ఈవిడ ఆరోగ్యం గురించి బోర్ తుంది కాబోలు' అనుకున్నాడు గోపాలం.

'బామ్మగారూ! ఈలంకంత ఇంట్లో మీరొక్కరే ఉంటున్నారా?' గోపాలం టాపిక్ మార్చాడు.

'లేదు. నేను, నా మనుమరాలు'

'నిజంగా వింత అదృష్టవంతుణ్ణి. అనుకున్నదేది అడ్డం తిరగటంలేదు' మురిసిపోయాడు గోపాలం.

'మంచిది' అన్నాడు.

'ఏమిటి?' అందావిడ.

'అదే, మీరు మీ మనమరాలు హాయిగా ఉండొచ్చు' అన్నాడు.

'ఏం హాయిలే నాయనా. మొన్నటిదాకా మా అబ్బాయి, కోడలు ఉండేవారు. ఇప్పుడు వాళ్ళు ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళిపోయారు. ఇప్పుడీ శిఖండి ఉందీ. నా మనుమరాలు. అది నామాట వినదు. దాని పట్టు దానిదే'

'అమ్మమ్మ. అంతమాటనకండి. ఆడపిల్లలకు పట్టుదల ఉండవల్సిందే. దానితోటే వాళ్ళు పైకివస్తారు.'

'నీకు తెలియదు నాయనా దానిసంగతి. తెలిస్తే అలా అనవు' అందావిడ.

'మీరు వెయ్యి చెప్పండి. మీ మనుమరాలు మంచిది.'

'నీకేం తెల్సయ్యా!'

'ఆ ఫోటోలో ఉన్నమ్మాయేకదా! మొహం చూసాను.'

'సరే! మంచిదికాదని నీచేత ఒప్పించనా?' అన్నారు బామ్మగారు నవ్వుతూ.


'సరే'. అన్నాడు గోపాలం ఛాలెంజీగా.


'నిన్న నీవు బలవంతంగా అడ్వాన్స్ ఇచ్చావా. మా మనుమరాలు కాలేజీనుంచి రాగానే చెప్పాను. త్రాచుపాములా బుస్సుమంది.

'ఎవరితో చెప్పి ఇచ్చావు. బోడి యాభై రూపాయలకోసం అడ్డమైన వాళ్ళకు ఇస్తావా. ఇవ్వడాన్కి వీల్లేదు. రేపు ఆడబ్బు అతనిముఖాన కొట్టేయ్' అని నిన్నరాత్రి నిరాహారదీక్ష. ఇప్పుడు నీకు గది ఇస్తే ఆమరణ నిరాహారదీక్ష చేసినా ఆశ్చర్యపడక్కర్లేదు' అంది బామ్మగారు చమత్కారంగా, నొచ్చుకుంటూ.

ఇప్పుడు నిజంగా గోపాలం ముఖం చూడాలి. కుర్చీలో అలాగే బిగిసిపోయాడు. బామ్మగారు మరచెంబులో నీళ్ళు పట్టుకొచ్చి ముఖానకొట్టింది. దాంతో నిజలోకంలోకి వచ్చిపడ్డాడు. 'మేడమీద గది. బామ్మగారు, మనమరాలు... గిర్రున తిరుగుతున్నారు బుర్రలో. లేచి నుంచున్నాడు. బామ్మగారు గోపాలం పరిస్థితి కనిపెట్టి, అయిదు పదిరూపాయల కాగితాలు జేబులో పెట్టింది. రెండడుగులు వేసాడు. పెట్టె, బెడ్డింగ్ చేత్తో పట్టుకొని. 'డామిట్! కథ అడ్డం తిరిగింది' అని గొణుక్కుంటూ బయటకు వచ్చాడు.

తిరిగి లాడ్జింగ్‌కు వచ్చి, తన దురదృష్టాన్ని, మేడ మీద గదిని, బామ్మగార్నీ, మనుమరాలినీ తిట్టుకుంటూ నిద్రపోయాడు. మర్నాటి ప్రొద్దున్న తలుపు చప్పుడు కావటంతో లేచి కూర్చున్నాడు.





ఆరునెలలు రాగానే మీపాపకి గుజ్జుగాచేసిన అన్నం, పప్పు ఆకుకూరలు పెడితే తప్పు అతడు బుద్ధిబలము దేహబలము వేనివాడుగాపెరగవచ్చు

మీ కుమారునికి ఆరు నెలలు వచ్చిన తరువాత తల్లి పాలు చాలవని ఆధునిక విజ్ఞానం నిరూపించింది. తల్లి పాలతోపాటు అన్నం వంటి ముద్ద ఆహారం కూడా అవసరం. అతని మెదడుకీ, దేహానికీ బలమిచ్చి, వ్యాధులను నిరోధించగల శక్తి నిచ్చే బలవర్ధక పదార్థాలుగల ఆహారం అవసరం.

ఈ బలవర్ధక పదార్థాలు అతనికి ఏటిలో లభిస్తాయి? వియ్యంనుంచా! అవును. భారత దేశంలో మామూలుగా తినే అన్నం నుంచి ఈ పుష్టికరమైన పదార్థాలు లభిస్తాయి. అన్నం మీ యింట లభించేదే గనుక ఎంతో తేలిక. చాలా చవుక. పసిపాపకి కావల్సిన కొద్ది మెతుకులు, మీరు తినే మీ కంచం నుంచే పెట్టవచ్చు. పాపకి కావల్సిన శక్తి సామర్థ్యాలనిచ్చి ఆరోగ్యవంతునిగా, సౌఖ్యంగా ఉంచగల మంచి శక్తి అన్నానికి వుంది.

అందుచేత మీ పాపకి ఆరు నెలలు రాగానే, తేలికగా అరగడానికి వీలుగా బాగా వుడికిన అన్నం మెత్తగా కలిపి తినిపించడం ప్రారంభించండి. వీలయితే కొంచెం పప్పు ఆకు కూరలు కూడా పెట్టండి. అధిక పుష్టి లభిస్తుంది.

ఇవి కొద్ది మొత్తాలలో తల్లిపాలకి తోడుగా పెడితే, మీ పాప ఆరోగ్యానికి అద్భుతంగా తోడ్పడతాయి.

అన్నం, ఆకు కూరలు, పప్పు తింటే పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా పెరుగుతారు.

డ్రీమ్ గర్ల్

వెళ్ళి తలుపు తీసేటప్పటికి అమ్మా నాన్న గార్లు ప్రత్యక్ష మయ్యారు. కొండంత ఆశ్చర్యమేసింది గోపాలాన్కి.

'అలా చూస్తావేరా పోయి మొహం కడుక్కొని, నీళ్ళు పోసుకొని రా' అన్నారు. నాన్న వాళ్లను కూర్చోబెట్టి అరగంటలో తయారయ్యాడు.

'ఈ ఊళ్ళోనే రామచంద్రరావు అని నీకు మామయ్య అవుతాడులే, ఒకాయన ఉన్నాడు. వాళ్ళమ్మాయిని నీకు చూసు కోవటాన్కి రమ్మనమని ఉత్తరం రాసాడు. నిన్నుకూడ తీసుకెళ్దామని ఇలా వచ్చాం' తండ్రి విషయాన్ని వివరించాడు.

గోపాలాన్కి నిజంగా సంతోషంకల్గింది. పెళ్ళవుతున్నందుకు కాదు. అత్తారింట్లో అయినా ఉండొచ్చు, అద్దె ఇంటి ప్రోబ్లెమ్ ఉండదని.

తల్లి, తండ్రి ఎక్కివచ్చిన టాక్సీ లోనే బయల్దేరారు. తిన్నగా బామ్మగా రింటి దగ్గరకు వచ్చేటప్పటికి ఆగి పోయింది టాక్సీ.

'ఏమయింది ?' అన్నాడు గోపాలం.

'ఏం కాలేదు. దిగు' అన్నాడు తండ్రి.

గోపాలం దిగి, జనకుని అనుసరించాడు. అది నిస్సందేహంగా బామ్మగారిల్లే. నిన్న నిశ్శబ్దంగా ఉన్న బామ్మగారిల్లు ఇవాళ కళకళలాడుతోంది. ఒకాయన గుమ్మంలో నుంచున్నాడు. రామచంద్రావుగారుకాబోలు.

'రా బావా !' అన్నాడాయన గోపాలం తండ్రినిచూసి.

ఆశ్చర్యసాగరంలో మునిగిన సామాన్య మానవుడు గోపాలం మంత్ర ముగ్ధుడులా ముందుకు కొట్టుకుపోయాడు. కొట్టుకు పోయినవాడు సోఫాలో కూలబడ్డాడు. కాఫీ, టిఫిన్‌లు అయినతర్వాత గోపాలం డ్రీమ్‌గర్ల్, ఫోటోలో సుందరి వచ్చింది. వచ్చిందల్లా ముడుచు కూర్చుంది. గోపాలం ఇహం మర్చి అల్లా కూర్చున్నాడు.

గోపాలాన్కి లేని జ్ఞా [ఘ్నా]నం గోపాలం తండ్రికుంది. అందుకే ఆయన 'పేర'డిగాడు.

'జానకి' అంది కోయిలలా.

'జానకి...జానకి' నెమరు వేసాడు గోపాలం, కాసేపటికి జానకి లోపలికి వెళ్ళి

పళ్లు—గుణాలు

శీతాఫలము

మంచి రుచిగా ఉండే పళ్ళలో యిదొకటి. ఇది మొదట వేడిచేసి ఆ తరువాత చలువ చేస్తుంది. రక్తాన్ని, ఇంద్రియాన్ని వృద్ధి పొందిస్తుంది. హృదయానికి, మెదడుకు బలాన్ని యిస్తుంది. కడుపులో ఉండే క్రిముల్ని వెడల గొట్టడానికి తోడ్పడుతుంది.

ఈ పండు గుంజును గడ్డలపై వేసి కట్టుకట్టే వట్లయితే అవి వేగంగా మెత్త బడి చితుకుతాయి.

ఈ పళ్ళు అధికంగా తింటే శ్లేష్మం, పైత్యం హెచ్చవుతాయి. అగ్ని మాంద్యంగల వారు అధికంగా తింటే జ్వరం వస్తుంది.

ఈ పండుయొక్క దుర్గుణాలకు విరుగుళ్లు:— 1. మంచినీళ్ళు.

జుత్తుకి బాగా పేలు పట్టినట్లయితే —శీతాఫలములోని గింజలను మెత్తగానూరి ఆముదంతో జుత్తుకు పులమండి. పేలు చస్తాయి.

శీతాఫలపు విత్తులలోను ఆకులలోను, పచ్చి కాయలలోను పురుగులను చంపేగుణం ఉంది. వీటి రసాన్నిగాని, చూర్ణాన్నిగాని, పురుగులు పట్టిన పుళ్ళపై పూసినచో పురుగులు చస్తాయి.

కొంతమంది చిన్నపిల్లలకి విరేచనాలవడం వల్లగాని, గ్రహిణివల్లగాని ఒక్కొక్కప్పుడు గుదస్థానమువద్ద పెద్ద ప్రేవు బయటకి వచ్చి వేస్తుంది. అలా ప్రేవు బయటకు వచ్చిన వాళ్లకు శీతాఫల ఆకుల కషాయాన్ని అగు మోతాదులో రోజూ రెండు పూటలా కొన్నాళ్లి పాటు యిస్తే క్రమక్రమంగా కొన్నాళ్లకు బయటకొచ్చిన గుద స్థానము లోనికి పోతుంది.

రామాఫలం

రామాఫలం మొదట వేడిచేసి ఆతరువాత చలువ చేస్తుంది.

ఇది అంత పథ్యమయినది కాదు.

అగ్ని మాంద్యాన్ని అంగశూలాలను, శిరో వాతాన్ని, పుట్టిస్తుంది. గురుత్వంగా ఉంటుంది. అంత సులభంగా జీర్ణంకాదు అధికంగా తింటే తలనొప్పి వస్తుంది.

ఈ పండుయొక్క దుర్గుణాలకు విరుగుళ్లు:— 1. గులకందు, 2. కరక్కాయ మురబ్బా.

నేరేడుపండు

మన ప్రాచీనులు మన దేశాన్ని జంబూ ద్వీపంగా పేర్కొన్నారు. ఒకప్పుడీ దేశంలో జంబూ వృక్షాలు అధికంగా ఉండేవి కాబోలు.

నేరేడి పళ్ళు మన శరీరానికి చాలామేలు చేస్తాయి. ఇవి చలువచేసి అరుగుతాయి. బాగా ఆకలి పుట్టిస్తాయి. పుంస్త్వాన్ని హెచ్చి స్తాయి. మోహశాంతి, పైత్య శాంతి, చేకూ రుస్తాయి. శిరో పైత్యాల్ని కఫ పైత్యాన్ని, మేహాన్ని, అణచి వేస్తాయి. వీర్య పుష్టిని స్తాయి. ఉష్ణ తత్వం గలవారి పొట్టకు బలాన్ని యిస్తాయి. రక్తంలోని వేడిని తగ్గిస్తాయి. నేరేడు పళ్ళు తింటే పిల్ల విరేచనాలు కడ తాయి. మూత్రపు సంచిలో రాళ్లు పుట్టి లేదా నేరేడు పళ్ల సిరప్ త్రాగినా కడతాయి. మూత్రపు సంచిలో రాళ్లు పుట్టే వ్యాధి తగ్గుతుంది. ఈ నేరేడు పండ్లలోగల ఎండిన గింజల చూర్ణాన్ని తగు మోతాదులో కొన్నాళ్ళ పాటు పుచ్చుకున్నట్లయితే డైబిటిస్ వ్యాధి తగ్గుతుంది. పచ్చి గింజల రసాన్ని తగుమోతా దులో రెండు పూటలా కొన్నాళ్ల పాటు పుచ్చు కుంటే ప్లీహరోగం, (ఎన్‌లార్జ్‌మెంట్ ఆఫ్ స్ప్లీన్,) తగ్గుతుంది. అజీర్ణ వ్యాధి నయమవుతుంది.

నేరేడు పళ్లు అధికంగా తింటే గొంతు కకు, తొమ్మక్కు నష్టం కల్గుతుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు నేరేడు పళ్లు అధి కంగా తినకూడదు. తింటే జబ్బుచేస్తుంది.

నేరేడు పళ్ల యొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. శొంఠిచూర్ణం, 2. ఉసిరిక పప్పు, 3. ఉప్పునీటితో కడిగి తినడం.

సేకరణ: ఆకుండి నారాయణమూర్తి

పోయింది.

ఇందాకట్నుంచి తలుపు చాట్నుంచి చూస్తున్న ఆకారం ఆశ్చర్యం లోంచి తేరుకుని ముందుకువచ్చి,

'నిన్న అద్దెకు వచ్చినవాడివి కదూ నువ్వు?' అంది.

గోపాలం తలెత్తి చూసాడు, 'బామ్మగారు!'...

అంతా ఆశ్చర్యంగా చూసారు.

'ఏమిటమ్మా?' అన్నారు రామచంద్రరావుగారు.

జరిగింది విశదీకరించింది బామ్మగారు నవ్వుతూ.

అంతా గొల్లున నవ్వారు.

'ఏమయ్యా, గోపాలం! మీ బామ్మ చచ్చిపోయిందన్నావు, నిక్షేపంలా బతికుందని మీ నాన్న చెప్తున్నాడే' బామ్మగారు జోక్ వేసారు.

అంతా మళ్ళా గొల్లుమన్నారు.

వాళ్ళేం మాట్లాడుకున్నారో గోపాలన్కి వినపళ్ళేదు.

గోపాలాన్కి వినపడిందల్లా, 'రేపు శ్రావణమాసంలో ముహూర్తం పెట్టిస్తా. అప్పటికి అమ్మాయి పరీక్షలు కూడా అయిపోతాయి' అన్న రామచంద్రరావుగారిమాట ఒక్కటే.

* * *

ఈసారి గోపాలం గొల్లున నవ్వాడు.

'ఎలా ఉంది కథ' అన్నాడు నవ్వుతూనే.

'ఏడిపించినట్లుంది' అంది జానకి గోపాలాన్ని ఉడికించాలని.

'నువ్వా? నేనా?'

'పోనీ, నేనే'


'నువ్వెంత ఏడ్చినా చాలా బాగుంటుంది.'

'మీకు అన్నీ బాగానే ఉంటాయి.'

'సరే! ఇంకోకథ చెప్పనా?'

'బాబోయ్! వద్దు. ఇప్పటికే బోరు కొట్టేసారు. కాఫీ తాగి కాసేపు నిద్రపోండి' అంది శ్రీమతిగార్లు జానకి. ●

ఆహుతి ఎందుకు చెయ్యాలి!



ధర్మపథం * బులుసు వెంకటరమణయ్య

ప్రపంచమంటే ప్రజలు. ప్రజలు లేకుంటే ప్రపంచమే లేదు. గురజాడ మహాకవి 'దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్!' అని చెప్పిన సంగతి మన వాళ్ళందరికీ తెలుసును.

ఆ మనుషులు జీవించడానికి అత్యంత ముఖ్యమయినది ఏది? అన్నం — అందరూ అన్నమే తింటున్నారా? అనే సందేహం ఎవరికయినా కలగవచ్చును. శరీర పోషణకు తినబడేది అంతా అన్నమే! వరి అన్నం — గోధుమ అన్నం — ఈ మొదలైనదే, అనే నిర్బంధం లేదు. ప్రాణులు జీవించడానికి అన్నం ఎంతో అవసరం.

'అన్నాత్ ఖల్విమాని భూతాని
జాయంతే; జాతా
న్యన్నేన జీవంతి' అని శ్రుతులూ చెప్తున్నవి. ఈ అన్నం లభించడానికి అవసరమైనది వర్షం. అన్నం మనకు సస్యాల మూలంగా లభిస్తుంది. ఆ సస్యాలు వానమీదనే ఆధారపడి ఉన్నాయి. వర్షాలు లేకపోతే సస్యాలు మలమల మాడిపోతాయి. తిండిగింజలు ఉండవు. అవి లేకపోతే అన్నం ఉండదు.

వర్షాలు ఎలా కలుగుతాయి?

వర్షాలు సూర్యుని మూలంగానే కలుగుతాయనే సంగతి పిన్నల నుండి పెద్దల వరకూ — అందరికీ తెలుసును. సూర్యుడు సముద్రాల్లోనూ, సరస్సులలో మున్నగు వాటిలోను ఉండే జలాలను తన వేడి కిరణాల మూలంగా ఆవిరిగా మార్చునని, అది మేఘాలుగా ఏర్పడి వర్షాలు కురియునని అందరూ ఎరుగుదురు.

జ్వలించే సూర్యుడికి — తేజస్సును ప్రసాదించే సూర్యుడికీ, అతని రీతిగానే జ్వలన తేజస్సులతో కూడిన అగ్ని మిత్రుడు. సూర్యుడు, తాను అస్తమించేటప్పుడు తన తేజస్సును అగ్నికి అందజేస్తాడని అంటారు. అందువల్లనే దీపాలకు రాత్రి వెలుగు ఎక్కువ. ఆ అగ్నిలో ఆహుతులు వేస్తే, అవి తన్మూలంగా సూర్యుణ్ణి చెంది, ఆయనను తృప్తి పరుస్తాయి.


సూర్యుణ్ణి తృప్తి పరచడానికి మనకు మరొక మార్గం లేనందున—అగ్నిద్వారా ఆయనను తృప్తి పరుస్తున్నాము.

మనకు ప్రధాన ప్రత్యక్ష దైవమైన సూర్యదేవుని సంతృప్తికోసమే అగ్నిలో ఆహుతులు చెయ్యడం అవసరమై ఉన్నదని గ్రహించాలి. ఈ విషయాన్నే

అగ్నౌ దత్తాహుతిః సమ్య
గాదిత్య ముపతిష్ఠతే,
ఆదిత్యా జ్జాయతే వృష్టిః
వృష్టేరన్నం తతః ప్రజాః,

అనే శ్లోకం తెలియజేస్తున్నది.

'అగ్నియందు లెస్సగా చేసిన ఆహుతి ఆ అగ్ని మూలంగా సూర్యుణ్ణి చెందుతుంది. ఆ సూర్యుని వల్లనే వర్షం కలుగుతుంది. వర్షాలవల్ల సస్యాలు పండి అన్నం లభిస్తుంది. ఆ అన్నం వల్ల జీవరాసులు పుట్టడం, జీవించడం, వృద్ధిపొందడం జరుగుతుంది—' అని దీని భావం. ●



నాలుగు మంచాలు

బలివాడ కాంతారావు

జరిగిన కథ

ఒక వ్యక్తిమీద అనేక అభిప్రాయాలు వున్నట్లే—ఆ ఆస్పత్రిమీద కూడా అనేకానేక మంచీ—చెడూ అభిప్రాయాలున్నాయి. సూర్యానికి ఆ ఆసుపత్రి అంటే ఒక రకమైన భయం. తీరా అతనుకూడా అందులోనే చేరాల్సి వచ్చింది. ఆ వార్డులో ఇంకా శెట్టిగారు, శ్రీనివాసు వున్నారు. ఆసుపత్రిలో చేరాక సూర్యానికి గతమంతా కళ్ళముందు కదలింది. అతను యవ్వనంలో ప్రవేశించగానే మొట్టమొదటిసారిగా విశాలాక్షిమీదకి మనసు పోయింది. సూర్యం చెల్లెలు గౌరి. ఆమె జ్ఞాపకం రాగానే అతని కళ్ళలో నీళ్ళు నిండాయి. గౌరి భర్త గోవిందరావు ముక్కుసూటిగా ప్రవర్తించేవాడు. అతనితో ఎప్పుడూ గొడవే. గోవిందరావు అకస్మాత్తుగా హాస్పిటల్లో మరణించాడు. ఆఫీసరుగా ప్రమోషన్ రావడం సూర్యం జీవితంలో ఒక పెద్ద మలుపు. అంతా అతన్ని ప్రశంసించినవారే. బొంబాయిలో గీతతో పరిచయం అయింది. గీత అతన్ని ఎప్పుడూ ఆడిస్తూ వుండేది.

9

పిక్‌నిక్‌నించి తిరిగి వచ్చినా గీత కళ్ళకు కట్టింది. అభిమానంలో అక్కకు మించి పోయినట్లుంది ఆమె. ఒకసారి విహార్ సరస్సుకు వెళ్ళాడు. బొంబాయి నగరానికి నీటిసప్లయ్ చేసే సరస్సులలో యిదొకటి. అందమైన వుద్యానవనం నిర్మించి వేడుకగా గడపడానికి అవకాశం యిచ్చారు. ఇక్కడ గీత అతినెమ్మదై పోయింది. ఏదో ఆలోచిస్తూ మాటాడకుండా నడుస్తుంటే,

'ఏం అలావున్నావ్. గాలివాన వెలిసి పోయినట్లుంది' అన్నాడు సూర్యం.

'ఇప్పుడే గాలివాన వచ్చే సూచనలున్నయ్' అంది.

సూర్యం మాటాడలేదు. అడుగులు జోరుగా వేసాడు. ఆ రాత్రి చాలసేపటి వరకు గీత చేష్టలే తలతో తిరిగాయ్. ఆమె బొంబాయి పట్నంలోని విశాలత, అంధం, ప్రాణంతో పెరిగిన బిడ్డ. ఆ పరిసరాల అందం, నైర్మల్యం, ఆడంబరం అంతా ఆమెను పెంచాయ్. పున్నమినాటి వెన్నెల విశాల అందమైతే గీత అందం బొంబాయిలో వెలిగిపోతున్న మెర్క్యురీ లైట్లులాంటిది. ఈ వెలుగుకు మేఘాల ప్రమేయంలేదు. వర్షం వచ్చినా, గాలి వీచినా నిత్యం వెలుగుతుంటుంది.

పున్నమి వెన్నెలవేపు చూడగా వచ్చే మధురానుభూతులు మెర్క్యురీ లైట్లవేపు చూడగా రాదు. కళ్ళు ఒకోసారి ఆ తళుకు చూడలేక పోవచ్చు. మళ్ళీ పౌర్ణమి యెప్పుడు వస్తుందా అని వేచివున్నట్లు విశాల మళ్ళీ యెప్పుడైనా కనిపించదా అన్న ఆశతోనే అతను నిద్రపోయాడు. ఈలోగా గడచిన పున్నమినాటి బింబాన్ని, వెలుగుని తలచుకుని ఆనందానుభూతులను పొందవలసిందే! ఈసారి విశాలను కలసినా ఆమె అందని చందమామలా వుంటుంది. ఆ పున్నమినాడు ఆకసంలో మేఘాలు చందమామను కప్పవనే ధీమా యెక్కడుంది? అతను నిరీక్షించటానికి మళ్ళీ అలవాటు పడిపోతున్నాడు.

గీత యీమధ్య తరచు వస్తోంది. ఏవేవో మాటలు కలుపుతోంది. 'మీదగ్గర యేం పుస్తకాలున్నయో చూడనియ్యండంది. అవన్నీ చూసి 'అన్నీ సీరియస్‌వే. ఇవి చదివి నవ్వగలిగిందేమీలేదు' అంది.

'ఇవికూడా చదవండి. ఒక్క నవ్వుతోనే జీవితం పరిపూర్ణం కాదుగా.'

'అయితే యేడుపూ వుండాలంటారా?'

'మీరెప్పుడూ యేడవనేలేదా?'

'చిన్నప్పుడు యేడ్చానేమో నాకు తెలియదు. నేను గీతను అనే గర్వం వచ్చిన దగ్గరనించీ నేను దేనికీ బాధపడలేదు. ఎందుకూ కించపడలేదు.'

'అలవాటు లేకపోతే చికాకు. ఇప్పుడు కొద్దిగా బాధపడితే పెద్దబాధ వచ్చినప్పుడు తట్టుకోగలరు.'

'మీవలనే బాధపడాలి. నాకింకో బాధలేదు.'

'నేనేం చేసాను?'

'బాధపడమని చెప్తున్నారుగా!'

'ఒకరు చెప్పగానే అయిపోతుందా?'

'పోనీ యెలా బాధపడాలో చెప్పండి'

'నాకేం తెలను?'

'మీరు బాధపడ్డ మనిషని మీ పుస్తకాలు, మీ నడవడిక చెప్తోందిగా.'

'బాధపడాలని కోరుకోకుండా బాధలు వచ్చిపడ్తాయ్. మీలాంటివాళ్ళకి బహుశః బాధపడే అవసరం లేదనుకుంటాను?'

'ఏం?'

'మీరు చెప్పారుగా మీగుణగణాలు.

'నా గుణగణాలు నేను చెప్పుకుంటే యేం లాభం ? ఎదుటివాళ్ళు చెప్పాలిగానీ.'

'నేను చెప్పాలని నీ వుద్దేశమా ?'

గీత తలదించేసింది.

'గీతా ! తొలి యౌవ్వనంలో నిన్నేగాని కలిసివుంటే నిన్ను జీవితకాలం మరచే వాడ్ని కాదు. ఇప్పుడు నిన్ను దీవించి మరచి పోవటం తప్పించి యింకేం చెయ్యలేను.'

గీత ఒకసారి తలయెత్తేసరికి ఆమె కళ్ళల్లో నీరు నిండివున్నయ్. సూర్యం కళ్ళల్లోకూడా నీళ్ళుతిరిగాయ్. ఆమె అక్కడనించి ఆశను చంపుకోలేక కామోసు యింకా వదల్లేదు. ఈ మాటలు అనుకోకండా అన్నాక సూర్యం ఆమాటలు త్రిప్పి నిన్ను మరచిపోలేను గీతా అందామనుకున్నాడు. అలా అనాలని అనుకోడానికి కారణం విశాల తనకు దూరం కావటం. మళ్ళీ తన జీవితంలో సుఖపెట్టడానికి అన్నిహంగులూ వున్న యిలాంటిస్త్రీ దొరకదేమోనన్న వుబలాటం—దాని వెనువెంటనే వచ్చేముందు నాన్న దైన్యంగా 'మన కుటుంబం పెద్దది నాయనా. మనలో యెవరేతప్పటడుగు వేసినా కుటుంబం అంతటికీ కీడు ముట్టుకుంటుంది' అన్న పలుకులు తన తలను దించేసాయ్. 'సర్దాకన్నాను నిన్ను నిజంగా మరచిపోలేను గీతా !' అని నాలుక చివరవరకూ వచ్చే మాటలను ఆపేసాడు.

గీత కన్నీరు తుడుచుకుంటూ 'నేను విచారిస్తానో లేదోనని — మీరు నన్ను పరీక్షిస్తున్నారా ?'

ఆమె యింకా బలీయమైన కోర్కెతో ఆశను విడిచిపెట్టక పోవటంతో సూర్యం అప్రయత్నంగా నవ్వుముఖం పెట్టేడు.

'తిమ్మి దొంగా ! మెత్తనివాడి వనుకున్నా' అంటూ ఒక పుస్తకం పట్టుకొని వెళ్ళిపోయింది. సూర్యం బిక్కముఖంతో కూర్చుండి పోయాడు.

ఇక ఆఫీసు విషయం. తనపైనున్న ఆఫీసరు యేదైనా మొఖమాటం లేకండా కుండ బద్దలుగొట్టినట్లు చెప్పేమనిషి. నిజం సాధారణంగా రుచించదు. తినగతినగ వేము తియ్యనుండు అన్నట్లు దానురాను ఆ నిజం రుచించ సాగింది. తను అతనిలానే బాహాటంగా యెందుకు నిజం చెప్పకూడదు ? ఎదుటవాడు యేం కష్టపడతాడో అని నిజాన్ని యెందుకు మరుగుపరచాలి ? తొలి రెండుమూడునెలలు యీ ఆఫీసరుతో వేగలేనని సూర్యం అనుకున్నాడు. దానికి కారణాలు యెన్నో కనిపించాయ్. తను వ్రాసిన డ్రాఫ్ట్లు ఇదివర కెందరో



ఆఫీసర్లు మెచ్చుకునేవారు. అతికించే శ్రద్ధ తీసుకుని రాసి డ్రాఫ్టు పెట్టే అందంగా ఒక గీత గీసి 'కంపు కొడ్తోంది' అని వ్రాసేవాడు. ఒకనాడు సూర్యంకు ఒళ్ళు మండి 'ఇందులో తప్పేదో చెప్తారా?' అని అడిగాడు.

'ఇలా వచ్చి యెప్పుడు అడుగుతారని యెదురు చూసాను. మీరు బి. ఎ. కదూ ప్యాసయ్యారు. మీ ఇంగ్లీషు పాండిత్యం వీటిలో యెందుకు చూపిస్తారు? మీరు రాసిన వుత్తరం చదివి అర్థం చేసుకోవలసినవాడు వుత్తి తెలివిహీనుడని యెప్పుడూ మనసులో వుంచుకోండి. ఎంత తక్కువ పంక్తులలో యెంత తేలిక భాషలో అంత యెక్కువ భావాన్ని యిరికించడానికి ప్రయత్నించండి. అవసరంలేని ఒక్క మాట, ఒక్క భావం యిరికించండి.'

ఈ ఉపదేశం మొదట నచ్చకపోయినా రాను రాను అందలి బాగు తెలిసింది. ఆఫీసరు అంతటితో వూరుకోలేదు. తన శరీరంలో అంగాలలా మిగతా ఆఫీసర్లను చూసేవాడు. అతని శ్రద్ధ చూసి సూర్యం రాను రాను అతని నమ్మకస్థులలో ఒకనిగా గుర్తించబడేటట్లు దగ్గరగా జరిగాడు. ఒకసారి అయిదు రిమైండర్లు రాసినా ఒక ఆఫీసునించి జవాబు లేదు. అది ఒకడికి రావలసిన డబ్బు సంబంధమైన కేసు. ఆఫీసరు పిలిచి 'ఏదో రిమైండరు యెందుకు పంపించారు!' అని అడిగాడు.

'ఇంకా డబ్బు రాలేదు.'

'ఇది గుమస్తా తత్వం. మీరు ఆఫీసరు. మీ బుద్ధిని వినియోగించాలి. ఆలోచించటం మీ విధి. గుడ్డిగా సంతకాలు పెట్టడం కాదు.'

సూర్యం మనసు బాధించింది. ఐనా మౌనంగా యింకేం చెయ్యమంటారన్నట్లు నిల్చున్నాడు. అతను ధాటిగా 'మీరే గాని ఆలోచిస్తే మిగతా రిమైండర్లగతే దీనికీ పట్టిందని తట్తుంది. యెదుటివాళ్ళ యే విషయమైనా తన స్వంత విషయంగా చూసుకుంటేగాని మీరు ఆఫీసరు అనిపించుకోలేరు. మీ స్వంత డబ్బే రావలసి వుంటే యిలా రిమైండర్లు యిచ్చుకుంటూ కూర్చుంటారా? రెండో రిమైండరుకు జవాబు ఎప్పుడు రాలేదో టెలిగ్రాం పంపించండి. దానికి జవాబు లేకపోతే ట్రంకు ఫోనుతో మాటాడండి. అక్కడికీ లొంగకపోతే వాడి పైవాడికి వ్రాయండి.'

నాలుగవ తరహాలు

ఇందులో సత్యాన్ని సూర్యం కాదనలేకపోయాడు. ఒకసారి సూర్యం యేదో తప్పు చేసాడు. అది తప్పని ఆఫీసరు యెదరగా పెట్టేసాడు. దానికి అతను చాలా సంతోషించి అన్నాడు.

'తప్పు చేసారంటే అర్థం యేమిటి తెలుసా? మీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారన్నమాట! ఎన్నో పనులు చేసేటప్పుడు, యెన్నో తీర్పులు యిచ్చేటప్పుడు యేదో ఒకటి తప్పు కావచ్చు. ఆ తప్పు కప్పటానికి యింకో తప్పు చెయ్యకండి. ఒక పాపం కడగడానికి యింకో పాపం చెయ్యవద్దు. ఆ తప్పు ఒప్పుకోని, ఆ పాపానికి పశ్చాత్తాప పడండి. సరే యీ తప్పునించి మీరు తెలుసుకున్నదేమిటి? పైపైగా తేల్చకండి. చెడపడ్తే పైన తుడిచేస్తే మళ్ళీ చెడ పట్టుంది. అసలు కారణం యేమిటో ఆలోచించండి. ఆ రాజీ పురుగు యెక్కడుందో వెతికి పట్టుకో. మళ్ళీ అక్కడ చెడ పట్టదు. ఆఫీసరంటే ఒక నాయకునితో సమానం' అంటూ నాయకత్వం గూర్చి జాన్‌బుచన్, సల్సాన్ ఎనేస్, బెట్రండ్ రస్సెల్, బ్లేక్ చెప్పినవి చెప్పుకొచ్చాడు. అవి రాసి మరీ యిచ్చాడు.

కల్తీ

ప్రపంచ మంతా ఒక నాటకం
ఎక్కడ చూచినా బూటకం
చూపే సమూనా ఒకటి
అమ్మే సామాను మరొకటి
'కంటికి మెరిసేదంతా
కాదు బంగారం'—అని
నూస్తే తళతళ మెరుపు
వాడితే తెలుస్తుంది వస్తువు తెలుపు.
బియ్యంలో పలుగురాళ్ళ కలపడం
నేతిలో గడ్డి సూనె పోయడం
బెల్లంలో పేడముద్దలు కలపడం
కాఫీలో బొప్పాయిగింజల పొడుం
ఉప్పుతో, పాలతో, పెన్సిలీన్‌తో
అన్నిటా కల్తీలే—
చివరకు విషంలో కూడా కల్తీ అయితే
మనిషి అది త్రాగి చచ్చేదెలాగు?

—ఎల్. మాలకొండయ్య

అందులో జాన్‌బుచన్ చెప్పినదానిలో యీ క్రింది పంక్తులు సూర్యం మళ్ళీ మళ్ళీ చదువుకున్నాడు.

'నాయకునికి అంతులేని ధైర్యం వుంటుంది, ఆశ పోయినప్పుడు సహించగలశక్తి, సాహసంతో బాధ్యతను తనపై వేసుకునే తెగువ వుంటుంది.'

ఇలా తనను అన్నివిధాల ఆలోచించి పని చేసే ఆఫీసరుగా తర్ఫీదు చేసిన తన పెద్దను, తనయింట్లో పెట్టుకుని ఆదరించిన మహాతాకు బదిలీ ఒక్కసారే రాగానే సూర్యం తను దురదృష్టవంతుడ్ని అనుకున్నాడు. భాభీ వెళ్ళిపోతుందంటే భరించరానిదైంది. ఆమె తనను స్వంత సోదరునిలా చూసి ఆదరించి తన ఆరోగ్యమే కాకుండా తన జీవితంపై ఆశా తత్వాన్ని అలవరించింది. నాలుగురోజులకు వెళ్ళిపోతారనగా రోజూ గీత వస్తోంది. రోజు కోలా తయారయేది. ఈ సంధ్య ఆమె చీరతో తప్పించి యింకోలా అగపడలేదు. ఒకనాడు రాత్రి అక్కయింటో, వుండిపోయింది. ఆవేళ రాత్రి తొమ్మిది గంటలకే వర్షం వస్తోంది. సూర్యం బయట కూర్చుని వచ్చే వర్షాన్ని చూస్తున్నాడు. గతి లేకపోవటంవలన వర్షపు ధూళ్ళు వరండామీదను రాలేదు. వరండాలో దీపం వెలుగుతోంది. వెనుకనించి యెవరో.

'బావున్నారా?' అని తెలుగులో అడిగింది.

విశాల వెనుకవున్నట్లు ఆశ్చర్యంగా తిరిగి చూసాడు—గీత!

'తెలుగెలా నేర్చావ్?'

'ఎందుకూ?'

'ఎందుక్కాదు? యెలా నేర్చావ్'

'మానిధిలో నా క్లాస్‌మేట్ తెలుగు అమ్మాయి వుంది. ఆమెదగ్గర తెలుగు రాయటం, మాటాడటం నేర్చుకుంటున్నాను.'

సూర్యం మళ్ళీ ముఖం వర్షంవేపు తిప్పేసాడు. గీత తెలుగెందుకు నేర్చుకుంటోందో తన వూహకు రాగానే ఒళ్ళంతా పులకరించింది. కాని మరుక్షణంలో వర్షపు ధూళ్ళు మీదపడి తడిసినట్లు అయిపోయాడు. ఆమె మెల్లగా వీపుమీద చెయ్యి వేసింది. ఆ చేతిని తప్పించుకునే సాహసం తనకు లేకపోయింది. ఒకసారి వెనుకకు తల

త్రిప్పాడు. గీత కళ్లల్లో నీరు. తుడవాలను కున్నాడు గానీ తుడవలేకపోయాడు. వర్షం కురుస్తూనే వుంది. హృదయాలు కంపిస్తూనే వున్నయ్. 'గీతా.' అని ఒక్కసారి గట్టిగా కౌగలించుకుందామనుకున్నాడు. చేతులూ కాళ్లూ ఒక్కసారి వణికిపోయాయ్ తను మారిపోయాడు. తన చెల్లెళ్లూ, తమ్ముళ్లూ, తల్లీ — అందరికీ దూరంగా విశాల, అగపడ్డారు.

పెద్ద నిట్టూర్పుతో మెల్లగా ముందుకు కదులుతూ—

'వర్షం యెంత బావుందో ?' అంటూ మాటలు మార్చాడు. 'పుస్తకం చదివావా ? నీకు నచ్చిందా ?' ఇలా వేసిన ప్రశ్నలన్నిటికీ తలూపుతూనే సమాధానం యిచ్చింది. ఇంతలో భాభీ కూడా ప్రత్యక్షమైంది.

'మా చెల్లెలకు యిదివరకు డిటెక్టివ్ కథలంటే ప్రాణం. ఇప్పుడు సీరియస్ కథలమీద మోజు పుట్టినట్టుంది.'

'సీరియస్‌గా వుండకపోతే పెళ్లెలా అవుతుంది? ఈ మధ్య సీరియస్‌గానే ఆలోచిస్తోందిలే!'

'పో అక్కా—' అంటూ గీత అక్కడనించి వెళిపోయింది.

కుర్చీ బయటకు లాగి 'కూర్చో భాభీ' అన్నాడు. 'నే నిక్కడ కూర్చుంటే యెలా? మా అన్నయ్య వూరుకుంటారా ?'

'ఏం చేస్తున్నాడన్నయ్యా ?'

'ఏదో చదువుకుంటున్నారు — యెన్నాళ్ళకు.'

'భాభీ—మీరు ఢిల్లీ వెళిపోతున్నారనగానే నాకు మీతో బదిలీవస్తే యెంత బావున్ను.'

'ఎంతకాలం మరదీ యిలా వదిన చేతి పాకం తింటావ్ ?'

'తిండి మాట అలా వుంచు వదినా! ఎక్కడైనా పట్టెడు మెతుకులు దొరుకుతాయ్. కానీ ఆ మెతుకులు యెదట పెట్టేటప్పుడున్న ఆప్యాయతబట్టే మనిషి ఆరోగ్యం వుంటుంది.'

'నాకంటే ఆప్యాయత వస్తుంది—పెళ్లి చేసుకుని పెళ్ళం చేతి పాకం తిన్నావంటే.'

'నా కెందుకు వదినా పెళ్లి ?'

'ఏం నీకేం లేదు ? అందం లేదా ? ఉద్యోగం లేదా? నివ్వంటే యే రంభ వలచి రాదు ?'

'నాకు యేమీ లేదు వదినా.'

'అయ్యో!' అంటూ పక పక నవ్వుతుంటే—

'అది కాదు వదినా!...నాకు...నాకు పెళ్లి మీద లేదు.'

'ఏం విరాటకొలువులో అర్జునుడివా?'

'కాదు వదినా!'

'అయ్యుంటుంది ? ఏ వూర్వశి శాపం పెట్టింది బాబూ ?'

లత వూర్వశి అనగానే సూర్యంకు విశాల చప్పున జ్ఞప్తికి వచ్చింది. అవును విశాల శాపం పెట్టకుండా వుండలేదు అన్న తలపు మనసులో ప్రజ్వరిల్లింది.

'నేనో మాట అంటాను కోపం రాదా?'

'చెప్పు వదినా.'

'ఏ వయసులో యేది వుంటే శోభస్కరమో నీకు తెలుసు. నీకు తెలీదు గానీ మరదీ—నేను యిప్పుడు వళ్లు చేసేసాను గానీ మీ అన్నయ్యను తొలిసారిగా చూసేటప్పుడు యెలా వుండేదానను తెలుసా? బంతిలా తుళ్లే దాన్ని. మళ్ళీ ఆ బంతి కావాలంటే కాగలనా?'

'నీ మనసు బంతిలాంటిదే వదినా ?'

'అంత చంచలం కాదోయ్ మరదీ ?'

'చంచలం కాదు వదినా. నీవుత్సాహం అలాంటిది.'

'నా వుత్సాహం మాటకేంగానీ నివ్వు వుత్సాహంగా వుండాలని నా కోర్కె! ఏడాదిపైగా నిన్ను చూస్తున్నాను. నీ ఒక్కడినీ వదిలేస్తే మళ్ళీ ఆలోచిస్తూ కూర్చుంటావ్. నీ ముక్కుపట్టుకుని లాగే చాకచక్యంగల యిల్లాలుండాలి.'

'అప్పుడే తొందరేంటి వదినా ?'

'తొందర కాదు మరదీ. నే నొక మాట అంటాను కోపగించుకోవు కదా ?'

'చెప్పు.'

'ఈ యేడాదిపైగా నీ క్రింద చెయ్యటంతో—ఆడదాన్ని కదా—ఏదో తెలియని మమకారం నన్ను వదలటంలేదు. ఇంత మంచి మనిషి మా యింట్లో మనిషి కాడంటే కష్టంగా వుంది. నిన్ను పైవాడవని అనుకోడానికి మనసు ఒప్పుకోవటం లేదు. నా మాట విను. మా చెల్లెలు గీతను పెళ్లి చేసుకోకూడదూ? పెంకితనం ఆ మూడు ముళ్ళు పడగానే వుండిపోదు.'

సూర్యం యింత చెప్తున్నా ముఖం భాభీ వేపు త్రిప్పలేదు. ఆమె మళ్లీ అంది.

'బొంబాయి పిల్లను పెళ్లి చేసుకోనని గాని పంతం పట్టావా? బొంబాయి పిల్లా భారతదేశం పిల్లే. ఆమె సీతా, సావిత్రుల గురించి చదివి వాళ్ళను ఆదర్శంగా చేసుకున్నదే. ఆమెలోనూ ప్రేమ, అభిమానం, ఆదరణ, దుఃఖం, క్షమా, ఓర్పూ వున్నయ్ సూర్యం! నా చెల్లెలని కాదు గీత నీకు అన్నివిధాల తగివుంది.'

అప్పటికీ మనస్సు మథనపడుతున్న సూర్యం తల త్రిప్పకపోగానే—

'తెలుగువాళ్ళకు మహారాష్ట్రులకు సంబంధం యెలానని సంశయిస్తున్నావా ? నేను మరాఠీదాన్ని, పంజాబీవార్ని పెళ్లాడలేదూ ? మా బ్రతుకు సుఖంగా, హాయిగా లేదా ? చదువుకున్నవాడివి. జాతులు, తెగలూ, భాషలు పట్టుకుంటే యీ దేశం గతేం అవుతుంది ? మౌర్య సామ్రాజ్యం ఆ రోజుల్లో అన్ని సంవత్సరాలు నిల్చిందంటే ఉత్తరాదివాళ్ళు దక్షిణాన, దక్షిణాదివాళ్ళు వుత్తరాన, రక్త సంబంధాలు యేర్పరచుకోబట్టే కదా! నేటి భారతదేశం కలకాలం వర్ధిల్లాలంటే యిలాంటి కలయిక కాంక్షించటమే కాదు మనలాంటి చదువుకున్నవాళ్ళం ఆచరించాలి — మా ముత్తాత ముత్తాత ఆంధ్రుడు కాడని యెలా చెప్పగలవు? అలానే మీ ముత్తాత ముత్తాత మరాఠీ కాడని బల్లగుద్ది చెప్పగలవా ? నా చెల్లెలని కాదు. మళ్ళీ గీతలాంటి పిల్లను నువ్వు జీవితంలో కలుసుకోలేవు.'

'నిజం వదినా...నిజం...మరి కలుసుకోలేను.'

'అయితే యిప్పుడు తప్పు చెయ్యక. తరవాత బాధ పడ్తావ్.'

సూర్యం కళ్లు తుడుచుకున్నాడు.


'అప్పుడే ఒక తప్పుచేసి బాధపడుతున్నాను వదినా!'

'ఎవర్ని ప్రేమించావ్ ?'

'అదంతా చెప్పలేను. మరవాలన్నా మరవలేని కల అది. నీకు తెలీదు వదినా మా కుటుంబం స గతి. మీలా పై అంతస్తు కాదు మాది. మా అంతస్తు చాలా దిగువది. ఆ అంతస్తులో అన్నీ బంధాలే—ఆ కంపు సంఘంలోనించి బయటపడలేను. క్షమించు

గాలికి తోడు నైపుణ్యము!

ర్యాలిఫాన్, తయారులో నైపుణ్యమునకు ఒక చక్కని ఉదాహరణ. అది మీరు కొనగలిగే అతి నిశ్శబ్దమైన టేబుల్ ఫాను. అయినా దానికి యితర టేబుల్ ఫాన్ల కంటే 20% చల్లగాచేసే శక్తి ఉంది.



ఫాను అందముగా కనపడాలి కాని హోరుమని చప్పుడు చేయకూడదు.

అందుకనే ర్యాలిఫాన్ యొక్క ఇంజనీర్లు దానిని నిశ్శబ్దముగా తిరిగేలా డిజైను చేసేరు. కాబట్టి [?], బ్లేడ్లు మరియు మోటారు అన్నీ చప్పుడు లేకుండా ఉండేలా ప్రత్యేకముగా తయారుచేయబడ్డాయి.


ఒకే రేకుతో చేసిన ఊగని బ్లేడ్లు

ఇతర టేబుల్ ఫాన్ల బ్లేడ్లవలె కాక, ర్యాలిఫాన యొక్క బ్లేడ్లు ఒకే లోహపు రేకుతో తయారుచేయబడినవి. అందువలన, అవి గట్టి పట్టుగలిగి నమ్మకముగా ఉంటాయి.




బ్లేడ్లు బాగుగా సరితూగేలా చేయబడినవి. కనుక వేగముగా, హెచ్చు తగ్గులు లేకుండా తిరుగుతాయి. ఊగవు, చప్పుడవవు.

ర్యాలిఫాన్ మోటారు-దిట్టమైన, నిశ్శబ్దముగా పనిచేసే రకముది



అది 'హమ్' అని శబ్దము లేకుండా, చప్పుడు చేయకుండా ఉండేలా డిజైను చేయబడినది. వాడుకలో మీకు పొదుపు చేకూర్చాలని మేము మోటారును యితర టేబుల్ ఫాన్ల మోటార్ల కంటె తక్కువ కరెంటు తీసుకొనేలా డిజైను చేసేము.

ర్యాలిఫాన్లు వివిధ రకములవి, టేబుల్, సీలింగ్-వాల్, పెడెస్టల్, ఎక్స్‌హాస్ట్, మిని మల్టి-పర్పస్ మరియు కారు ఫాన్లు లభిస్తున్నాయి.




పిల్లలకు అపాయములేని చట్రము

ఎంత పడి చేయి వేసినా పాపాయి చిన్న వేళ్లు కూడ దూరశక్యము కాని విధముగా దాని చట్రము నిర్మించబడినది.

ప్రేమ [?] వలె అది ఏళ్ల తరబడి ఉంటుంది

ర్యాలిఫాన్ అల్యూమినియమ్‌తో తయారు చేయబడినది. కనుక అది తేలికగా ఉంటుంది మరియు దానిని ఒక గదినుండి వేరొక గదిలోనికి తీసుకొని వెళ్లుట సులభము. అది దిట్టమైనది, ఏళ్ళతరబడి మన్నుతుంది.

అందుకనే దానికి పూర్తిగా 2 ఏళ్ల గ్యారంటీ యిస్తాము [?]. ఒక ర్యాలిఫాన్‌ను కొనుక్కొండి-జీవితమంతా సౌఖ్యముగా వుండండి.



చల్లని, మంచి గాలికి
ర్యాలిఫాన్

RL-3494A

డిస్ట్రిబ్యూటర్లు: జెల్‌డి ఎంటర్‌ప్రైజెస్, 141, దుర్గ భవన్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ఫోన్ నెం. 76516.

వదినా— నువ్వు మనస్ఫూర్తిగా ఒక అమృత భాండాన్ని అందించదలచావు. అందుకోని ఆ అమృతం ఆస్వాదించలేని అదృష్టహీనుణ్ని వదినా.. నన్ను క్షమించు వదినా— నేను పుట్టి పెరిగినాడ్ని.'

సూర్యం కళ్ళల్లో ఆవేశంతో నీరు కారసాగింది. ఓ క్షణం లత మాటాడలేదు.

వర్షం యిదివరలా జోరుగా కురవటంలేదు. మెల్లి మెల్లగా అక్కడక్కడ చినుకులు రాలుతున్నాయ్. ఆకాశం యింకా మేఘాల మయమైంది. సెలయేరు నడి తగ్గింది.

తిరిగి చూసేసరికి వరండాలో దీపం ఆర్పేసివుంది. చీకటి గాఢాంధకారమైంది. సూర్యం కుర్చీమీద కూలబడి రెండు చేతులతో ముఖం కప్పుకుని లోలోపల యేడ్చుకోసాగాడు.

* * *

వేకువఝామునే మెలకువ వచ్చింది. కానీ అలా చీకట్లోనే మంచంమీద పడుకునే ఆలోచించసాగాడు. ప్రక్క గదిలోనే గీత కూడ బహుశః తనలా ఆలోచిస్తూ కూర్చొని వుంటుంది. ఎత్తయిన పర్వత కనుమలను దాటి దక్కను పీఠభూమి. ఆ

నాలుగుమంచాలు

గుట్టల సమూహం మధ్యనించి పారే జీవనదులు. తూర్పున సముద్రపు టంచులలో బంగారం పండించే భూమి. అక్కడక్కడా చెదరిన తూరుపు కనుమల మధ్యలో తన వూరెక్కడ వుంది? ఆ వూరికి వెళ్ళే త్రోవ, ఆ త్రోవలో చెట్లు చేమలు, తోటలు, ఆ నదిమీద మూడు ఫర్లాంగుల వంతెన, యెండలో, వెన్నెల్లో తెల్లగా జిగ జిగాలుగా మెరిసే ఆ వంతెన దాటి, గట్టు మీదనించి వెయ్యి గజాలు నడిస్తే యేటి ఒడ్డునే తన యిల్లు. ఎక్కడివాడెక్కడకు వచ్చాడు? ఇక్కడ యీ అనుబంధాలు సంబంధాలేమిటి? తన గ్రామం తలుచుకోగనే ఒళ్ళు పులకరించింది. తన తండ్రి, తల్లి, చెల్లెళ్ళు, తమ్ముళ్ళు—వాళ్ళ అభిమానాలు, ఆ అభిమానం యిచ్చిన బాధ్యతలూ, ఆ బాధ్యతలు నిర్వర్తిస్తున్నానన్న తృప్తి—ఇవన్నీ చొచ్చుకుపోయి — ఈ బాధ్యతలను వీడలేక విశాలనే తృణీకరించినప్పుడు గీతను కాదనటం అంత కష్టం కాదనుకున్నాడు.

తన దొడ్లో తను పెంచగా పెరిగి అందమైన పూలను తొడిగిన మొక్క విశాల. ఎదుటివాళ్ళ దొడ్లో చూసిన చక్కని పూవు గీత. తనకు వచ్చినట్లు చదువు చెప్పి మొగ్గలు తొడిగే సమయంలోనే విశాల హృదయ స్పందనను వినగలిగే అదృష్టం కలిగింది తనకు. విశాల మీద వున్న అభిమానం గీత మీద యెందుకుంటుంది? ఆకారాలు వేరైనా యిద్దరిలో కొన్ని సామాన్య గుణాలున్నాయ్. అవే బహుశః గీత దగ్గరగా చేరగలిగేటట్లు చేసేవి.

ఇక, యీ వెలగటం ఆపువేసి తీరాలని భీష్మించుకున్నాడు. తను అణచుకోలేని కోర్కెలను చూపులద్వారా వ్యక్తపరిస్తే అర్థాలు చేసుకుని యెగిరివచ్చే సీతాకోకచిలుకలను ఆదరించేస్థితిలో లేడు. వాటిని పట్టుకునే ధైర్యం లేదు. వాటి బదులు తనే గొంగళి పురుగుగా మారిపోతున్నాడు. ఇలా తన గురించి యెన్నెన్నో అనుకున్నాడు, యెన్ని విధాలనో తలచుకున్నాడు.

బాగా తెల్లవారింది. లేచి పళ్ళు తోముకుని స్నానంచేసినా గదినించి బయటకు రాలేదు. ఎందుకో ముఖం బయటకు చూపించడానికి సిగ్గువేస్తోంది. సూర్యోదయమైనా చేత పుస్తకం పట్టుకుని గదిలోనే కూర్చున్నాడు. పేజీలు తిరగవేస్తూ చదువుతున్నా మెదడులోనికి యేదీ ప్రయాణం చెయ్యలేదు. ఇంతలో లత వచ్చి—

'ఈవేళ యేమిటి యింత బుద్ధిగా కూర్చున్నావ్? ఆకలి లేదా?'

సూర్యం లేచిపోయాడు.

'ఈవేళ మీ యిడ్లీ చేశాను. ఎలాగుందో చెప్పు.'


'యిడ్లీ ఆంధ్రులది కాదు అరవలది.'

'అయితే మీదేది?'

'మాది ఘాటు పెసరట్టు.'

'అదెలా చెయ్యటమో చెప్పు. నేను నేర్చుకున్నట్లుంటుంది. నీకు తృప్తిగా వుంటుంది.'

డైనింగు టేబిల్ మీద కూర్చున్నాడే గాని గీత వుందేమోనని నాలుగు దొంగచూపులు విసిరాడు. ఆమె వుదయమే వెళ్ళిపోయినట్లుంది. లత ముఖంలో యేవగింపు లేకపోవటం సూర్యం మనసు కాస్త కుదుటపడింది. ఆమె యెప్పటిలాగే తనతో చనువుగా మసలటం చూసి సంతోషించాడు. వాళ్ళు వెళ్ళిపోయేరోజు దగ్గరపడింది.



నాటుఁగా వెళ్ళి దక్షిణాది పట్టుచీర లేత నీలిరంగుది భాభీకోసం తీసుకున్నాడు. పిల్లలకు దాదర్‌లో రెడీమేడ్ దుస్తులు, ఆట వస్తువులు కొనుక్కొని వచ్చాడు.

'ఇవన్నీ యెందుకు? చాలా డబ్బు ఖర్చు పెట్టావే?' అంది. మెహతా కూడా నొచ్చుకున్నాడు.

'కొనే హక్కు లేదా వదినా ?' అంటే ఆమె సమాధానం చిన్న నవ్వుతో యిచ్చింది. ఒకపూట పిల్లలతోసహా మేటినీ సినిమాకు వెళ్ళారు. సినిమా అయ్యాక యింటికి పోదామంటే 'ఇంకేం యీ రాత్రికి వండుతావ్ వదినా? హోటల్లో తిని పోదాం' అన్నాడు. చౌపాటీలో ఒక గుజరాతీ హోటల్లో భోజనానికి ఐదురూపాయిలు చొప్పున తనే యిచ్చాడు.

ఇలా కొంతైనా ఖర్చుపెట్టినందుకు తృప్తిగా వుంది. తనకు యింకో ఆఫీసరు ఒక గది యివ్వటానికి ఒప్పుకున్నాడు. అదీ మెహతాయే కలిగజేసుకుని యేర్పాటు చేసాడు. ఆవిడ యింట్లో భోజనం పెట్టడానికి ఒప్పుకోలేదట! ఆమె యింటి పనులే చేసుకోలేకపోతోందట. లోపాయికారిగా సూర్యం విన్నదేమిటంటే 'డబ్బు పుచ్చుకొని తిండిపెట్టే సాంప్రదాయం కాదు మాది.' అని గుస గుసలు వాళ్ళు ఆడుకున్నారట. ఈ మాటలు మెహతా చెవుల్లోనికి వెళ్ళాయేమోనని సూర్యం భయపడ్డాడు. విధిలేక యీ కొత్త యింట్లో వుండటానికి ఒప్పుకున్నా యింకో యిల్లెక్కడో చూడాలన్న ఆతృత అప్పుడే కలిగింది. మెహతా యింట్లో డబ్బు యియ్యకుండా భోజనం చెయ్యమన్నా తను రెండుపూటలకంటే హెచ్చు తినలేదు! అయినా తను యిచ్చిన డబ్బుతో వాళ్ళేం గడించలేదే? సరిగా వాళ్ళు తీసుకున్న డబ్బుకంటే హెచ్చే తనకింద ఖర్చుపెట్టి వుంటారు. మెహతా తన స్వంత అన్నయ్యే అయివుంటే జీతం అంతా అతని చేతిలోనే పెట్టేసేవాడే!

వీళ్ళు వెళిపోయేముందు యిలాంటి వాదు రావటం సూర్యంకు కష్టం అనిపించింది. ఇంకే వాదు రానందుకు ఒక విధంగా సంతోషించాడు. ఒక కాలనీలో, ఒక సంఘంలో, ఒక కుటుంబంలో నివసించటం నేర్చుకోవాలి. సభ్యతను పాటించలేని మనుషులు సంఘంలో నివసించే హక్కును పోగొట్టుకుంటారు. ఒకరి నీతి యెదుటి వాళ్ళకు అవినీతి కావచ్చు; నీతి తమ సొత్తు అనుకుని యెదుటివాళ్ళను గాయపరచటం అమానుషం. మనిషి ఎదుటివాళ్ళ కష్టాలకు సానుభూతి చూపించటంలోనే తన నీతిని పరిరక్షించుకుంటాడు.

(ఇంకా ఉంది)

హీమోఫీలియా

— పి. రమేష్ నారాయణ.

సాధారణంగా ఏదయినా చర్మభాగం తెగితే రక్తం వస్తుందని మనందరకూ తెలిసిన విషయమే. ఇలా వచ్చే రక్తం కొద్ది క్షణాల్లోనే గాలికి ఆరి గడ్డ కట్టుతుంది. కానీ కొందరు వ్యక్తుల్లో ఈ రక్త ఘనీభవం జరుగదు. అంటే ప్రమాదవశాత్తు ఇలాంటి వారిలో రక్తం కారటము మొదలయితే అలాగే స్రవిస్తూ వుంటుందన్న మాట. ఈ లోపాన్నే 'హీమోఫీలియా' లేదా 'రక్త స్రావము' అంటారు. విచిత్రకరంగా జీవజాలంలో ఒక్క మానవునిలో మాత్రమే వ్యక్తమయ్యే ఈ అంశం బీజకణాల ద్వారా వంశపారంపర్యంగా వచ్చే వ్యాధని అనువంశిక పరిశోధనలు తేల్చాయి.

నిజానికీ వ్యాధి స్త్రీలలో అంతర్గతంగా వుండే ఇలహీనజన్యువు కారణంగా వస్తుంది. కాని పురుషుల నుండి సంయోగ సమయంలో ఈ లక్షణం కూతుళ్ళకు మాత్రమే వెడుతుంది. ఇలా మానవుల్లో ఈ లక్షణం తండ్రుల నుండి కూతుళ్ళకు, తల్లుల నుండి కొడుకులకు వ్యాపిస్తుంది. సాధారణంగా పురుషుల్లోనే పూర్తిగ అగుపడే హీమోఫీలియా వ్యాధి స్త్రీలనుండి రావటం 'ఒక విచిత్రకరమైన అంశం మరి.

శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం ప్రతి లక్షమంది జనాభాలోను కనీసం 13 మంది హీమోఫీలియా రోగులుంటారు. నేటికీ డెన్మార్కు జనాభాలోను, ఐరోపా రాజవంశాల్లోను ఈ వ్యాధి సర్వసాధారణమే ననవచ్చు. ఈ వ్యాధిపై ఆసక్తికరమయిన పరిశోధనలు జరిపిన వారిలో ప్రముఖుడు ప్రొఫెసర్ జె. బి. ఎస్. హాల్డేన్.

ఆయన పరిశీలనల ప్రకారం ఈ వ్యాధి గలవారిలో చాలమంది తమ లోపాన్ని వెల్లడించుకోవటానికి ఇష్టపడరని, కానీ సాధారణంగా యుద్ధంలో సైనికులుగ పని చేయటము, ఇటువంటి సత్యాలను నమ్మనివారు స్వయంగా తెలుసుకొంటారని తేలింది.

అంతేగాక హాల్డేన్ పరిశోధనల్లో వెల్లడయిన మరొక ఆసక్తికరమయిన ముఖ్యాంశము ఈ వ్యాధి బ్రిటిష్ రాజవంశీకుల్లో నేటికీ కొనసాగటం. విక్టోరియా మహారాణి తండ్రియగు డ్యూక్ ఆఫ్ కెంట్ అనబడే ఎడ్వర్డ్ ప్రభువు దీనికి కారణమట. అంతేగాక 1818 వ సంవత్సరంలో ఆయన పురుష బీజకోశంలో ఒక విపరీతక్రమంతో సంభవించిన ఆకస్మిక మార్పు ఫలితంగా ఈ వ్యాధికి సంబంధించిన జన్యువు ప్రత్యక్షమయిందని భావింపబడుతోంది. ఇంత ఖచ్చితంగా ఇలా చెప్పటానికి కారణం విక్టోరియా తండ్రికన్నా ముందున్న పూర్వీకు లెవరిలోనూ ఈ వ్యాధంటూ లేకపోవటమే.

కానీ ఇది ప్రపంచ చరిత్రలో తెలుసుకోలేని ప్రభావాన్ని చూపింది. అంతవరకెందుకు. ఇప్పటి ఎలిజబెత్ రాణి నుండి చార్లెస్ రాకుమారునకు ప్రస్తుతం ఈ వ్యాధి సంక్రమించిందని వైద్యశాస్త్రజ్ఞుల అనుమానం.

మొత్తంమీద 'హీమోఫీలియా' అన్నది పురుషజాతికి చెందిన ఒక భయంకరమయిన వ్యాధి. ఈ రోగులు యుద్ధ సైనికులుగ పూర్తిగ అనర్హులు. అంతేగాక నిత్యజీవితంలో ఏదయినా ప్రమాదం జరిగినా పన్ను పోగొట్టుకోవటానికి దంత వైద్యుని దగ్గరకెళ్ళినా రక్తం కారటం మొదలయితే తుదకు దీనివల్ల వ్యక్తి రక్తహీనతతో మరణించే స్థితి కలుగుతుంది.

జన్యుశాస్త్రంలో ప్రస్తుతం కొనసాగే పరిశోధనలు ఫలవంతమయితే 'జెనిటిక్ ఇంజనీరింగ్' ద్వారా ఇలాంటి భయంకర వ్యాధులను పూనం పోగొట్టుకునే శుభదినం త్వరలోనే సిద్ధిస్తుందని ఆశించవచ్చు.



రామాయణాన్ని మించి(గి)న పిడకలవేట

తెల్లపల్లి వెంకటలక్ష్మీనారాయణశర్మ

అదొక కాలేజి... జులై నెల మొదటి రోజులు. విద్యార్థులంతా అడ్మిషన్సు కోసం ప్రయత్నాల్జేస్తున్నారు. రఘు బి. యస్సీలో సీటుకోసం యీ కాలేజి కొచ్చాడు. రఘు నాన్నగారికీ మధ్య యీ వూరికి ట్రాన్స్‌ఫర్ గవటంతో రఘు యీ కాలేజీలో అడ్మిషన్‌కోసం రెండు రోజుల క్రితం మాత్రమే అప్లికేషనిచ్చాడు. సీట్లు లభించినవారి పేర్లు యివ్వాళ కడతారని చెప్పటంవల్ల రఘు కాలేజీ కొచ్చాడు.

ఆఫీసుకు ముందున్న వరండా అంతా విద్యార్థులతో కోలాహలంగా వున్నది. కిటికీలలోంచి లోపలవున్న గుమాస్తాలను జూస్తూ వారిని ప్రసన్నం జేసుకోవాలని వాళ్ళు కిటికీలవైపు జూసినప్పుడల్లా విద్యార్థులు నవ్వు ముఖాలతో వాళ్ళ వంక జూస్తున్నారు. ఏ విషయంలోనయినా కాలేజీ మొత్తాన్ని అదరగొట్టగలిగిన విద్యార్థులు యీ అడ్మిషన్ విషయంలో మాత్రం చాలా జాగ్రత్తగా మసలుకొంటారు. (ఈ తంతు అయిన తర్వాత వాళ్ళ శక్తి చూడాలి!) ఈ అవకాశాన్ని జారవిడుచుకోకుండా లోపలున్న గుమాస్తాలు తమ శక్తిని, తను విజ్ఞానాన్ని విద్యార్థులకు చూపించి 'ఔను' అనిపించుకుంటూ వుంటారు. అలాంటి గుమాస్తాయే రంగస్వామి. కిటికీ తలుపులు మెల్లగాదీసి క్యాష్‌బాక్సు బయటకు తీసి యెదురుగావున్న జూనియర్ గుమాస్తాతో—

'...ఇందిరాగాంధీగారు చేసినపని కరెక్టు. నిన్నొక్కళ్ళే చూస్తున్నా నిట్లా ఏనాట్లాగే వాణ్ణి...రష్యాతో ఒప్పందం మాటేమిటి? బంగ్లాదేశ్ వ్యవహారంలో యెంత బ్రహ్మాండంగా ప్రకటనల్జేస్తున్నారో మాశావా...' అన్నాడు రంగస్వామి.

'అది కాదన్లేదు...కాని మిగతా విష

యూల్నో...' అంటున్నాడవతలి గుమాస్తా.

'ఏం...మిగతా విషయాలకేమొచ్చింది... ఒక్క తప్పు చూపించు...' అని గుమాస్తాతో అని, విద్యార్థివేపు తిరిగి,

'రెండు రూపాయలివ్వు: చిల్లర లేదు' అని పది రూపాయల కాగితం తిరిగి యిచ్చేశాడు రంగస్వామి

విద్యార్థి పరిస్థితి యిరకాటంలో పడ్డది. చిల్లరకోసం యిప్పుడు బయటకు వెడితే మళ్ళీ వొచ్చి ఆ 'క్యూ' చివర నిలబడాలి. అందుకే

'చిల్లర లేదండి...' అని నెమ్మదిగా చెప్పాడు.

అవతలి గుమాస్తా రంగస్వామితో చెప్పటం సాగించాడు:

'ఒకటేమిటి...బోలు తప్పులు చూపిస్తాను' అంటూ,

రంగస్వామి పుస్తకంలో వ్రాయటం ఆపి—

'బోలెడా?! ... చూడండీ మనిషిని' అంటూ విద్యార్థివంక చూశాడు. విద్యార్థి అవకాశాన్ని వదలుకోదల్చుకోలేదు. అందుకే—

'ఎవరండీ తప్పులనేది?!' అని రంగస్వామి తరఫున వకాల్తా పుచ్చుకుని 'నీకేం తెలుసన్న'ట్లు అవతలి గుమాస్తావంక చూస్తూ నవ్వాడు విద్యార్థి. రంగస్వామి కూడా నవ్వుతూ విద్యార్థి చేతిలోని పది రూపాయల కాగితం తీసుకుని, ఎనిమిది రూపాయల చిల్లర తిరిగి యిచ్చాడు.

...రఘు నోటీసు బోర్డు వద్దకు వెళ్ళాడు ... ఎంతో ఆత్రుత, ఆదుర్దాలతో నోటీసుబోర్డువంక చూస్తున్నాడు. రఘుకు డెభ్భైయారు శాతం మార్కులొచ్చినయ్. మెడిసిన్‌కు అప్లయ్ చేద్దామనే ఆలోచన వచ్చినా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆ ప్రయత్నం విరమించాడు. ఇప్పుడీ కాలేజీలో బి యస్సీ క్లాసులో సీటు రాకపోతే తను మరో వూరువెళ్ళి చదవాలంటే ఆర్థికంగా కొన్ని తిప్పలు పడాలి... ఈ ఆలోచనలతో కంగారుగా నోటీసుబోర్డు వంక చూస్తున్నాడు రఘు...లిస్టు కనిపించింది... కానీ రఘుపేరు మాత్రం కనిపించలేదు.

రఘు అప్లికేషన్‌తోబాటు ఆ చివరి రోజున మరో అప్లికేషన్ వచ్చింది. అది సుబ్బారావు పెట్టిన అప్లికేషన్. సుబ్బారావు కొన్ని ఆటల్లోనూ, ఎన్. సి. సి. కేంపుల్లోనూ చాలా హడావిడిగా తిరుగుతూ వుంటాడు. అతగాడి చుట్టూ యెప్పుడూ పెద్ద 'గ్యాంగ్' వుంటుంది.

ఒక సంవత్సరం సెప్టెంబరు పరీక్షల్లో ఆ కాలేజీకి పైవూరి నుంచొచ్చిన ఒక ప్రయివేటు కేండిడేటు పుస్తకం తీసి కాపీ కొట్టటం మొదలుపెట్టాడు. చీఫ్ సూపర్‌వైజర్ కాపీ పట్టుకుని యింకేమీ చెయ్యకుండా బయటకు మాత్రం వెళ్ళిపొమ్మన్నాడు' అందుకా విద్యార్థి చీఫ్ సూపర్‌వైజర్‌గా వున్న ప్రిన్సిపాల్‌గారి వైపు కత్తి చూపిస్తూ—

'బయటికి కొస్తావుగా' అంటూ బయట కొచ్చి గేటుదగ్గర కాపలా వేశాడు. అప్పుడు ప్రిన్సిపాల్‌గారు గజేంద్రుడిలా వృత్తినే మొరపెట్టుకోకుండా ఒక మనిషిని సుబ్బారావు కోసం పంపాడు. సుబ్బారావు విష్ణుమూర్తిలా చేతులూగించుకుంటూ కాకుండా పది పదిహేనుమందిని సైకిళ్ళ మీద వెంటేసుకుని కాలేజీ కొచ్చాడు.

పరీక్షల కొచ్చిన ఆ ప్రయివేటు కాండిడేటు చొక్కాపట్టుకుని—

'ఏం?...యీ వూరి నుంచి ప్రాణాల్తో బయటపడాలని లేదా... మా మాస్టార్ని భయపెట్టటానికి నువ్వెవడవురా (ఆ పని మేం చెయ్యాలి గాని!!)' అంటూ నాలుగు వడ్డించాడు.

అలాంటి ఆపద్బాంధవుడు సుబ్బారావు ప్రిన్సిపాల్ దగ్గరికివెళ్ళి 'బి. యస్సీలో చేరదామనుకుంటున్నానండి' అన్నాడు.

'అదెందుకోయ్ సుబ్రావ్? ప్రాక్టికల్సు అవీ చాలా జాగ్రత్తగా వుండాలి మొదట్నుంచీ; అది నీకు సరిపడదు ... ఆర్ట్సు తీసుకోరాదూ?' అన్నారు ప్రిన్సిపాల్‌గారు.

'ఏదోలెండి ... మా అన్నయ్య తీసుకోమన్నాడు ... అందుకని బి.యస్సీలోనే చేర్తాను' అన్నాడు.

ప్రిన్సిపాల్‌గారి అసలు బాధేమిటంటే— సుబ్బారావు ప్రీయూనివర్సిటీ క్లాసు 'అత్తెసరు' మార్కుల్తో పేసయ్యాడు. అతగాడికంత కంటే యెక్కువెలా వస్తయ్?! పరీక్షల ముందు అందరూ లెక్చరర్ల్ని ముఖ్యమైన ప్రశ్నల గురించి అడుగుతుంటే సుబ్బారావు 'మాస్టారూ! మోడరేషన్ బోర్డనేదొకటుందిట... దాని విధులేమిటి?' అని అడిగేవాడు. అవన్నీ తెలుసుకుని 'అయితే ముప్ఫై మార్కులు తెచ్చుకుంటే చాలుగదా' అనేవాడు.

ప్రిన్సిపాల్‌గారికి రఘుకూ, సుబ్బారావుకూ యిద్దరికీ సీట్లు యివ్వటం కుదర్లేదు. ఈ కాలేజీలో లేబొరేటరీ సౌకర్యాలు లేవని బి. యస్సీలో సీట్లు పెంచేందుకు యూనివర్సిటీవారు రెండేళ్ళ నుంచి కాలేజీ పోరుతున్నా వొప్పుకోవటం లేదు. వాటన్నిటి ఫలితం — ముప్ఫై అయిదు మార్కులొచ్చిన సుబ్బారావుకి సీటొచ్చింది; డెబ్భై ఆరు మార్కులొచ్చిన రఘుకు దొరకలేదు. కాలేజీలో ఆటల శ్రేయస్సు దృష్ట్యా సుబ్బారావుకు సీటు యిచ్చి తీరాలి అని ప్రిన్సిపాల్‌గారు సుబ్బారావు అప్లికేషన్ మీద వ్రాశారు.

* * *

రాజారావ్ పదిన్నరకు ఆఫీసు కొచ్చాడు. రాజారావెప్పుడాఫీసు కొచ్చినా, అసలు రాకపోయినా కూడా ఫరవాలేదు. 'అతనికేం! బంగారుపిచ్చుక!!' అని అనుకుంటారు ఆఫీసులో అందరూ. అతగాడి ఆఫీసులో చేసేది చిన్న వుద్యోగమే. అయినా ఆఫీసుకంతకూ హెడ్ అయిన పై ఆఫీసరు కూడా లేని కారు రాజారావ్‌కుంది. తాతలూ, తండ్రులూ కొన్ని మెట్లు కడితే పై మెట్లు కట్టుకోవటం చాలా సులభం. రాజారావుకిలాంటి మెట్లు పరపతి రూపంలోనూ, కారు రూపంలోనూ కట్టించి యిచ్చారు అతని వాళ్ళు. పరపతి తండ్రి నుంచయితే కారు మామగార్నగ్గర్నుంచొచ్చింది.

'సంజేసే వుద్యోగానికి కార్లో రావటానికి నామర్దాగా వుంది. పైపోస్టివ్వండి; లేకపోతే రిజైన్ జేసి పోదామనుకుంటున్నాను' అన్నాడు రాజారావొకసారి పై ఆఫీసర్ని కార్లో యెక్కడికో తీసుకువెడుతూ.

ఆ సంవత్సరం వచ్చిన వేకెన్సీలో రాజారావ్‌ని తప్పకుండా ప్రమోట్ చెయ్యాలని ఆఫీసరుగారు రికమెండ్ చేశాడు. 'హి యీజ్ యిన్ డిస్పెన్సబుల్' అని కూడా వ్రాశాడు. ఆఫీసరు వ్రాసిన దాంట్లో అబద్ధమేం లేదు. రాజారావు తప్పని సరిగా కావాలి. కానీ యెవరికి? ఆఫీసుకా? ఆఫీసరుకా?! రాజారావు ద్వారా లభించే విదేశీ పానీయాలకూ, అమ్మాయి

బాస్ ఆఫీసరు బాగా అలసిపోయి పడ్డాడు. అందుకనే డిపార్టుమెంటు వాళ్ళన్ని నిద్రలో లేపి అడిగినా తప్పు చెప్పని, దప్తరాల్లో వేయి తిరిగినవాడని ప్రసిద్ధి కెక్కిన రంగారావు యింకా అట్లాగే వున్నా, రాజారావు తనకొక్కడికే కేటాయించబడిన ఒక గదిలో కూర్చుని 'బజ్జరు' నొక్కుతూ వున్నాడిప్పుడు. అది నొక్కుతూ 'కారున్నందుకు యిప్పుడొచ్చింది అందం' అని అనుకుంటూ వుంటాడు.

* *

కైలాసనాథరావుగారికి రాజకీయాలంటే యిష్టంలేదు. ఆయన యూనివర్సిటీలో లెక్చర్లు చేస్తున్న రోజుల నుంచీ విద్యుత్ సరఫరా విషయంలో యీ దేశంలో నూతన శకారంభం కావించాలని కలలుకంటూ వుండేవాడు. రాజాశ్రయం లేకపోతే యే విద్య అయినా రాణించదనే విషయం గ్రహించి, కొందరు మంత్రులను కలుసుకున్నారు గాని అనివార్య కారణాలవల్ల యీ కార్యక్రమం యిరవై యేళ్ళనుంచీ వాయిదాపడుతూనే వచ్చింది. చివరకు తనే ఎలక్షన్లలో నిలబడి అసెంబ్లీ సభ్యునిగా యెన్నికయ్యారు. వీరి ప్రయత్నాలకు సుముఖంగా వున్న ముఖ్యమంత్రి ఒకానొక అవకాశాన్ని పురస్కరించుకుని మంత్రి మండలిని విస్తీర్ణం చేస్తూ కైలాసనాథరావుగారి అభిమాన విషయమయిన విద్యుత్ సరఫరా శాఖను వారికే అప్పగించారు.

కైలాసనాథరావుగారు నిద్రాహారాలు మాని ఆరు నెలలు వివిధశాఖలలోని యింజనీర్లతో సంప్రదించి రాష్ట్రానికంతటికీ మేలు కలిగించే ఒక బృహత్పథకాన్ని రూపొందించారు. ఆయనతో కలిసి పనిజేసిన యింజనీర్లందరూ 'యిన్నాళ్ళకు మన లాంగ్వేజి అర్థంజేసుకునే వ్యక్తి దొరికాడు గదా' అని సంతోషించారు. 'బ్లూ ప్రింటు' సిద్ధమవుతున్న రోజుల్లో ఒకరోజున హఠాత్తుగా కైలాసనాథరావుగారికి పైవారినుంచి ట్రంక్ కాల్ వచ్చింది. పార్టీలోని ఒక వ్యక్తి కైలాసనాథరావుగారి శాఖమీద మోజు పడుతున్నాడుట. అతగాడికి బోలెడు ముఠా వుందిట.

'కావాల్సింది మంత్రిపదవి కదా ... మరో శాఖ యిస్తాన'న్నా యీ బలవంతుడు

రావాలయకొన్ని ...

ఒప్పుకోలేదు. అందుక్కారణం లేకపోలేదు. కైలాసనాథరావు తన పథకానికి 'బ్లూ ప్రింటు' తయారు జేస్తున్నప్పుడు నోరు మెదపకుండా, అన్నిటికీ తలూపుతూ పార్టీలు జరిపించేటప్పుడు మాత్రం యెంతో వుత్సాహం చూపించిన అయిదారుగురు సీనియర్ ఇంజనీర్లు యీ బలవంతుడైన వ్యక్తికి దగ్గిరవాళ్ళు. వీరి క్షేమందృష్ట్యా యితగాడు తనకు కైలాసనాథరావు శాఖ మాత్రమే కావాలని మొరాయించాడు.

రాజధాని నగరంలోని పెద్ద కైలాసనాథరావుతో—'నీకు మరో శాఖ యిస్తాను... పార్టీ క్షేమందృష్ట్యా యీ మార్పుకు నువ్వన్నా ఒప్పుకోవాలి' అన్నాడు. కైలాసనాథరావు తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేశాడు.

* *

రాజారావుకూ, నారాయణరెడ్డికీ చిన్నప్పటినుంచీ నాటకాలంటే యిష్టం. కళాసేవ చెయ్యాలనే ఆవేశం, తపన వాళ్ళకెప్పుడూ వున్నయ్. వీరిద్దరిదృష్టి యీ మధ్యనే సినిమారంగంపై బడింది. మంచి కథ తీసుకుని నటీనటుల నటనాశక్తికి పరీక్షపెట్టే పాత్రలను సృష్టించి సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టారు మిత్రులిద్దరూ. అడుగుపెట్టిన మర్రోజున నారాయణరెడ్డికో ఆలోచన వచ్చింది. 'ఏ పరిశ్రమలోనయినా దరఖాస్తులు పెట్టుకోందే యెన్నికజేయటం జరగదు కదా? మరి యీ సినిమా పరిశ్రమలో మాత్రం నటీనటులను దరఖాస్తులద్వారా గాక మరో విధంగా యెందుకు యెన్నుకోవాలి?' అని ప్రశ్నించుకుని దినపత్రికలలో ఒక ప్రకటన జేశాడు. ఆ ప్రకటన సారాంశం యిది:

'ఒక సరిక్రొత్త చిత్ర నిర్మాణంలోవున్న నిర్మాతలు నటనానుభవమే గాకుండా నటనా సామర్థ్యం కూడా వున్న నటీనటుల వద్దనుంచి దరఖాస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం పరిశ్రమలోవున్న నటీనటులే గాక క్రొత్తవారు కూడా తమ దరఖాస్తులు పంపుకోవచ్చును.'

దరఖాస్తులన్నీ క్రొత్తవారి వద్దనుంచే వచ్చాయ్. సినిమా ప్రపంచంలో పాతవారైన వారూ, పాతుకుపోయినవారూ — వీరెవ్వరూ అప్లయ్ చేయలేదు. కాని ఒకరోజున ఒకతను నారాయణరెడ్డి ఆఫీసుకొచ్చాడు. ఇతగాడు రెండేళ్ళ క్రితమే సినిమాల్లో చేరి, 'వర్ధమాన హీరో' అని పత్రికలచేత ప్రశంసింపబడుతున్నాడు. అతగాడొచ్చి నారాయణరెడ్డితో అన్నాడు:

'మీ చిత్రంలో నా నటనా సామర్థ్యాన్ని పరీక్షించే పాత్ర వుంటే తప్పకుండా నాకివ్వండి. అలాంటివి దొరకుతయ్యని యీ పరిశ్రమకొచ్చాను. ఇంతవరకూ దొరకలేదు. ఇక ముందు దొరుకుతయ్యన్న నమ్మకం కూడా పోతోంది. నేను దరఖాస్తు పెట్టుకోలేదు; అలా పెట్టుకున్నానని తెలిస్తే యీ పరిశ్రమలో నాకు పుట్టగతులుండవ్' అని.

ఇతగాడు ఒక వారంరోజులు అందులోని నాయకుని పాత్రను నటించి చూపించాడు. రాజారావుకూ, నారాయణరెడ్డికీ యితగాడి నటన నచ్చింది. ఎంతో సహజంగా నటిస్తున్నాడు. మర్రోజున డిస్ట్రిబ్యూటర్‌ను కలుసుకున్నారు. ఇద్దరూ రెండు లక్షలు తెచ్చారని తెలుసుకున్న డిస్ట్రిబ్యూటర్—

'హీరోగా యెవర్ని పెట్టుకుందాం?' అన్నాడు.

నిర్మాతలు తమ అభిప్రాయం చెప్పారు. డిస్ట్రిబ్యూటర్ వీళ్ళకేం సమాధానం యివ్వకుండా వీళ్ళని నెలరోజులు హోటల్లో వుంచాడు. తర్వాత—

'హీరో వేషానికి మన పెద్దాయనొప్పుకున్నారు. కథ పట్టుకెళ్ళి ఆయనకు వినిపిద్దాం. పిక్చరుకు కనకవర్షమే!' అన్నాడు డిస్ట్రిబ్యూటరు పొట్ట యెగరవేసి నవ్వుతూ.

'కనకవర్షం వొద్దు; యేసీవొద్దు. ప్రయోజనాత్మక చిత్రం తీద్దామనే ప్రయోగంలోవున్నాం... మళయాళీ పిక్చర్లు బాగా తీస్తున్నారు. కన్నడంలో కూడా యేడాదికో రెండో మూడో మంచివొస్తున్నాయ్ యీ మధ్య... అందుకని యీ తమిళ...' అంటున్న నారాయణరెడ్డి కడ్డొచ్చి—

'ఆ... ఆయనకూడా ఆ వుద్దేశ్యంలోనే వున్నారు... పైగా ఆయనకున్న పాపులారిటీ గ్లామర్ యెవరికున్నయ్? ఆయన మన చిత్రంలో వేస్తున్నందుకు మనం యెగిరి గంతెయ్యాలి... యెగరండి... అలా యెగర్లేదని తెలిస్తే ఆయన పిక్చర్లో వెయ్యనంటాడు' అని ఆర్తి విన్యాసంలో యెగిరి ఆ పటు



సెలవు సమయాన్ని స్వేచ్ఛగా
గడపటానికి క్రొత్త మార్గం

రామాయణాన్ని ...

డికి కథ అప్పగించారు.

షూటింగ్ మొదలయ్యాక సెట్సుమీద అర్ధనగ్నంగా కనిపించిన అమ్మాయిలు, స్విమ్మింగ్‌పూల్‌లో యీతలు, స్టంటులూ, నైట్‌పాంటు నడకలూ చూసిన నారాయణ రెడ్డి—

'ఇవన్నీ యేమిటి?' ఇవన్నీ మన కథలో లేవే' అన్నాడు.

'బాబూ! మీ డబ్బుకంటే నేనెక్కువ పెట్టాను. డబ్బులు చే(కో)సుకోవటం యెట్లానో నాకు తెలుసు. హీరోగారు నాతో బాగా సహకరిస్తున్నారు. మీరూరుకోండి' అని నోరుమూశాడు.

పిక్చరు కనకవర్షం కురిపించింది. నూరు రోజులపండగ చేసుకున్నది గనక బ్రహ్మాండమైన సినిమా అన్నారు. 'చిత్రపరిశ్రమలో అపూర్వసృష్టి' అని అన్నాయి పత్రికలు. ఆర్థిక విజయం కళాసృష్టికి మారుపేరయి కూర్చుంది. నూరురోజుల పండుగ సందర్భంలో—

'ఈ నిర్మాతలు ముందు ముందు గూడా యిలాంటి ప్రయోజనాత్మక చిత్రాలే తీస్తారని ఆశిస్తున్నాను' అన్నారు ఆనాటిసభకు విచ్చేసిన మంత్రిగారు. నటీనటులు, డిస్ట్రిబ్యూటర్ 'యిది ప్రయోజనాత్మక చిత్రం' అని నొక్కివక్కాణించారు. మిగిలిన వక్తలందరూ అట్లాగే మాట్లాడారు.

రాజారావు, నారాయణరెడ్డి. 'ప్రయోజనాత్మక చిత్రం అంటే యిలాంటిదే కాబోల్సను'కున్నారు.

'ఇలాంటి సినిమాలే తీస్తా'మని హామీ యిచ్చారు. ఆ హామీని నెరవేర్చాలనే ప్రయత్నంలోనే వున్నారిప్పుడు మళ్లీ. 'వర్ధమాన నటుడు' ఒక నాటకం తీసుకుని ప్రదర్శిస్తూ కళాతృష్ణ తీర్చుకుంటున్నాడు.

* * *

అదొక ప్రయివేటుకంపెని. రామానుజరావు సరాసరి మేనేజింగ్ డైరెక్టరుగారి రూములో కెళ్లాడు. అప్పుడే తిరుపతినుంచి పోస్టులోవచ్చిన ప్రసాదం తీసి డైరెక్టరుగారి చేతిలో పెట్టాడు రామానుజరావు. డైరెక్టరు ప్రసాదం కళ్ళకద్దుకుని నోట్లో వేసుకుని—

'ఆఁ. ఫలానా పీఠాధిపతిగారు యెప్పుడు వొస్తున్నారో తెలుసుకున్నావా? ఈసారి వారి పీఠం మా యింట్లో దిగాలి. నీవు మా వయ్యస్వాములవారి శిష్యుడేకదా...ఆయనకివ్వాళే వుత్తరం వ్రాయి...' అన్నాడు.

'ఇంతవరకూ ఆగటమే? భలేవారే... ఎప్పుడో నే వుత్తరం వ్రాశాను... మరి సింహాచలం బయల్దేర్దామా' అంటూ లేచాడు రామానుజరావు.

'ఆహాఁ...యీ వక్క సంతకం పెట్టేసి...' అని లేచి నిలబడి ఒక సంతకం పారేసి బయటకు బయల్దేరాడు మేనేజింగ్ డైరెక్టరు.

గవర్నమెంటుకు పంపాల్సిన లెక్కలు, యినకంటాక్సు సంగతులు జాగ్రత్తగా చూసుకుంటూ, సప్లయ్యర్లు వ్యవహారాలు క్షుణ్ణంగా అర్థంజేసుకుంటున్న ఛార్టర్డ్ ఎకౌంటెంట్ శివాజీరావుగా కుండా, రామానుజరావు మరునటినెలలో మదురై బ్రాంచికి మేనేజరుగా వెడుతుంటే ఆఫీసులోని అందరూ మొదట ఆశ్చర్యపడినా తర్వాత—

'అవున్లే మరి!!' అనుకున్నారు.

* * *

వైస్‌ఛాన్సిలర్ గదిని విద్యార్థులు చుట్టుముట్టారు. ఇప్పటికి అయిదుగంటల్నుంచీ ఆయనను బయటకు రానివ్వలేదు. ఆయనకూడా వీళ్లని లోపలకు రానివ్వకుండా తలుపు గడియ పెట్టుకుని కూర్చున్నాడు.

విద్యార్థులు రెండు కొబ్బరికాయలు దగ్గర పెట్టుకుని కూర్చున్నారు. వైస్‌ఛాన్సిలర్‌గారి తలమీద వాటిని శ(భ)క్తితో కొట్టాలనే వుద్దేశ్యంలో వున్నారు. ఇంతకూ వైస్‌ఛాన్సిలర్‌గారు చేసిన అపచారం యిది: ఆ క్రిందటిరోజున విద్యార్థులందరో పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుని యూనివర్సిటీ వారి చిన్నకారుని కూడా యివ్వమన్నారు. 'యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్' నుంచి కొందరు వస్తున్నారు గనుక చిన్నకారు వారికి కావాలని, యూనివర్సిటీ బస్సుమాత్రం యిచ్చి పంపారు వైస్‌ఛాన్సిలర్. కాని విద్యార్థులు పిక్నిక్‌నుంచి తిరిగి వచ్చిన తర్వాత కారు 'గెస్ట్‌హవుస్' దాటి బయటకు రాలేదని, 'గెస్టుహవుస్'లోకి యే అతిథీ రాలేదని తెల్సుకున్నారు. ఈ రెండు విషయాలూ నిజమే. అనివార్య కారణాలవల్ల ఢిల్లీనుంచి

రావలసినవారు తమ ప్రోగ్రాంను చివరి క్షణంలో రద్దు చేసుకొనడమే అందు క్కారణం.

'మనకు కారు యివ్వటానికి యిష్టం లేకనే యీపని చేశాడు వైస్‌ఛాన్సిలర్' అని తీర్మానించుకున్నారు విద్యార్థులు. ఈ కారణంతోనే సమ్మెచేస్తే బాగుండదని, మరో నాలుగు కారణాలు చేర్చి సమ్మె ప్రారంభించారు విద్యార్థులు.

వైస్‌ఛాన్సిలర్‌గారు తన గదిలోనుంచి అనంతమూర్తితో మాట్లాడారు. అనంతమూర్తి ఆ యూనివర్సిటీలోని ఒక డిపార్టుమెంటులో రీడర్‌గా పనిచేస్తున్నాడు. అనంతమూర్తికి విద్యార్థులలో పలుకుబడి యెక్కువ. విద్యార్థులలో పలుకుబడి సంపాదించటం రెండువిధాల జరుగుతూ వుంటుంది. చదువు బాగా చెప్పే ప్రొఫెసర్లంటే విద్యార్థులకు గౌరవం యెక్కువ. కానీ యిలా గౌరవం చూపించేవారు యాభై శాతం వరకూ మాత్రమే వుంటారేమో. విద్యార్థు లందరి 'ప్రాపకం' సంపాదించాలంటే 'ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్'లో పాల్గొంటూ వుండాలి. ఈ రెండో కోవకు చెందినవాడు అనంతమూర్తి. ఆమధ్యతగాడేదో వుద్యోగానికి అప్లయ్‌జేసూ 'ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్' అన్నచోట 'టీచింగ్' అని వ్రాశాడుట.

విద్యార్థు లేదన్నా అలజడి మొదలెడితే, అనంతమూర్తి—

'ఊఁ...కానివ్వండి. ఇవ్వాళ రెండు హోటళ్ళన్నా పగలగొట్టకుండా తిరిగి రాకండి' అనేవాడు. దాంతో విద్యార్థులు అనంతమూర్తిని భుజాలమీద కెక్కించుకుని మోసేవారు. విద్యార్థులకు దగ్గరగా రావాలనే ప్రయత్నంలో అనంతమూర్తి వుపయోగించే మరోదారికూడా వుంది విద్యార్థులు తనగది కొచ్చినప్పుడు—

'ఫలానా ప్రొఫెసరెట్లా చెవుతాడోయ్? ...వాడిసంగతి నాకు తెలుసోయ్; లాజీఫెలో ...క్లాసులోంచి మోసి పారెయ్యండి...వొదిలి పోతుంది' అని విద్యార్థులకి సిగరెట్లిచ్చి తనూ కాలుస్తూ రూము యెగిరిపోయేలా నవ్వుతాడు అనంతమూర్తి.

వీటన్నిటిద్వారా అనంతమూర్తి విద్యార్థులకు 'రింగులీడర' య్యాడు. యూనివర్సిటీలో యే 'ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీ' జరిగినా మోటారుసైకిలు, దాని మీద అనంతమూర్తి ప్రత్యక్షంగాక తప్పదు. అలాంటి సమయాల్లో మోటారుసైకిలు వెనకాల విద్యార్థులను యెక్కించుకుని తిరుగుతూ వుంటాడు.

వైస్‌ఛాన్సిలర్‌గారి మొరవిని మోటార్ సైకిల్‌మీదొచ్చాడు అనంతమూర్తి. వచ్చి సిగరెట్టు వెలిగించి, సిగరెట్టుపెట్టె ఒక విద్యార్థి చేతిలోబెట్టి—

'ఏమిటి విశేషం?' అన్నాడు. అంతా విని,


'ఈ కొబ్బరికాయలేం సరిపోతయ్ ?! పి. టి. ఐ. ఆఫీసుకు వెళ్లి రెండు యినప గుళ్ళు తీసుకురాక పొయ్యారు!! ఈ దెబ్బతో యూనివర్సిటీకి ముసిలాడిపీడ వొదిలిపోయేది' అని ఫెళ్ళున నవ్వాడు అనంతమూర్తి. విద్యార్థులందరూ పకపక నవ్వి 'హోయ్' అంటూ అరిచారు. గదిలోంచి ఈ అరుపులు విన్న వైస్‌ఛాన్సిలర్‌గారి గుండెల్లో రైళ్ళు పరుగెత్తినయ్.

నాలుగ్గైదు సిగరెట్లు కాల్చాక కాస్సేపవీ యివీ మాట్లాడి, కారు యివ్వకపోవటానికి కారణం వైస్‌ఛాన్సిలర్ కాదనీ, అందు క్కారణం నలుగురు ప్రొఫెసర్లనీ చెప్పి వాళ్ళపేర్లు కూడా చెప్పాడు అనంతమూర్తి. ఈ నలుగురూ రిసర్చి బాగా చేస్తారనీ, చదువు బాగా చెపుతారనీ వీళ్ళంటే అనంతమూర్తికి కోపం. తనకి లేని శక్తులను యితర్లలో చూస్తే మనిషికి వాళ్ళమీద అసూయ కలుగుతుంది; అసూయ క్రమక్రమంగా ద్వేషంగా మారుతుంది. అనంతమూర్తికి ఆ ప్రొఫెసర్లంటే కోపానికి కారణం యిదే.

విద్యార్థులకి నిధంగా మరో శత్రువును చూపించి వైస్‌ఛాన్సిలర్‌ను కారులో యింటి వద్ద దింపి వచ్చాడు.

...కొన్నాళ్ళ తర్వాత అనంతమూర్తి డిపార్టుమెంటులో ప్రొఫెసర్‌పోస్టుకు అడ్వర్టయిజ్‌మెంటొచ్చింది. అనంతమూర్తి ఒకసారి వైస్‌ఛాన్సిలర్‌ను కలిసినప్పుడు అతగాడున్నాడు—

'అనంతమూర్తీ' ఇంటర్వ్యూ తేదీ వచ్చేలోగా రెండుమూడు పేపర్లు ఇండియాలోని ఒక మోస్తరు జర్నల్‌లోనయినా పబ్లిష్‌చెయ్యి...నీకు పేపర్లేవీ లేవు. మరి డాక్టర్ రామశర్మ కూడా అప్లయ్ జేశాడు (రామశర్మ కూడా అనంతమూర్తి పని చేసే డిపార్టుమెంటులోనే రీడర్‌గా వుంటున్నాడు) అతగాడిప్పటికి చాలా పేపర్లు ఇండియన్ జర్నల్సులోనూ, ఫారిన్ జర్నల్సులో కూడా పబ్లిష్ చేశాడు. అతగాడి దగ్గర అయిదారుగురు పిహెచ్. డి డిగ్రీలు కూడా తెచ్చుకున్నారు ... నువ్వు కనీసం పేపర్లన్నా పబ్లిష్ చెయ్యకపోతే



చెప్పా" అని.

'నాకు తీరికెక్కడిదండీ? ... యూనివర్సిటీలో ప్రతి ఫంక్షనూ నా చేతి మీదుగా జరగాల్సిందేగదా!...ఇంకా రిసర్చెక్కడ గైడ్ చెయ్యను? ఆ పబ్లికేషన్ బాధలు కూడా నేను పడలేను. అంతగా పేపరు కావాలంటే ఒక 'రెవ్యూ ఆర్టికల్' మా డిపార్ట్‌మెంటునుంచొస్తే స్టూడెంట్స్ మేగజైన్‌లో వేయిస్తాను. ఇలాంటువసరం వొస్తుందనే రెండేళ్ళనాడీ మేగజైనుని చాలా కష్టపడి మొదలుపెట్టించా...దీన్ని మించి పబ్లికేషన్ అని నన్ను చంపకండి. మీరు మన యూనివర్సిటీలోనే ఒక ప్రెస్ పెట్టించండి. అప్పుడు పేపర్లెందుకు? పుస్తకాలే పబ్లిష్ చేస్తాను; యిప్పటికే చాలా పుస్తకాల్లోంచి యేరి రాసిన 'రీడింగ్ మెటీరియల్' వుంది. దాంతో పది పుస్తకాలు ప్రింటు చేసుకోవచ్చు.....వీటి సంగతెందుగ్గానీ...అన్నట్టు ... స్టూడెంట్సులో యిప్పుడు అలజడి చాలా యెక్కువగా వున్నట్టు వార్తలొస్తున్నయ్. ఏ క్షణాన్నైనా వాళ్ళు సమ్మె మొదలుపెట్టొచ్చు; నేనా విషయాలు చూసుకోవద్దూ?' అన్నాడు అనంతమూర్తి.

ఈ చివరి మాటలు విన్న వైస్‌ఛాన్సలర్ పేపర్ పబ్లికేషన్ సంగతి మళ్ళీ అనంతమూర్తిని అడగలేదు; అప్పుడేగాదు...ఇంటర్వ్యూలో కూడా అడగలేదు.

అనంతమూర్తి ప్రొఫెసరైన నాలుగు నెలలకు రీడర్‌గానే వున్న డాక్టర్ రామశర్మ రిజైన్‌చేసి అమెరికా వెళ్ళి అక్కడొక యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా చేరాడు.

* * *

దేశంలోని అన్ని శాఖల్లోనూ 'స్టాండర్డ్సు' పడిపోయినవనే విషయం అందరూ అనుకుంటున్నదే. పేపర్లలో వ్రాస్తున్నారు; వుపన్యాసాలిస్తున్నారు. అసలింతకూ దీని క్కారణం యేమిటి ?

గాత్ర సంగీతానికి ప్రక్క వాయిద్యాలు అందాన్ని తెస్తాయి. ప్రక్క వాయిద్యాలు గాత్రాన్ని మింగివేసి తామే మ్రోగుతుంటే కచేరి రసాభాసవ్వక తప్పదు.

సుబ్బారావు 'ఆటల కమిటీ'కి ఛైర్మన్ అవ్వదగినవాడు; వప్పుకోవాల్సిందే. కాని చదువుకోని సుబ్బారావువల్ల మరో వ్యక్తికి చదువుకునే అవకాశం యెందుకు పోవాలి ?

రామాయణాన్ని...

ఆశ్రిత పక్షపాతాలూ, లంచాలూ...వీటి సంగతొదిలివేసినా, అసలు యెన్నుకునే పద్ధతిలోనే యెక్కడో లోపం వుంది. 'ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్', 'హాబీలు' మొదలైనవి తగు మాత్రంగా వుంటే న్యాయం అని అనుకుని ప్రవేశపెడితే అవే ముఖ్యార్హతలుగా పరిగణించబడుతున్నయ్. తోక శరీరాన్నే విదిలించికొడుతోంది. తలాతోక తెలీకుండా తయారవుతున్నయ్ వ్యవహారాలు.

అనంతమూర్తికి హాయిగా హాస్టలు వార్డెనుపదవి కట్టపెట్టండి. ఎవడన్నా ఫిర్యాదుచేసే చెప్పుచ్చుకుని కొట్టండి. అతగాడాపదవిలోవుంటూ, విద్యార్థులకు అతిసన్నిహితంగా వుంటూ, వాళ్ళమధ్యన వుంటూ, వాళ్ళతో తింటూ తిరుగుతూ, వాళ్ళని, వాళ్ళద్వారానూ తింటూ వార్డెను పదవికి చాలా న్యాయం చెకూరుస్తాడు. (కా) వార్డెన్నవ్వతగ్గవాడు గనక ప్రొఫెసరవ్వ దగ్గవాడని నిర్ణయిస్తే అన్యాయంకాదూ? న్యాయవాదిగా ప్రసిద్ధికెక్కాడని చీఫ్ సర్జన్‌గా వెయ్యొచ్చునా?

మనుష్యులకు విలువకట్టే విధానాల్లో కల్తీ జరిగిపోయింది. ఈకల్తీవల్ల యిలాంటి మనుష్యులు పైకివస్తున్నారో, లేక యిలాంటి మనుష్యులవల్ల యీ కల్తీ విధానాలు అమలులోకి వస్తున్నయ్యో తేల్చటం కష్టం. ఇదొక విషవలయం. ఇదిలా తిరుగుతూనే వుంటుంది.

స్వతహాగావున్న విలువకంటె కృత్రిమంగా ఆపాదించుకున్న విలువ యెక్కువైపోయి స్వతహాగా యెక్కువ విలువచేసే వ్యక్తులు రంగంనుంచి నిష్క్రమిస్తున్నారు. ఎన్నాళ్ళు సాగుతుందీ 'గ్రేషామ్ సిద్ధాంతం'?...ఏమో మరి!

'పాపులారిటీ'ని 'ఎఫిషియన్సీ'గా తీసుకుంటున్నంతవరకు పరిస్థితులిట్లాగే వుంటయ్. ఈ రెండు ఒకదానికొకటి మారుపేర్లన్న భావం బలిసిపోయింది. కాని యీ రోజుల్లో యీ రెండింటికీ మధ్య యెన్నో యోజనాల దూరం వుంది. అర్ధనగ్నంగా నృత్యంచేసే తారకు 'పాపులారిటీ' వుంది. నటనాకౌశలం నవరసాల జీర్ణించుకున్న నటీమణికి 'పాపులారిటీ' లేదు. నిర్ణయించే వారి జ్ఞానేంద్రియాలలోనే యేదో లోపం వుంది. ఆ లోపం యెక్కడొచ్చిందీ, యెట్లా బాగుచెయ్యాలన్నదే అర్థంగావటం లేదు. అస్తవ్యస్తంగా తయారైన యీనాటి పరిస్థితులకు ధర చెల్లించేది ముందుతరాలవారు. వారి జీవనవిధానం యెంత సమర్థవంతంగా వుండాలన్న సంగతి నిర్ణయించే హక్కు మనకులేదు.

సంస్థకూ, సంఘానికీ, దేశానికి ప్రతివ్యక్తీ కావాలి. ఇది వొప్పుకుని తీరాల్సిన విషయం. కాని ప్రతివ్యక్తికీ ఒకస్థానం వుంది ప్రపంచంలో; దయచేసి ఆ వ్యక్తి నక్కడే వుంచండి. ఒకవిషయంలో అతడు ప్రజ్ఞ చూపిస్తే దాన్నాధారంగా తీసుకుని మరొక విషయంలో అతగాడికి బహుమానం యివ్వకండి—కాని అలా చెల్లేదంటారా? అందువల్ల యిచ్చేవ్యక్తికీ, పుచ్చుకునే వ్యక్తికీ వచ్చేదే తప్ప పోయేదేం లేదు. కాని దేశంమాటేమిటి ? ?

నిద్ర - నిజాలు

అర్థరాత్రికి ముందు పట్టే నిద్ర ఎంతో గాఢమైనదనీ, ఆరోగ్యకరమైనదనీ అందరూ అనుకుంటుంటారు. కాని జర్మనీలోని వైద్య పత్రిక 'సెలెక్టా' ప్రముఖ డాక్టర్లతో జరిపిన ఇంటర్వ్యూలవల్ల అలా ఉండాలన్న నియమం ఏమీ లేదని తెలిసింది. నిద్రపై పరిశోధనలు చేసిన ఈ డాక్టర్ల అభిప్రాయం ప్రకారం మనుష్యులలో ఉదయం నిద్రపోయేవారూ, సాయంత్రం రాత్రి నిద్రపోయేవారని రెండు రకాలు ఉన్నారు. ఇది వారి వారి శరీరతత్వంపై ఆధారపడి ఉంటుంది.

మామూలుగా నిద్రలో మొదటి కొన్ని గంటల సమయం చాలా విశ్రాంతికరమైనటువంటిది, అది అర్ధరాత్రికి ముందైనా, తర్వాతైనాసరే. అసలు మనిషికి చాలినంత నిద్ర ఉండాలి. ప్రతివ్యక్తీ రోజుకి 7, 8 గంటలసేపు నిద్రపోవటం అవసరం.

బుద్ధి కుశలతని ఉపయోగించి పనిచేసే వారికి ఎక్కువ నిద్ర అవసరం. అప్పుడే వారి శరీరం తిరిగి మామూలు పరిస్థితికి వస్తుంది. అలాంటివారు ఉదయం ఆలస్యంగా లేస్తూంటారు. వారిని మామూలుగా తెల్లవారు జామునే లేపితే వారికి విశ్రాంతి కరువవుతుంది.

ఐక్మన్ (ట్రిబ్యూన్ 13–4–72)

సీరియల్



రాగధార

విమలా రామం

జరిగిన కథ

మాధవరావు ఆ వూళ్ళోకి స్కూలుమాస్టారిగా వచ్చాడు. ఎవరికో ఉపకారం చెయ్యపోతే అతను కుక్కకాటుకు గురి అయ్యాడు. బామ్మగారు అతన్ని ఇంటికి తీసుకువచ్చింది. అనురాధ తొలి చూపుల్లోనే అతన్ని ఆకర్షించింది. ఆమె తండ్రి అభిప్రాయం ప్రకారం అతను ఆ ఇంట్లోనే వుండిపోవలసి వచ్చింది. ఆ రోజున తూలుతూ వచ్చాడు మాధవరావు. అతనుకూడా తన తండ్రిలాగా తాగుబోతు అయినందుకు విచారించింది అనురాధ. అతనికి హితబోధ చేసింది. మాధవరావు తప్పు తెలుసుకున్నాడు. ఆతర్వాత అనురాధ అతనికి మరింత చేరువైపోయింది. ఆ తర్వాత అతనిదగ్గర చదువుకోవడం ఆరంభించింది. రంగరాజు కొడుకు ప్రెసిడెంటుగా నెగ్గాడని ఆమె చాలా బాధపడింది. మాధవికి పెళ్లయి అత్తవారింటికి వెళ్ళిపోయింది.

12

ఆమె పరీక్షలయినాక మే నెలలో కార్యం చేయవచ్చని పెద్దలు నిశ్చయించటంతో మాధవి తిరిగి కాలేజీకి వెళ్ళిపోయింది

పిన్నికి తొమ్మిదోనెల వచ్చింది. గర్భభారంతో ఆమె కదులుతూ గృహకృత్యాలు చేసుకుంటూ మా చిరునవ్వులకి మను సిగ్గులు రంగరించుకునేది. ఆమెకు స్వయంగా వాక్యాలు వ్రాయటం వచ్చింది. చిన్న చిన్న కథలు చదివి అర్థం చేసుకోగలదు. ఆమే తీరిక ఉన్నప్పుడల్లా పుస్తకాలతో గడుపుతుంటే నోరులేని వాళ్ళకి కూడ పుస్తకాలెంత స్నేహితులవుతాయో అనిపించి ఆశ్చర్యపోయేదాన్ని.

ఒకనాడు వేణుగోపాల్‌కి పిన్నిచేత చిన్న ఉత్తరం వ్రాయించాను. దానితోపాటు నేను కూడ నాల్గుముక్కలు వ్రాసాను. '...మీరు చెప్పినట్లు ఆరునెలలు తిరిగేసరికి పిన్నికి మీకుత్తరం వ్రాయగల శక్తి వచ్చింది. మీ ప్రోత్సాహానికి మేమంతా కృతజ్ఞులము—మీరు ఎప్పుడు క్యాంపునించి వస్తారు ?' అని వ్రాసాను.

వారం రోజుల్లో డాక్టరు దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. అతడు సరిగ్గా క్యాంపు నుంచి తిరిగి వచ్చేసరికి మా ఉత్తరాలు అందాయిట. ఒకటి రెండు రోజుల్లో వీలు చూసుకొని బామ్మని తీసుకొని మద్రాసు రమ్మని వ్రాసాడు. అతనికి కూడ నాన్నగార్ని బయలుదేరతీసి పంపమని ఆ వేళనే వేణుగోపాల్‌నుంచి ఉత్తరం వచ్చింది.

'రేపే బయలుదేరి వెళ్ళండి డాక్టరుగారూ!' అన్నాడతను.

'రేపే? అబ్బే, కొంచెం వెనకాముందూ చూసుకోవాలి కదా!...' అన్నారు నాన్నగారు.

'అన్నిటికీ నేనిక్కడున్నాను కదా! మీరు నిస్సంకోచంగా వెళ్ళిరండి...' అన్నాడతను.

'అది కాదు లెండి ... రెండు రోజులాగి వెడతాను.'

నాన్నగారెందుకు సందేహిస్తున్నారో నా కర్థం కాలేదు. బహుశ డబ్బుకోసమేమో! అవును. దూరప్రయాణం. ఎంత కావల్సిన వ్యక్తి ఆపరేషన్ చేయిస్తున్నా డబ్బుతో పని కదా! అందుకనే నాన్నగారు రెండు రోజులాగి బయలుదేరదామనుకొని ఉంటారు. ఆ విషయం అతనికెలా చెప్పగలరు ? విషయం తెల్సుకొని రాఘవరావుగారు వచ్చి నాన్నగార్కి రెండువందలరూపాయలిచ్చారు.

మూడోనాటికి ఆయన బామ్మని తీసుకొని బయలుదేరారు. బామ్మ కన్నీళ్ళు పెట్టుకుంది. నేను నిగ్రహించుకొని ఆమెకు ధైర్యం చెప్పాల్సి వచ్చింది.

నాన్నగారు మద్రాసు చేరుకున్నాక వేణుగోపాల్ అతని గురించి అంతా చెప్పాడు. ఆయనకి నచ్చజెప్పి ఒప్పిస్తాడు. నా మనస్సు తెలిసిన నాన్నగారు ఏమని అభ్యంతర పెడతారు? అదీకాక అతనంటే ఆయనకెంత గౌరవం. తప్పక మా పెళ్ళికి నాన్నగారొప్పుకుంటారు. అలా అనుకునేసరికి మనస్సు మధురోహలలో తేలియాడింది. నాన్నగారు నన్ని విషయమడిగినప్పుడేం చెప్పాలి ?...అన్న మాట గుర్తుకు వచ్చి సిగ్గు ముంచుకొచ్చింది.

చలి తగ్గి ఎండలు చుర్రుమనిపిస్తున్నాయి. ఎండుటాకులు రాల్చిన చెట్లు చిగిర్చి నవ్యకళలతో కనువిందు చేస్తున్నాయి.

పడమట సంధ్యారాగం. కుడియడమల కుసుమ పరాగం. గున్నమావిపై గండుకోయిల మోహనరాగం ... నాలోని చైతన్య మయూరి పురి విప్పుకొని నాట్యం చేస్తోంది.

ఏడాది క్రితం అతను ఈ రోజుల్లోనే మా యింట అడుగు పెట్టాడు. అప్పుడు సమస్యలకు, కలతలకు అతీతంగా ఉండిపోవాలనుకునేదాన్ని. ఇప్పుడా చిక్కులు విప్ప

తీసుకుంటూ సమస్యలను సాధించి కలతల్లో కూడ మమతల్ని పెంచుకోవాలనుకుంటున్నాను. అప్పుడు పున్నాగపై చిలుకనై పోవాలని కోరుకున్నదాన్ని. ఇప్పుడు ఆ చిలుకకు పాటలు నేర్పాలనుకుంటున్నాను.

మల్లెపూల బాసల్ని అర్థం చేసుకోవాలంటే మల్లెపువ్వునే కానక్కర్లేదని ఏడాది జీవితం నచ్చ చెప్పింది. మురళీనాదంలో ఒక స్వరాన్ని కావాలనుకున్న నా హృదయమే మురళీనాదాన్ని ఆలపించసాగింది.

ఎప్పుడయినా అదంతా తలుచుకుంటే వర్తమానమే కల కాదు కదా! అనిపిస్తుంటుంది. అతి మధురమైన జీవితం అంతరాలలో భయాన్ని కల్గిస్తుంది కాబోలు!

నాన్నగారు క్షేమంగా చేరినట్లు అతనికి ఉత్తరం వ్రాసారు. తర్వాత తీరికగా నాకు ఉత్తరం వ్రాస్తానని చెప్పమని వ్రాసారు. ఒకరి బాధ్యత తీసుకోవటంలో కొందరికి వింత ఆనందం ఉంటుంది. తమ బాధ్యత ఇష్టులైనవారు స్వీకరించినప్పుడు మరి కొందరికి వింతహాయి కల్గుతుంది. ఆ బంధం విడదీయలేనిది కావటంలో ఆశ్చర్యమేముంది ?

అప్పుడే నాన్నగారు, బామ్మ వెళ్ళి వారం రోజులయింది. ఈపాటికి ఆపరేషన్ జరిగి ఉండవచ్చు. అంతా కులాసాగా జరిగిందని మళ్ళీ ఉత్తరం వచ్చేవరకు మనస్సులోని ఆతృత ఆగదు గదా! ఈవేళ రేపట్లో ఉత్తరం రావాలి—కొంచెం స్థిమితపడాలి.

పదిహేను రోజులనాడు రంగరాజుగారు మద్రాసు వెళ్ళాడుట. ఆయనేదో సినిమా తీస్తున్నాడని అంతా చెప్పుకుంటున్నారు. బహుశ రాజారావే తండ్రిని సినిమాలలోకి దింపి ఉంటాడు. ఏమయినా సంపన్నులు ప్రతి పనిని చేపడతారు. జయాపజయాల ప్రశ్న వాళ్ళకి పట్టదు. సీతామణి వచ్చి చెప్పినప్పుడు ఆమాటే అన్నాను.

ఆరాత్రి కలవచ్చింది. అతనితో ఎక్కడో పూలవనంలో విహరిస్తున్నాను, అబ్బో, అన్ని పూలు నేనెప్పుడూ చూడలేదు. అతని పరిహాసాలకు తట్టుకోలేక పూలల్లోకి ముడుచుకుపోతున్నాను. అలా ఎంతసేపు అతని కందకుండ పరిగెడుతున్నానో తెలియదు. ఇంతలో పూలవనం మాయమైపోయింది. ఒక కొండచరియపైకివచ్చానుట. క్రిందకు చూస్తే అగాధం. కళ్ళు తిరిగాయి. మరుక్షణంలో పడిపోతానేమోననిపించింది.



వెనక్కి తిరిగాను. అతడు కనిపించలేదు. భయమేసింది. ఇంతలో ఎవరిదో అరుపు వినిపించింది. అతన్నెవరో చెట్టుకు కట్టేశారు. రాజకుమారి కథల్లో రాక్షసుడిలా కాకపోయినా బలిష్టుడిలా ఉన్నాడు. గబుక్కున నాచేయి పట్టుకున్నాడు. నేను గింజుకున్నాను. తనమాట వినకపోతే అతన్ని చెట్టుతోసహా అగాధంలోకి పడవేస్తానంటున్నాడు. నాకు ఏడుపొచ్చింది. ఏమిటేమిటో బతిమాలుతున్నానట. ఆ ఆగంతకునికి దయ కలగలేదు. అతన్ని తాడుకికట్టి కొండచరియమీదకు బరబరా ఈడ్చుకుపోతున్నాడు. నేను బిగ్గరగా ఏడుస్తున్నాను. మరుక్షణంలో అతను అగాధంలోకి పడిపోతాడు.

ఇంకేం చేయను? అతడు మూడంకెలు లెక్కపెడతానన్నాడు. ఆ లోపల నేను లొంగిపోకపోతే అతన్ని అగాధంలోకి విసిరేస్తానన్నాడు. నేను భయకంపితురాలినయిపోయాను. అతడు రెండంకెలు లెక్కపెట్టాడు. మూడోఅంకె చెప్పేసరికి పిచ్చి భయంతో అరిచాను అంతే! నాకు స్పృహ తప్పిపోయింది...

'ఏమిటే అక్కా అలా అరిచావు...' అంటూ రాజా వచ్చాడు కంగారుగా.

'ఏదో పీడకల వచ్చిందిరా! మంచినీళ్ళు తెచ్చిపెట్టు...అన్నాను. అప్పటికింకా గుండెలు దడదడగా కొట్టుకుంటూనే ఉన్నాయి. మంచినీళ్ళు త్రాగి మళ్ళీ పడుకున్నాను.

ఆ తర్వాత మళ్ళీ నిద్రపట్టలేదు. నాకిటువంటి భయంకరమైన కల ఎప్పుడూ రాలేదు. అందులో అతనికి కీడు కలిగినట్లు కలరావటం నాకు బాధ కల్గించింది. అతనికి తెల్లవారాక ఆ విషయం చెబ్దామని కూడ నా భయం చూసి నవ్వుతాడని ఊరుకున్నాను.

రోజంతా ఏ పనిచేస్తున్నా ఆ పీడకలే గుర్తుకువచ్చి కలతపెట్ట సాగింది. ఆ ఆవేదన ఎందుకో అర్థంకాదు. సమాధానపడలేక మర్చిపోదామని వీణ వాయిస్తూ కూర్చున్నాను. ఎప్పుడూ లేనిది అపశ్రుతులు పలికింది వీణ.

'...రాధమ్మగారు!' అని ఎవరో పిలిచినట్లయింది. వీణ ప్రక్కనపెట్టి బయటకు వచ్చాను.

రాగధార

రంగరాజుగారి నౌకరు గవరయ్య నిలబడి ఉన్నాడు. వాడెందుకు వచ్చాడో నాకర్థం కాలేదు.

'ఏం కావాలి గవరయ్యా!'

'మద్రాసునుంచి మీ అయ్యగారేదో కబురంపినారంటమ్మా! దొరగారు మిమ్మల్ని పిలుచుకురమ్మన్నారు.'

నా గుండెలు దడదడలాడాయి. ఉత్తరం వ్రాయకుండా నాన్నగారు ఎవరిచేతో ఎందుకు కబురు పంపారు? 'ఏ దొరగారు?'

'పెద్దదొరగారమ్మా!'

సీతామణి నిన్న అన్నమాటలు గుర్తుకు వచ్చాయి. బహుశ సినిమా పనులు చూసుకోటానికి వెళ్ళిన రంగరాజుగారికి నాన్నగారు కనపడ్డారేమో! ఉత్తరంకన్న త్వరగా కబురు చేరుతుందని ఏదైనా చెప్పారేమో!

'...ఇంతకీ ఏం జరిగిందని చెప్పారు?'

'అదేమోనమ్మా! మిమ్మల్నిప్పసళంగా తీసుకురమ్మన్నారు. ఇప్పుడే ఊరునుంచి వచ్చుండారు మరి.'

నాకేం పాలుపోలేదు. ఏ వ్యక్తిని అసహ్యించుకున్నానో అటువంటి వానింటికి ఎలా వెళ్ళటం? వెళ్ళకపోతే ఆవచ్చిన వార్త ఎలా తెలియటం? రాజు, రవి బడినుంచి ఇంకా రాలేదు. వచ్చినా వాళ్ళకి మాట్లాడటం ఏం తెలుసు?

చిన్నప్పుడు ఎప్పుడో వాళ్ళమేడకు వెళ్ళాను. మళ్ళీ ఈమధ్యకాలంలో అక్కడ అడుగుపెట్టలేదు. రాత్రి పీడకల గుర్తుకు వచ్చింది. ఏమైనా ప్రమాదం జరగలేదు కదా! ఇదంతా ఎందుకు జరుగుతోందో తెలుసుకోలేని అయోమయావస్థలో ఉన్నాను. సమయానికి అతనుకూడ లేడు.

'ఏంటమ్మా బయపడతారు? బామ్మగారికేమీ కాదులెండి. వచ్చి అయ్యగారు చెప్పింది ఇనిపోండి...'' అని గవరయ్య తొందరపెడుతున్నాడు.

ఏదో మొండిధైర్యం తెచ్చుకున్నాను. పిన్ని ఒక్కతే ఇంటిలో ఉంది. పిన్నికి కాగితంమీద ఇలా మద్రాసునుంచి కబురు వచ్చిందని, రంగరాజుగారి ఇంటికి వెళుతున్నానని వ్రాసియిచ్చాను.

గబగబ చీర మార్చుకొని వదులుగా జడ అల్లుకొని ఆత్రుతగా గవరయ్య వెంట బయలుదేరాను. దారిపొడుగునా అనేకమంది కళ్ళు నన్ను వెంటాడుతున్నా అవేమీ పట్టించుకోకుండ చిక్కబట్టుకున్న గుండెలతో అడుగులు వేశాను.

ఎందుకో కన్నీళ్ళు వచ్చాయి. నీరెండలో కనురెప్పలమధ్య పంచరంగులు ఏర్పడి గగుర్పాటు కలిగించాయి. ఇంత అబలత్వం పనికిరాదని మనస్సు హెచ్చరించింది. రంగరాజుగారి మహాప్రాంగణంలో అడుగుపెట్టాను.

* * *

మా ఊళ్ళో అన్నిటిలోకి పెద్దది రంగరాజుగారి మేడ. రంగరాజుగారి తండ్రి హయాంలో ఊరు చాల బాగుండేదని— గొప్ప జమీలా అభివృద్ధి చెందిందని చెప్పుకుంటారు. ఆ తర్వాత రంగరాజుగారి విలాసాలతో జమీ తరిగిపోయింది.

అక్కడక్కడ కొన్ని మొండిగోడలు విశ్రుతమైన రాజారావు భావాల్లా ఉన్నాయి. కొన్నిగోడలు అతని రంగులుమారే ముఖంలా పల్లని చారలతో తెల్లని మచ్చలతో కలగాపులగంగా ఉన్నాయి. మరి అతనిని తలుచుకున్నప్పుడల్లా అటువంటి వికృతపదార్థాలతో ఎందుకు పోల్చాలనిపిస్తుందో నాకు తెలియదు. నాలో అంతరాలలో అతనిపైన్నే అంత అసహ్యాన్ని ఎలా పెంచుకున్నానో మరి!

ముఖద్వారంలోంచి లోపలికి అడుగుపెట్టి విశాలమైన మండువాని కలయజూసాను. రంగరాజుగారి తాతల తైలవర్ణ చిత్రాలు, దేశనాయకుల చిత్రపటాలు గోడలపై వ్రేలాడుతున్నాయి. ఏళ్ళు గడిచినా అక్కడ ఏమీ మార్పులేదు.

ఒక ముసలామె లోపల్నుంచి వచ్చింది. 'దొరగారెక్కడున్నారు సత్తెమ్మా!' అని అడిగాడు గవరయ్య.

'మేడమీదున్నారయ్యా!' అంది ఆమె.

నేను గవరయ్యవైపు తిరిగి, 'నువ్వెళ్ళి దొరగారితో చెప్పు. నేనిక్కడుంటాను.' అన్నాను.

'మరేం ఫర్వాలేదు బుల్లెమ్మా!...నేనిక్కడుంటాను. మువ్వెళ్ళిరా. నిన్నింటికాడ నేను దిగిడుతాగా!...పోని సత్తెమ్మా! బుల్లెమ్మని నువ్వే పైకి తీసుకెళ్ళు...' అన్నాడు గవరయ్య.

నాకు పైకి వెళ్ళాలనిలేదు. కాని వాళ్ళ

టుట నాలోని భయాన్ని బయటపెట్టుకోవటం ఇష్టంలేదు. సత్తెమ్మ వెనకాల మేడమెట్లవైపు నడిచాను

ఒక్కొక్కమెట్టు పైకెక్కుతుంటే నాలోని ఒక్కొక్కడుగు పాతాళంలోనికి పోతున్నంత భయంగా ఉంది. ఇంత భయంతో అక్కడికి వచ్చినందుకు నన్ను నేను తిట్టుకున్నాను. అంతలోనే బొమ్మ విషయం తెలుసుకోవాలని వచ్చానుకదా అని గుర్తుకు తెచ్చుకొని సమాధానపడ్డాను.

రెండు గదులు దాటించి ఒక గది దగ్గరకి తీసుకువచ్చి 'అయ్య లోపలున్నారమ్మా!' అంది సత్తెమ్మ. భుజంనిండా చీర చెంగు కప్పుకొని లోపలికి అడుగుపెట్టాను. రెండడుగులు వేసి ఆగిపోయాను. ఎవరూ ఉన్నట్లు లేదు. ఒక పెద్ద కుర్చీ వెన్ను చూపి ఉంది. సిగరెట్టు పొగనిబట్టి ఆ కుర్చీలో రంగరాజుగారు కూర్చుని ఉంటారను మన్నాను.

'డాక్టరుగారమ్మాయి వచ్చింది. అయ్యగారూ!' అంది సత్తెమ్మ.

'ఊ! మువ్వేళ్ళు...' వెనక్కి తిరక్కుండానే అన్నాడాయన. కాని, ఆ గొంతులోని మార్పు నన్ను భయపెట్టింది.

'ముందుకు రా రాధా! అక్కడే నిలబడ్డావేం?...'

ఆ అపరిచితమైన గొంతుకు నిరుత్తరురాలనయ్యాను. కంపితపాదాలతో ముందుకు అడుగుపెట్టి కుర్చీలో కూర్చున్న వ్యక్తిని చూసి కొయ్యబారిపోయాను.

రాజారావు! అతని వికృతమైన చిరునవ్వు!

నా గుండె బద్దలయింది. కాళ్ళక్రింద భూమి క్రుంగినట్లయింది. గొంతు తడారిపోయింది. దాదాపు స్పృహ తప్పినట్లయింది.

'నేనే నిన్ను రప్పించాను రాధా! ...' అతను తాపీగా అన్నాడు. ఇంతసేపు గొంతు మార్చాడన్నమాట!

నాకు జరిగిన మోసం పూర్తిగా అర్థమయింది. ఇంత అవివేకంగా ఎలా వచ్చానా అని నన్ను నేను తిట్టుకున్నాను. వేటగాని వలలో చిక్కుకున్న లేడిలా విలవిలలాడిపోయాను.

'నన్ను క్షమించు రాధా! నీకోసం అబద్ధమాడక తప్పలేదు .. అలా కూర్చో! నేను చెప్పే నాల్గు మాటలు విను. ఆ తర్వాత నువ్వు చెప్పదలుచుకున్నది చెప్పు.'

పారిపోటానికి ప్రయత్నించి లాభంలేదని నాకు తెలుసు. అప్పటికి గుండె చేతబట్టుకొని ఒక్క మాట అనగలిగాను. 'నీది పాము పగ అని తెల్సుకోలేకపోయాను.'

'పగ కాదు రాధా! ప్రేమ..!

అతని మాటలసహ్యమనిపించాయి. భయం పోయి కోపం ముంచుకొచ్చింది. 'ప్రేమించేవాడు నీలా చెయ్యడు.'

'మరి నీ ప్రేమ తెలుసుకోటానికి మార్గం లేక ఇలా చెయ్యాల్సొచ్చింది.'

'నువ్వంటే నాకసహ్యం!'

అతని ముఖం నల్లగా మాడిపోయింది. అంతలోనే చిరునవ్వు తెచ్చుకొని 'ఏం? ఏం చేసానని?' అన్నాడు.

'నీ వెప్పుడయినా నాతో మంచిగా ప్రవర్తించావా?...నీలో ఏం చూసి నేను ప్రేమించాలి?'

'ఈ మహాభాగ్యానికి వారసుడిని. ఒక్కగానొక్క కొడుకుని. అత్తపోరు, ఆడపడుచుల బాధ లేదు. నీకేం...మహారాణిలా ఉండొచ్చు కదా!'

'ఆడదానికి కావల్సినవి మహాభాగ్యాలు కావు మనసారా ప్రేమించి కష్టాల్లో కూడ సుఖాన్ని కలిగించే పురుషుడు.'

'ఈ ఇంటి కోడలివైతే నీకిక ఆ కష్ట అనేమాటే గుర్తు రాదు రాధా!'

'బంగారు పంజరంలో చిలుక జీవించాలనుకోదు.'

'నీకా కట్టుబాట్లుండవు రాధా! నీవు కోరితే నిన్ను సినిమాల్లో చేర్పించగలను. నీ చక్కని కంఠంతో సినిమాల్లో పాడచ్చు. నిన్ను ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకు వెళ్ళి త్రిప్పుతాను. ఫారెన్ కావాలన్నా తీసుకువెడతాను.'

'నాకే భాగ్యాలేవీ వద్దు. ఇంతకన్న ఒంటరిగా ఒక దేవాలయంలో నాలో నేను పాడుకునే అదృష్టం నాకు కలిగితే చాలు.'

'ఈ వయస్సులో ఇలాంటి వేదాంతం మంచిది కాదు నీకు...'

'కళారాధన వేదాంతమనిపిస్తే దినే మహాలి?'

'సృష్టి ధర్మమే అంత! అందమైన వస్తువని ఆకర్షించాలని ఎవరికి ఉండదు?' అతని కళ్ళల్లో వెలిగే జ్వాలకు కంపించిపోయాను.

'ఎవరూ పశుత్వాన్ని క్షమించరు!'

'నిన్ను బలవంతం చేయాలని నాకులేదు రాధా! నా మనస్సు నర్థం చేసుకోమనే నా కోరిక. నీవుంటే నాకింకేమీ అక్కర్లేదు. నా ప్రేమను తిరస్కరించకు. నీవేం కావాలన్నా తెచ్చిస్తాను.'

'నన్ను నిర్బంధించకు. నువ్వు మంచిగా ఉండు. నిన్నసహ్యించుకోవాలని నాకు లేదు.'

'సరే, ఎప్పటికి నీవు నా కోరిక మన్నిస్తావో చెప్పు.'

'నీపై నా కెప్పుడూ ప్రేమ లేదు. నిన్నే విధంగానయినా ఆశపెడితే నన్ను క్షమించు.'

ఉన్నమాట చెప్పగల ధైర్యం నాకు వచ్చింది అంతవరకు వచ్చాక అన్నీ స్పష్టంగా చెప్పటానికే నిశ్చయించుకున్నాను.

ఒకక్షణం ఆగి అతనన్నాడు. 'నువ్వు నన్నెందుకు కాదంటున్నావో నాకు తెలుసు. బడిపంతులు నిన్ను బాగా బుట్టలో వేసుకున్నట్టున్నాడు.'

'అతడటువంటి నీచుడు కాడు.' అన్నాను ఉక్రోషంగా.

'ఏం మహాపురుషుడా?'

'ఎన్ని గొప్ప లక్షణాలుంటే మహాపురుషుడవుతాడో నాకు తెలియదు. కాని అతని లక్షణాలు మహాపురుషుల లక్షణాలే!'

'బ్రతుకుతెరువుకోసం నాల్గు ముక్కలు చెప్పుకుంటూ నిన్ను బాగా మోసగించాడన్నమాట! ఆయన్నీవూరునుంచి సడపాలంటే క్షణం పట్టదు తెలుసా!'

'తెలుసు. ఏ రోజున స్కూలు రికార్డులు మార్పుచేయించగలిగావో ఆనాడే మీరెంతకయినా సమర్థులని నాకు తెలుసు.'

అతను వెకిలిగా నవ్వాడు. 'మరి నీకేం సుఖమివ్వగలడని వాడిపై ఆశ పెట్టుకున్నావు?'

నాకు ఒళ్ళు మండిపోయింది. '...ఇలా అసభ్య సంబోధనచేసే కుసంస్కారం అతనికి లేదు. డబ్బుందనే నీ మిడిసిపాటు అతనికి అక్కర్లేదు. అతను చదివినది బి.ఏ. విజ్ఞాన వివేకాలతో తన కాళ్ళపై తాను నిలబడుతున్నాడు. ఇంకొకరు ఆర్జించిన ఆస్తిపై ఆధారపడటం లేదు. ఆర్భాటాలు చేసే ఆస్తిపరుల అలవాట్లకి ధనరాశిని కరిగించుకొని వీధుల్లో నిలబడవల్సిన ఖర్మం అతనికి లేదు. ఏదేశమేగినా ఎందు కాలిడినా అతని కడుపు నింపగల చదువు, కీర్తి తేగల కళాభిరుచి అతనికి ఉన్నాయి...అతని నీడలో ఎవరికీ కష్టాలు రావు...'


ప్రతివారికీ
రక్షణ
కావాలి
ఈ రక్షణ బాక్టీరియానుండి, చెమట
వాసననుండి—మీరు, ఇతరులు
సంకోచపడే అవస్థనుండి—
జి-11 కూడిన
సింథాల్ టాయిలెట్ పౌడరు
మీకీ రక్షణలన్నీ ఇస్తుంది
ఇవేకాదు—సువాసన...
సుమసుగంధము
సింథాల్ —
దుర్గంధములనుండి
సంపూర్ణ రక్షణనిచ్చు
టాయిలెట్ పౌడరు
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
WITH G-11
(Hexachlorophene)
BY
Godrej

రాగధార

ఉన్నట్టుండి ఫకాలుమని నవ్వాడు రాజారావు. నేనులిక్కిపడ్డాను.

'ఆహా! ఎంత చక్కగా ఉపన్యాస మిచ్చావు రాధా! మరి గురువుగారు తర్ఫీదు ఇచ్చారు కదూ!...ఇంతే చెప్పాడా లేక అతని పుట్టు పూర్వోత్తరాలు కూడా ఏమన్నా చెప్పాడా?...'

'మంచి మనిషికి 'మంచి మనస్సే' ముఖ్యం. అతని పూర్వచరిత్ర కాదు.'

'మనిషి మంచితనాన్ని కళ్లెదుట జరిగిన దొక్కటే చెప్పదు...మీ గురువుగారి ఘన కార్యం ఇప్పుడే చూపిస్తానుండు...' అని ప్రక్కనున్న డ్రాయరు సొరుగు తెరిచి ఒక పెద్ద కవరు బయటకు తీసాడు రాజారావు.

నేనాత్రుతగా అటు చూసాను. కవరు లోంచి ఒక ఫోటో తీసి నాకందించాడు అతను. ఒక అందమైన యువతి. ఆమె ప్రక్కన 'అతను'...బహుశ రెండు మూడేళ్ళ క్రితం అతని రూపం అలా ఉండి వుంటుంది. ఆమె కూడ చాల చిన్న వయస్సులో వుంది. ఎందుకో మనస్సు వికలమైపోయింది. క్షణంపాటు పిచ్చెత్తినట్లయింది. పిచ్చిగా 'ఇది అబద్ధం' అని అరవాలనిపించింది. కాని, వెంటనే నిగ్రహించుకొన్నాను. అతని మూర్తిని పరికించాను. అతని మందహాసం మరొక అర్థం చెప్పింది.

'ఇప్పటికయినా అర్థమయిందా ?' అన్నాడు రాజారావు విజయహాసం చేస్తూ.

'అర్థమయింది. ఆమె చెల్లెలు కావచ్చు. లేకపోతే, స్నేహితురాలు కావచ్చు...'


'...కాదు. అతని ప్రియురాలు.'

'నీ మాటలు నమ్మే స్థితిలో లేను.' అన్నాను ఆ ఫోటోని ముందున్న బల్లపై పెట్టేస్తూ.

'అందుకనే నిన్ను చక్కగా బుట్టలో వేసుకున్నాడని నేను చెప్పేది. వాళ్లిద్దరికీ పెళ్లయింది. ఇప్పుడా అమ్మాయికి ఒక ఆడపిల్ల కూడా! ... ఇదిగో ఈ ఫోటో చూడు...' అంటూ మరో ఫోటో నా చేతిలో పెట్టాడు. అందుకోకూడదనుకుంటూనే తీసుకొని చూసాను. ఆ అమ్మాయి చేతిలోనే చంటిపాపాయి వుంది. కానీ, అతను ప్రక్కన లేడు. అతని ప్రక్కన ఉన్నప్పుడు ఆమె అవివాహిత!

(ఇంకా ఉంది)

పిల్లల మీద కసికి ప్రేమకు చిహ్నం కాదు!



కె. రామలక్ష్మి

మొగుడూ పెళ్ళాలు దెబ్బలాడుకు చావడం వేరు. ఆ దెబ్బలాట పిల్లలమీద ఎలాంటి ముద్ర వేస్తోందని ఆలోచించడం వేరు! ఒకళ్ళమీద ఒకళ్ళు కసితో, కక్షతో ప్రవర్తించుకుంటూ — నిజంగా దెబ్బ వేయకుండానే—పసిమనసులని కుంచింప చేస్తున్నా మనడం సత్యదూరం కాదు. వారి వారి పట్టుదలలూ, కక్షలూ సాధించుకుందుకు పిల్లలను ఆయుధాలుగా చేసి—స్వార్థంతో—తమ చేతలతో మాటలతో దారుణంగా వుపయోగించుకోవడం చూస్తూ వుంటాం. ఇంతెందుకు? భర్తమీదపడి గట్టిగా దెబ్బలాడలేని ఇల్లాలు, ఆ కసిని పిల్లలమీద తీర్చుకోవడం మీ రెప్పుడూ చూడలేదా?

నాకు తెలిసిన ఓ ఇల్లాలుంది. ఎప్పుడో విడాకులిచ్చుకుని విడిపడవలసిన కుటుంబ పరిస్థితి ఆమెది. ఇల్లూ వాకిలీ అన్నీ ఉండీ లేని పేదరాలామె. ఆమె భర్త పరాయి స్త్రీల పాదాలచెంత పెంపుడు కుక్కలా పడేవా వుంటాడుగాని స్వంత భార్య పిల్లల కోసమో కుటుంబంకోసమో ఏదైనా అడిగితే భరించలేడు. చితక్కొడతాడు. అంత పౌరుషం ఆ పెద్ద మనిషికి! 'మీ రెందుకి దంతా భరిస్తున్నారు?' అంటే 'పిల్లల కోసం' అంటుందా ఇల్లాలు. 'మాట్లాడితే చాలు ఎప్పుడూ నీ పిల్లలని నీకు దక్కకుండా చేస్తానని బెదిరిస్తాడు. అందుచేత ఓర్చుకుంటున్నాను' అంది. 'నేను తెగించి వెళ్ళిపోతే నాకు విశ్రాంతేగాని పిల్లలు బాధ పడతారు. వారికి దూరం అయి వుండగలను కాని పిల్లలు నా బదులు బాధపడ్డం భరించ లేను' అంటుందా ఇల్లాలు.

ఎంత నిజం? దెబ్బలాడుకునే తల్లి

(అను)రాగరమణి

రమ్యమైన తారవైన
పిలుపు కోయిల పాటవి!
రాగ భావ గమకములో
మూగ పోయె నామనసు.

నీ కవితా వేణువులో
నిగానము లయకలిపి
ఏకతార మీటుకొంటు
మరి మరి సమపిలువకు!

నీ గానములో కరిగి
నీ వెంటనె నడువలేను!
నీ పాటకి లయ కలిపి
నే నాట్యము చేయలేను!

తడ బడు నీ అడుగులలో
ఒడ బడి నే పడిచినా
అలుపు కలిగి నీ విధాన్ని
నిదురించక మానుదునా!

—కృష్ణప్రియ

తండ్రులు పిల్లల నెందుకు పావుల్లాగా వాడుకుంటారు? తల్లి తండ్రులు కొంచెం నాగరికంగా దెబ్బలాడుకుంటే — పిల్లలకి బాధలేదు—అదీ—ఏ తల్లో తండ్రో వాళ్ళని ఆయుధంగా వాడుకోక పోతేనే!

దెబ్బలాడుకునే భార్యాభర్తలు పిల్లల కోసం వారి మనస్పర్థలు కప్పిపుచ్చుకోవడం అన్నది కష్టమే. కాని ప్రయత్నించేనా యిది సాధించాలి. ఇద్దరికీ సంబంధించిన పిల్లలని టగ్ ఆఫ్ వార్‌లో తాడులాగా ఉపయోగించడంలో అర్థం లేదు. మనస్పర్థలతో, కలహాలతో కలతలతో నిండిన ఆ ఇల్లే నరకం అయితే — యీ పిల్లలని యింత దారుణంగా వినియోగించడం అది మరీ నరకం చేయడం అవుతుంది. అమ్మానాన్నలమధ్య యుద్ధంలో క్షతగాత్రులైన పిల్లల మనస్సులమీద — ఆ దెబ్బ శాశ్వతమైన ముద్రవేస్తుంది. పుట్టాం కనుక బతకాలన్న ధోరణిలో పెరిగి పెద్దవాళ్ళై ఎవరి అభిమానానికీ ఆదరణకీ నోచుకోరు. అసలు పిల్లలకోసం పిల్లలమీద దెబ్బలాడుకోవడం—ప్రేమకు చిహ్నం కానేకాదు. కక్షకి చిహ్నం అది. పిల్లల భవిష్యత్తునీ, వారి మానసికానందాన్నీ మనస్సులో ఉంచుకునే తల్లి తండ్రులు — తమలో ఎంత మనస్పర్థలున్నా — వాటిని పిల్లలమీద రుద్దరు. వారికిద్దరికీ పడకపోయినా — పిల్లల ప్రేమ ఇద్దరికీ కావాలన్న చిన్న నిజం జ్ఞాపకం ఉంచుకుంటే — చాలు. సోలమన్ రాజుకథ వినలేదా. ఇద్దరాడువారు 'యీ బిడ్డ నా బిడ్డ' అని దెబ్బలాడుకుంటూ ఆస్థానానికి వస్తే — 'సరే బిడ్డని నరికి సగం సగం యివ్వమని' సోలమన్ ఆజ్ఞాపించాడు. తక్షణం అసలు తల్లి 'వద్దు ఆమెకే యివ్వండి బిడ్డని' అని ప్రాధేయపడింది. రాజుకి అసలు తల్లి ఎవరో యిట్టే తెలిసిపోయింది. తన పిల్లకి ప్రమాదం రాకూడదని ఎవరనుకుంటే— వారే తల్లి. ఇదే విధంగా పిల్లలని రక్షించడం కోసం తమ స్పర్థలని దూరంగా పెట్టి, ఓర్పు ప్రదర్శించే—వారే—తల్లి అయినా తండ్రి అయినా—పిల్లని నిజంగా అభిమానిస్తున్నవారని అనుకోవచ్చు.

సుమతి

శ్రీమతి పద్మినీ చిత్తరంజన్



అప్పుడే ఎండ 'చుర్రుమని వీపు మాడుస్తోంది. ఇంకా పది గంటలు కాలేదు. కాలేజీలకు, ఆఫీసులకు, హైస్కూళ్ళకు వెళ్ళేవాళ్ళు పరుగులాంటి నడకతో గమ్యం చేరటానికోసం తాపత్రయ పడుతున్నారు.

'అబ్బ ఇప్పుడే కాళ్ళు మాడుతున్నాయి' అనుకుంటూ సీతాపతి నడక వేగం హెచ్చించాడు. దాదాపు మైలు నడిచిన అలసట చెమటరూపంలో అతని నుదురు చుట్టుకుంది. ఒక్కక్షణం నడక వేగం తగ్గించాడు సీతాపతి. చల్లని చెట్టునీడ కనబడేసరికి కాబోలు కాళ్ళు 'ముందుకెళ్లము' అని సమ్మె చేయబోయాయి. 'పది గంటలకి ఇంటర్వ్యూ'–అని సీతాపతి మనసు తొందర పెడుతోంది.

'టైమెంతయిందండీ' వెళ్తున్న ఓనల్ల కళ్ళద్దాల సూటువాలాను అడిగాడు సీతాపతి. అతను వినిపించుకోనట్లే ముందుకు పోతున్నాడు. 'సార్! టైము' మళ్లీ రెట్టించాడు సీతాపతి. ఇక గత్యంతరం లేదన్నట్టు అతనొకసారి వాచీవంకచూశాడు. ఇబ్బందిగా ముఖంపెట్టి 'ఏమో తెలీదు' అని ముందుకు సాగిపోయాడు.

సీతాపతికి ఆ సమాధానం అర్థంకాలేదు. తనలో నవ్వుకుని మళ్ళీ నడకసాగించాడు. బి. ఏ. ఫస్టుక్లాసుతో పాసైన తర్వాత సీతాపతికి చాలా విషయాలు అర్థంకావటం మానేశాయి. అందులో ఈ సమాధానం ఒకటి. తను ఇంత కష్టపడి బి. ఏ. ఎందుకు చదివినట్టు? ఎన్నో ఇంటర్వ్యూలలో తనకి ఒక్కచోట ఉద్యోగం ఎందుకని రాలేదు? తనతో పాటు ఇంటర్వ్యూకి వచ్చిన వాళ్ళలో ఆరుసార్లు బి. ఏ. తప్పి పాసైన లోకనాథం, అత్తెసరు మార్కులతో అయిందనిపించిన శ్యామ్రావు ఎలా ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ఇలాటి విషయాలు సీతాపతికి అర్థంకావు. అన్నటికన్న ప్రధానమైంది మరోటుంది. ఉన్న రెండకరాం కొండ్ర తాకట్టు పెట్టి తల్లి తనని ఎందుకు చదివించిందో మరీ బొత్తిగా తెలియకుండా పోయింది సీతాపతికి.

ఎలాగైతేనేం చేరవలసినచోటు వచ్చేసింది. ఆదరాబాదరా గేటులోపలికి అడుగుపెట్టాడు సీతాపతి. అక్కడ మరో తొమ్మిదిమంది తన లాంటి వారే ఉన్నారు. రెండు బెంచీలమీద సర్దుకుని కూచుని ఏదో బాతాఖానీ పడుపు

తున్నారు. సీతాపతి వెళ్ళి నిలబడ్డాడు:

'ఇలా కూచోండి' కొంచెం చోటు దొరికింది

'ఇంటర్‌వ్యూ ప్రారంభించారా' ఆదుర్దాగా అడిగాడు సీతాపతి.

'అబ్బే ఇప్పుడేనా ప్రారంభించటం. మనని పదికి రమ్మంటారుగానీండి వాళ్ళు వచ్చి మనల్ని పిలిచేసరికి అధమం పదకొండు' అన్నాడతను.

'ఈ ఉద్యోగమైనా వస్తే బాగుండు' మనసులో దేవుడిని ప్రార్థించాడు సీతాపతి.

బి. ఎ. అయి యేడాది దాటుతోంది. ఈ యేడాదిలో పది పన్నెండుసార్లు పల్లె నించి పట్నం రావటం. తిరిగి తలవేలాడేసుకుని వెళ్ళటం అవుతోంది. మొన్న కరణం కనబడి 'అబ్బీ! నువ్వు ఉద్యోగంకోసం పట్నం తిరిగే ఖర్చుతో ఈ పాటికి ఓకిరాణా కొట్టు పెట్టుంటే నిక్షేపంగా సంపాదించుకునే వాడివిరా' అన్నాడు.

కరణం రామయ్య సీతాపతికి మామయ్య అవుతాడు వరసకి. అడపా దడపా ఆకుటుంబాన్ని ఆదుకునేవాడు అతనే. సీతాపతి పట్నం వచ్చేందుకు పైకం రామయ్యనే అడిగి తెచ్చాడు. 'అబ్బీ! ఈ ఉద్యోగంగాని రాకపోయెనా ఇహ నువ్వు పట్నం మొహం చూడక. తెలిసిందా! మీ అమ్మ నువ్వు ప్రయోజకుడవై సంపాదించి కాపరాన్ని గట్టెక్కిస్తావని ఆశపడుతోంది. అందుకని ఈసారి ఒక్కసారి చూడు. ఇలా ఇంట్లో గోళ్ళుగిల్లుకుంటూ దరఖాస్తులు రాస్తూ ఉంటే లాభంలేదు. అర్జునాపరుడివి కావాలి' ఇదీ డబ్బుతోసహా రామయ్య ఇచ్చిన అమూల్యమైన సలహా.

'నిజమే' సీతాపతి ఆలోచనలోపడ్డాడు. 'నాన్న పోయిన నాటినుంచీ అమ్మ సంసారాన్ని ఎలా లాక్కొస్తూందో ఆవిడకే తెలుసు. ఏవరన్నా ఏదన్నా అంటే తన కొడుకు ఉద్యోగంలో చేరగానే కష్టాలన్నీ తీరిపోతాయనీ, ఆ ఒక్కకూతురికీ గొప్ప సంబంధం చేస్తామనీ అంటుంది.' 'సీతాపతికి నవ్వు వచ్చింది. 'ఇప్పుడీ ఉద్యోగం తనకే వచ్చినాకూడా అమ్మ ఆశలు నెరవేర్చగలడా తను' వాళ్ళు ప్రకటించిన ప్రకారం చేరిన నాటినుంచి అంతా కలిపి నెలకి రెండొందల యాభై మించదు జీతం. ఇందులో తను తిని, పల్లెలో తన యిల్లు గడిచి, పొలంమీద అప్పుతీరాలి. ఆపైన చెల్లెలు పెళ్ళి

'మీరేం చదివారు' మెల్లగా పక్కతను అడిగాడు ఈ లోకంలోకి వచ్చాడు సీతాపతి. సమాధానం చెప్పి 'మీరూ?' అనడిగాడు.

అతను పేలవంగా నవ్వాడు 'ఎమ్.కామ్. క్లాసుకూడా వచ్చింది.'

ఆ సమాధానంతో సీతాపతిలో మినుకు మినుకుమని వెలుగుతున్న ఆశాజ్యోతిలో నూనె యింకిపోయింది పూర్తిగా. సీతాపతి ముఖంచూసి అతను సంగతి చదివేశాడు 'చూడండి ఇంటర్‌వ్యూ అంటే పెళ్ళి చూపులు. ఉద్యోగం ఇవ్వటానికి డిగ్రీతో సంభంధం లేదు.'

'పెళ్ళిచూపులా' తెల్లబోయాడు సీతాపతి.

'అవునండీ పెళ్ళిచూపులకివచ్చి పిల్ల అందం, గుణం చదువు అన్నిటిని శల్య పరీక్షచేస్తారు. కాని వాటివల్ల జరిగేదేమిటి చెప్పండి.'

'మరి అవి నచ్చితేనే గదా పెళ్ళి కుదిరేది.'

'పొరపాటు. నచ్చవలసింది మనం యిచ్చుకునే కట్నం. అది సరిపోతే ఆ రంగు తక్కువైతేనేం గుణవంతురాలు అంటూ సద్దుకుపోతారు. కట్నం నచ్చలేదూ అప్పుడు పిల్ల నచ్చదు. మరి ఈ ఉద్యోగాలూ అంతే. ఇక్కడ మనం యిచ్చుకునే కట్నం రెండు రకాలు: ఒకటి పచ్చ కాగితం. రెండోది తెల్లకాగితం—అంటే రికమెండేషన్ — అతను వేదాంతిలా నవ్వాడు.

ఈ మాటలు వినేసరికి సీతాపతికి గుండె దడదడలాడటం మొదలెట్టింది. 'అయితే తన చెల్లెలి పెళ్ళి ఎలాచెయ్యటం? తను తను అమ్మ ఆశ నెరవేర్చగలడా?' ఆ క్షణాన సీతాపతి మనస్సు తన ఉద్యోగాన్ని వదిలి చెల్లెలు సీత భవిష్యత్తు గురించి తపనచెందటం మొదలెట్టింది.

ఇంటర్‌వ్యూ ప్రారంభమైంది. లోపలికి వెళ్ళివచ్చిన మొదటి వ్యక్తి చుట్టూ చేరారు నలుగురు.

'ఏమడిగారు.'

'ఏమన్నారు!'

అతన్నడిగిన ప్రశ్నలనుబట్టి తమను ఏమడిగేదీ ఊహించుకు, బాగా ఆలోచించుకుని చక్కగా సమాధానాలు చెప్పవచ్చుని ఒక ఆశ. అతనికి ఉద్యోగం ఇచ్చేశారేమో అనే భయం.

ఆ వ్యక్తి దీర్ఘంగా నిట్టూర్చాడు. 'నేను మాథమెటిక్స్ బి. ఎ. ని. వాళ్ళు హిస్టరీ అడిగితే ఏం చెప్పగలను—ఎప్పుడో హైస్కూల్లోనే వదిలేశా దాన్ని.'

'హిస్టరీకి ఈ ఉద్యోగానికీ ఉన్న సంబంధం ఏమిటి మీ సబ్జక్టు అడగాలిగాని.'

'నేను చదివిన లెక్కలతో మాత్రం ఈ ఉద్యోగానికి ఏం సంబంధం ఉంది. ఏదో జనరల్‌గా అడుగుతారని చాలా ప్రిపేర్ అయ్యాను' అతను నిస్పృహతో నిష్క్రమించాడు.

'నాకు తెలుసు ఈ ఉద్యోగం ఇదివరకే ఎవరికో ఖాయం అయి ఉంటుంది. మనం ఆశ చావక రావటంగాని నిజంగా ఇంత దూరం ఉట్టిచేతులో రావటం శుద్ధ దండుగ. ఏదో మన డ్యూటీ మనం చెయ్యటం అంతే.'

అంతసేపు ఎవరితో మాట్లాడకుండా ఓ పెడగా కూర్చున్నతను లేచాడు. హుందాగా చిరునవ్వులు చిందిస్తూ లోపలికి వెళ్ళాడు.

'బహుశా ఇతనికే వస్తుంది అందుకే అంత ఠీవిగా కూచున్నాడు' తక్కినవాళ్ళు చెవులు కొరుక్కుంటున్నారు.

ఇవన్నీ చూస్తూఉంటే సీతాపతికి తను అప్పుచేసి ఇక్కడికి రావటం ఎంత తెలివి తక్కువ పనో అర్థం అవటం మొదలు పెట్టింది. 'మరో నాలుగేళ్ళలో తాకట్టు వాకట్టు కాబోయే తన పొలం, పెళ్ళీడు మించిపోతున్న చెల్లెలు, బక్కచిక్కినతల్లి' సీతాపతికి ఆలోచించటానికి భయంవేసింది. గట్టిగా కళ్ళు మూసుకున్నాడు.

'ఏమండీ! ఏమిటి అలావచ్చారు' ఆత్రుతగా వినిపించిన ప్రశ్నతో సీతాపతి కళ్ళు తెరిచాడు.

ఇందాక హుందాగా లోపలకు వెళ్ళిన వ్యక్తి వాడబారిన ముఖంతో బయటికి వచ్చాడు. 'నేను రికమెండేషన్‌తో వచ్చాను. కాని ప్రయోజనం లేకపోయింది.'

'రికమెండేషన్ తెచ్చినా ప్రయోజనం లేకపోయిందా?' ఆశ్చర్యంతో నిశ్చేష్టుడై పోయాడు సీతాపతి.

సుమతి

'అష్టకష్టాలుపడి ఒక ఎమ్. ఎల్. ఏ దగ్గర్నుంచి రికమెండేషన్ తెచ్చానండీ. ఆ ఎమ్. ఎల్. ఏ ఆఫీసరుకు బంధువు కూడా.'

'మరైతే ఎందుకిలా జరిగిందండీ' సీతాపతికి ఇంద్రజాలంలా తోచింది—

'ఎవరో మంత్రిగారు మరొకతనికి ఉద్యోగం యివ్వమని స్వయంగా ఫోనుచేసి చెప్పారట—మంత్రిగారిమాట కాదనటానికి ఎవరికైతే మాత్రం ఎన్నిగుండెలు ఉంటాయండి. పాపం! ఆఫీసరు చాలా నొచ్చుకున్నాడు. ఇంకోసారి ఛాన్సువస్తే తప్పకుండా యిస్తానన్నాడు. ఇంతకీ నా రోజులు బాగుండలేదు. లేకపోతే ఏమిటి చెప్పండి ఈ రికమెండేషన్ సంపాదించటానికి ఎంతమంది కాళ్ళు పట్టుకున్నానో, ఎంత డబ్బు ఖర్చయిందో ఆ భగవంతుడికే తెలుసు' అతను చాలా బాధపడ్డాడు.

'మరయితే ఆ మంత్రిగారి మనిషి ఎవరండీ ఇందరిలో'

'ఏమో ఎవరైతే మాత్రం నాకేం. మధ్యలోవచ్చి గద్దతన్నుకుని పోయినట్టు ఎగరేసుకుపోయాడు ఉద్యోగాన్ని' అక్కస్సుగా అనేసి అతను వెళ్ళిపోయాడు.

'అయితే మనం యింక లోపలికి వెళ్ళటం ఎందుకు. ఇంటికిపోతే సరిపోలా'

దిగాలుగా అన్నాడు సీతాపతి.

'ఇంతదూరం వచ్చి వెనక్కిపోటం ఎందుకు? చూద్దాం ఎలా ఇంటర్వ్యూ చేస్తారో! ఇదో అనుభవం. ఎలాగూ ఉద్యోగం ఇచ్చే అభిప్రాయం వాళ్ళకి లేదని తెలిసిందిగాబట్టి సమాధానాలు మనయిష్టం వచ్చినట్టు చెప్పవచ్చు' చాలా ఉత్సాహంగా మాట్లాడుతున్న అతన్ని చూసి ఉండబట్టలేక సీతాపతి అడిగేశాడు.

'ఉద్యోగం ఎవరికో ఖాయం అయిందని తెలిసికూడా మీరంతా దిలాసాగా ఎలా ఉన్నారో నాకర్థం కావటంలేదు. ఇంతకీ మీరు ఏదైనా ఉద్యోగం చేస్తూ ఉన్నారా.'

'నేనుకూడా ఒకప్పుడు మీలాగే దిగులు పడ్డానండీ! కాని యిప్పుడు ఆదిగులు లేదు' అతను ఉపోద్ఘాతం ప్రారంభించాడు. 'నాపేరు రామారావు. నేను బి. ఎ. పాసై నాలుగేళ్ళు ఉద్యోగాన్ని వేటాడాను. ఒక్కటీ చిక్కలేదు. ఇంతలో నాన్న రిటైరు అయ్యారు. మాది పెద్ద కుటుంబం నేను పెద్ద కొడుకును. 'ఇక మీద యిల్లెలా గడవాలి?' అన్నది గడ్డు ప్రశ్న అయ్యింది. అప్పటికి కద్దరి చెల్లెళ్ళకి పెళ్ళిళ్ళు అయినాయి. కాని యింకా యిద్దరు పెళ్ళికి సిద్ధంగా ఉన్నారు. ఎన్ని రకాలుగా ఆలోచించినా పరిష్కారం దొరకలేదు. చివరికి విసుగెత్తిపోయింది. నాన్న కొచ్చిన ప్రావిడెంటు ఫండుతో కిళ్ళీకొట్టు పెట్టాను.' 'కిళ్ళీకొట్టా' ఆశ్చర్యపోయాడు సీతాపతి.

'అవునండీ ఆతర్వాత చెల్లెళ్ళచేత మెట్రిక్ కట్టించాను. వాళ్ళు ఏహోట్యూషన్లు చెప్పి తలో యాభై తెచ్చుకుంటున్నారు. ఆడబ్బు వాళ్ళపేర బేంకులో వేస్తున్నాం ఏదో భగవంతుడి దయవల్ల కొట్టురాబడితో యిల్లు నెట్టుకొస్తున్నాం'

'మరైతే మీరీ ఉద్యోగానికి ఎందుకొచ్చారు' సీతాపతి సందేహం వెలిబుచ్చాడు.

'ఇప్పుడు మా తమ్ముడుకూడా నిరుద్యోగ డిపార్టుమెంటులోకి రాబోతున్నాడు. ఈ మార్చిలో చదువైపోతుంది. అందువల్ల అదృష్టంకొద్దీ ఈ ఛాన్సు తగిలితే వాడు కిళ్ళీకొట్టు నడుపుకుంటాడు గదా అని అప్లికేషన్ పెట్టాను అంతే' అన్నాడు రామారావు నవ్వుతూ.

'మీరు లోపలికి వెడితే వెళ్ళండి కాని

నేనుమాత్రం వెళ్ళిపోతాను' సీతాపతి చాలా అసహనంగా లేచాడు.

రామారావు నవ్వుతూ ఊరుకున్నాడు. సీతాపతికి ఏంచెయ్యాలో తోచిందికాదు. మళ్ళీ రామారావే అన్నాడు 'మీ సంగతేమీ చెప్పారుకాదు' అని.

సీతాపతి సంక్షిప్తంగా తనసంగతి చెప్పేశాడు. అంతలో రామారావుకు లోపలికి రమ్మని ఆహ్వానం వచ్చింది 'మరి నేవచ్చేసరికి వెళ్ళిపోరుగా. ఉండండి' అంటూ రామారావు లోపలికి వెళ్ళాడు.

పది నిముషాలు లోపలే రామారావు తిరిగివచ్చాడు సీతాపతి. అతనితో బయలు దేరాడు 'ఏం చెయ్యాలో అర్థం కావడం లేదు' దీర్ఘంగా నిట్టూర్చాడు.

రామారావు చాలా తేలిగ్గా నవ్వేశాడు 'చూడండి చెయ్యదలుచుకుంటే పనులే దొరకవుటండీ! మా యింటిదగ్గిర పనిమనిషి కొడుక్కు పి. యు. సి. చెప్పించింది కష్టపడి. తీరా వాడికీ ఇదే సమస్య. చివరికి వాడేం చేస్తున్నాడో మీకు తెలుసా హాయిగా రిక్షా తొక్కుతున్నాడు.'

సీతాపతి ఆశ్చర్యంగా చూశాడు రామారావుని! 'అవును రిక్షా తొక్కి రోజుకు 5 నించి 10 రూపాయలదాకా సంపాదిస్తున్నాడు. పని ఏదైతేనేం పొట్టగడవటం ముఖ్యం. అన్యాయమార్గం కాకపోతే చాలు. అదేదో చిన్నప్పుడు చదివిన పద్యం ఉంది చూడండి 'మిడిమేలపు దొరవని కొల్చి మిడుకుట కంటెన్, పడిగల యొద్దుల గట్టుక మడిదున్నుక బతుకవచ్చు' అని అలా ఈ ఆఫీసు ఉద్యోగాలకన్నా హితకంగా స్వతంత్రజీవనంలోనే సుఖంఉందనుకోండి.'

సీతాపతి రామారావు ముఖం చూశాడొక్కసారి. 'మరి నేనింక వెడతానండి. మీ ఎడ్రస్సిచ్చారుగా ఎప్పుడైనా వస్తే మిమ్మల్ని తప్పకుండా కలుస్తా' నమస్కారం చేసి బస్సుస్టాండువైపు నడిచాడు సీతాపతి.

స్థిర నిశ్చయంతో, పల్లెవైపు ప్రయాణం చేస్తున్న సీతాపతి కళ్ళముందు చెయ్యెత్తు ఎద్దులు, తనపొలం పక్కనే రామయ్యమామ కౌలుకిస్తానని చెప్పిన పొలం తన గడపలో మామిడాకు తోరణాలు ఇంకా ఏవేవో [illegible] కదలుతూ ఉన్నాయి. ●

ప్రశ్నోత్తరం

—కె. రామలక్ష్మి—

జి. వి. ఎస్. ఆర్, కాంచి

'కవిత్వానికి కావలసినది కాగితం కలం కాదోయ్ మగవాడైతే హంటర్ ఉపయోగించకల శక్తి. ఆడదైతే చీపురు ప్రయోగించకల శక్తి కలిగి ఉండాలి' అన్నాడు...

విజయలలిత ధర్మమా అని చీపురు పట్టుకునే గతి తప్పింది— ఆడవాళ్ళూ హంటరే పట్టుతారు— అదే కవిత్వానికి కావలసిన ముడి పదార్థమైతే.

ఎస్. వి. ఆర్, మద్రాసు

అసలు కోపం ఎందుకొస్తుందటారు?

పరిస్థితులు మనకి అనుకూలించనప్పుడు — మనం తలపెట్టిన పని చేయలేనప్పుడు. మనకంటె అన్నిటా తక్కువవాళ్ళ— అందలం ఎక్కి ఊరేగుతున్నప్పుడు యిలాంటివి చాలా సందర్భాలుంటాయి.

టి. పి, హైదరాబాదు

నేటి రోజులలో స్త్రీలు పురుషులతో సమానత్వం కావాలని అంటున్నారు కదా. అలాంటప్పుడు ఇక రిజర్వేషనులు — బస్సుల్లో, మెడికల్ కాలేజీలలో ఉద్యోగాలలో ఎందుకు?

తరాలుగా వెనుకకు నెట్టబడిన స్త్రీకి మీరెంత సమానత్వం యీరోజున యిచ్చినా— సరిపోదు. కొన్నాళ్ళు ముందుకి నెట్టాలి. అవే యీ రిజర్వేషనులు.

ఎన్. వి. కె, ప్రొద్దుటూరు

సిస్టర్ నాకు నెలకి 400 జీతం వస్తుంది. ఒక అమ్మాయి నన్ను ప్రేమించింది. మరి నన్ను చూశా? లేక నా ఐశ్వర్యం చూశా?

మీరెంత అల్ప సంతోషులండి— నాల్గువందలనే ఐశ్వర్యంగా భావిస్తున్నారు!!

శివరాం, ఎమ్మిగనూరు

నీతులు చెప్పేవారే గోతిలో పడుతున్నారు. కారణం?

నీతులు చెప్పినంత సులభం కాదు — ఆచరించడం.

పి. ఎస్. వి, చిత్తూరు

మేము అడిగిన ప్రశ్నలకు మీరు భలే ఘాటుగా జవాబు చెప్తారండి.

నాదెప్పుడూ సూటి మార్గమే. డొంకతిరుగుడు మనకి పడదు.

వికటశ్రీ, అనకాపల్లి

డియర్ సిస్టర్, వాట్ డు యు వాంట్ యిన్ యువర్ నెక్స్టు లైఫ్?

నెక్స్టు యిన్ లైఫ్!

ఎస్. బి. ఆర్, జయపురం

ఈ మధ్య మీ ఫోటో ఏదో పుస్తకంలో చూశాను, వెంటనే మీకు శ్రీ శ్రీ యిచ్చిన చాటకేశ్వరి అన్న బిరుదు సరిగా సరిపోయిందనిపించింది. నిజమే కదూ?

నిజమే. మహాకవి వాక్కు వాస్తవానికి ప్రతిధ్వనే కదా?! మీరుకాని దడుసుకోలేదుకదా?

సిహెచ్. వి. ఎల్, కొల్లిపర

మీరు చదువుకునే రోజుల్లో మరపురాని సంఘటన ఏదైనా జరిగిందా?

అసలేం జరగడానికేనా వ్యవధి ఏది—నే చదివిన కాలేజీలో— స్టెల్లా మేరీస్ ఆరోజుల్లో విద్యార్థులకి నైట్‌మేర్. చదవడం, ఇంకా చదవడం మినహా అక్కడింక దేనికీ వ్యవధి ఉండేది కాదు.

వి. ఎస్. ఆర్, లింగాల

నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయి నన్ను ప్రేమించడం లేదు. అందుకు నేనేం చేయాలి?

నిన్ను ప్రేమించే అమ్మాయి దొరికేదాకా వోపిక పట్టు.

జి. వై. ఆర్, బేతోలు

పెరుగుతున్న నాగరికత అసభ్యంగా తయారవుతోంది. మీ ఆడవాళ్ళలో మరీను, ఏమంటారు?

ఏమంటాను, చూసేవాళ్ళ కళ్ళలో ఉండే అసభ్యతని ఎవరూ తొలగించలేరంటాను!

ఎస్. ఎస్. బి, హైదరాబాదు

ఆడపిల్ల పుడితే యింటికి దీపం అంటారు. మరి మగపిల్లవాడు పుడితే?

ఇంటికి ఇనపెట్టె అంటారేమో— తెలియదు.

ఆర్. ఎస్. ఆర్, హైదరాబాదు

స్త్రీకి విద్య అవసరమా?

—ఆ— నీలా ప్రశ్నించేవాళ్ళున్నంతవరకూ—

ఎల్. ఆర్. ఎస్, అనకాపల్లి

మానవ జీవితంలో మీ దృష్టిలో ఉత్తమదశ ఏది?

ప్రౌఢవయస్సు. కష్టం అర్థం అవుతుంది, సుఖం అర్థం అవుతుంది—రెండిటిని సమదృష్టితో ఎదుర్కోగల నేర్పూ ఆ వయస్సులో ఉంటుంది.

జి. వి. కె, చీరాల

అంతా మీతో ఏకీభవిస్తాంటే మీరు ఏమనుకుంటారు?

అలా చేస్తే—నేను తప్పుదారిన ఉన్నాననుకుంటాను!

పి. ఆర్. డి, కాకినాడ

స్నేహితు లెవరు?

నిన్ను గురించి సర్వం తెలిసీ నిన్ను ప్రేమించేవారే—స్నేహితులు.

కె. పి. ఆర్, బెంగుళూరు

మన లోపాలు నలుగురికీ తెలియకుండా దాచుకోవడం తప్పా?

తప్పుకాదు. కాని ఎదుటి వారికి తెలియకుండా మన లోపాలను దాచుతూ—చివరికి మననుండి కూడా దాచుకోవడం ప్రారంభిస్తాం. అప్పుడు స్పర్థ అవుతుంది— అసలు చిక్కు. మనలో మనమాట నిజానికి మనని నమ్మించుకోగలమే గాని—పైవాళ్ళని కాదు!

డి. జె, ఖరగ్‌పూరు

నిందలనీ పొగడ్తలనీ ఒకేలా తేలికగా తీసుకోగల నిబ్బరం మీకెలా అలవడిందండీ రామలక్ష్మిగారూ?

మనని రెచ్చకొట్టే వారిని గురించి నవ్వేకంటే అంతసులభంగా రెచ్చిపోయే మన్ని చూసి నవ్వుకునేలా చేసే— సెన్సు ఆఫ్ హ్యూమర్— ఉంటే చాలు. ఆ నిబ్బరం అదే వస్తుంది.

ఎమ్. ఎమ్. డి, విశాఖపట్నం

సామెత లంటే ఏమిటి?

సుదీర్ఘమైన అనుభవాన్ని అతి సూక్ష్మంలో చెప్పేదే—సామెత.

ఎస్. ఎమ్. ఆర్, విశాఖపట్నం

మీ భవిష్యత్తు ఎలా వుంటుందని ఎదురు చూస్తున్నారు?

భవిష్యత్తును గురించి ఎదురు చూడ్డం కూడా ఎందుకు? అనుకున్న దానికంటె— తొందరగానే వస్తుందది రావుగారూ.

కె. వి. ఆర్, శ్రీకాకుళం

రచయితగా మీరు దేనికి ఎదురు చూస్తారు—పొగడ్త, తెగడ్త?

పొగడ్త లభ్యం కావచ్చు
తెగడ్త లభ్యంకావచ్చు—కాని
అభిమానం చూరగొన కల్గడమే
అన్నిటికంటే—మిన్న. అనుకుంటాన్నేను.

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

17 మార్చి, 1972 నాటి సాయంకాలం, 4—30కి, రాష్ట్రపతి భవనం మొగల్‌గార్డెన్స్‌లో టీ విందు ఒకటి జరిగిందిట. ఈ విందు ఇచ్చిన నారెవరో తెలుసా? 'లేడీ సరస్వతీగిరి'గారు అని 15—4—72 తేది 'మార్చ్ ఆఫ్ ది నేషన్' పత్రిక తెలుపుతోంది

ఆ పత్రికవారు బ్రిటన్‌లోని లార్డ్స్, లేడీల జాబితా ఇచ్చే 'బర్క్స్‌పీరేజ్' ఇంకా 'డెబ్రెట్' అనే పుస్తకాలని వెతికి చూశారట— కాని ఎక్కడా 'లేడీ గిరి' గారి పేరుగాని, లార్డ్‌గిరిగారి పేరుగాని కనిపించలేదుట..... (ముందు ముందు 'ప్రిన్స్' లేక 'ప్రిన్సెస్?' గిరి ఎవరయినా పార్టీ ఇస్తే మనస్తాబయి వెడదామని అనుకుంటున్నట్లు ఆ పత్రిక విలేఖరి అన్నారు....)

* * *

రాష్ట్రపతి భవనం గురించి మరొక వార్త. ఇది 22—4—72 తేది 'బ్లిట్స్' పత్రికలో పడినది.

కొంతకాలం క్రితం భారతదేశం రాష్ట్రపతిగారు యవ్వనం పెంపొందించుకొనేందుకని 14 రోజుల చికిత్స తీసుకున్నారుట.

దీనికర్చు? రు. 49,153ట.

దీనిని భరించిన దెవరు? తమిళనాడు ప్రభుత్వంట.....

* * *

ఆగస్టు 6, 1969 నాడు బొంబాయిలో ఒక అమ్మాయి పుట్టింది. పుట్టినప్పుడే ఆ బిడ్డకి అన్ని పళ్ళూ ఉన్నాయిట. జన్మవేళ తల్లి స్పృహ కోల్పోయిందిట. కాని శిశువు తనతల్లి బతకదని చెప్పిందట. అలాగే 10 నెలలో ఆమె పోయిందిట.

ఆమె ఎందరి భవిష్యత్తు జీవితాలని గురించో సరిగ్గా చెప్పగలదట. అందుకే ఆమె 'సంతోషీ మాత' అవతారం అని ఎందరో పూజిస్తున్నారుట.

ఆమె తండ్రిపేరు అశోక్‌కుమార్, ఆయన వయస్సు 24 మాత్రమే, ఆయన జబల్‌పూర్‌కి చెందిన వ్యాపారస్థుడుట. . . . .

* * *

అరవిందుడు తీవ్ర మతాభిమాని, అనవచ్చునా? అనవచ్చు, అన్నారుట కేంద్రవిద్యాశాఖమంత్రి శ్రీ నూరుల్‌హసన్.

అరవింద శతజన్మ దినోత్సవాలకి ప్రభుత్వం వారు రు. 40 లక్షలు మంజూరు చేశారుట. ఈ డబ్బంతా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత కింద ఏర్పడిన అరవింద శతజన్మదినోత్సవ జాతీయ సంఘానికి ఇవ్వాలని నిశ్చయించారుట.

ఇందులో 18 లక్షల రూపాయలు 'విడుదల' చేశారుట. అప్పటిమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్ గారు కాని, ఆయన వెళ్ళిపోయిన తర్వాత వచ్చిన శ్రీ నూరుల్‌హస్సన్‌గారు అరవిందుడి పేర నెలకొల్పే 'యువకేంద్రా'లలో ఆయన గ్రంధాలు చదువుతారు కాబట్టి, అవి మతప్రధానమయినవి కాబట్టి ఆ ధనం ఇవ్వటం వీలుకాదన్నారుట. . . .

జాతీయసంఘంలో ఇతర సభ్యులు డా. కరణ్ సింగ్, శ్రీమతి నందినీశతపతి, శ్రీ కొఠారి (యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు) మొదలయిన వారు. డా. కరణ్‌సింగ్ శ్రీ నూరుల్‌హస్సన్‌తో వాదిస్తూ ఉండగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధిగారు కల్పించుకుని డబ్బు 'విడుదల' అవాలని 'ఆర్డర్' వేయించారుట. . . . .

* * *

తాను చేయించిన శస్త్రచికిత్స సరిగా లేనందువల్లే ఒక అమాయక ప్రాణి జీవితం నష్టమయ్యిందన్న ఆవేదనతో ఓ లేడీ డాక్టరు ఆత్మహత్య చేసుకున్నదట. సెయింట్ ఆల్బాన్స్‌లో అల్బాన్స్‌సిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టరు ఉషారామకృష్ణ హార్లెకర్ అనే ఆమె ఓ ముగ్గురు పిల్లలతల్లయిన సయోలావోరవ్ అనే ఆమెకు ఏదో శస్త్రచికిత్స చేసిందట. తరువాత మిసెస్‌వోరవ్ చనిపోయిందట. ఈ చావు కేవలం తన అశ్రద్ధవలననే జరిగిందని ఉషారామకృష్ణ మధనపడి, తాను బ్రోమైడ్ ద్రవాన్ని శరీరంలోకి ఎక్కించుకుని, చనిపోయిందట. ఈ విషయాన్ని కూడా ఆమె ఓ వుత్తరంలో రాసిపెట్టిందట—టూ సెన్సిటివ్!! పాపం!! ●



అంతా మన మంచికే

సావిత్రి (భానుమతి) సీత (పద్మిని) అక్కాచెల్లెళ్ళు. చదువుకున్నారు. ఒకప్పుడు వారి తండ్రి పట్టాభిరామయ్య (నాగయ్య) బాగా బ్రతికిన వ్యక్తి. అతని భాగస్వామి ఫణిభూషణరావు (నాగభూషణం)వల్ల మోసపోయి ఆస్తి అంతా పోగొట్టుకున్నాడు. ఈ రహస్యం కుమార్తెలకు తెలియనివ్వకుండా దాచాడు.

తండ్రి పోయిన తర్వాత చెల్లెలు సీత భారమంతా సావిత్రి మీద పడుతుంది. ఫణిభూషణరావు నిజస్వరూపం తెలియక అతని ఆఫీసులోనే ఉద్యోగానికి చేరుతుంది సావిత్రి. అక్కడ జరిగే అవకతవకల్ని తన సామర్థ్యంతో పక్కబెడుతుంది.

సీత—ఫణిభూషణరావు కొడుకు రఘు (కృష్ణ)ని ప్రేమిస్తుంది. తన కొడుకు రఘు—సీతను ప్రేమిస్తున్నాడని తెలుసుకున్న ఫణిభూషణరావు, సావిత్రిని, సీతని ఆ వూరి నుంచి పంపించి వెయ్యటానికి పథకం వన్ని నాగరత్నమ్మ (ఋష్యేంద్రమణి)ని కబురంపుతాడు. ఆమె సావిత్రి- సంగీతం టీచరు ఉద్యోగం యిస్తానని, తన మహిళా కళా మండలికి తీసుకు వెళుతుంది. సావిత్రి అది వ్యభిచార గృహమని గ్రహించి — అక్కణ్ణించి తప్పించుకునే ప్రయత్నంలో నాగరత్నమ్మ తల పగుల గొడుతుంది. ఆ నేరం మీద సావిత్రిని అరెస్టు చేస్తారు. శిక్ష విధిస్తారు.

అక్క గురించి ఒక ప్రక్క పరితపిస్తూ, మరో ప్రక్క ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్న సీతను — కృష్ణగోపాల్ (కృష్ణంరాజు) అనే యువకుడు బలాత్కరించబోతాడు. ఆ సమయానికి రఘు అక్కడికి వచ్చి సీతను కాపాడి యింటికి తీసుకు వెళతాడు.

ఈలోగా కృష్ణగోపాల్ కుయుక్తితో ఫణిభూషణరావునీ, సంఘసేవికనని చెప్పుకునే అతని భార్య లీలారావు(సూర్యకాంతం)ని ఆకర్షించి — వారి అమ్మాయి శారద (సుమ)ను వివాహమాడతానని వాగ్దానం చేసి ఆ యింటే మకాం వేశాడు. ఫణిభూషణరావు దంపతులు యీ సంబంధం తమ అదృష్టంగానే భావిస్తారు. కృష్ణగోపాల్‌కి తన చెల్లెలు శారదను యివ్వబోతున్నారని విన్న రఘు మండిపడతాడు.

అంతేకాదు; కృష్ణగోపాల్ చెల్లెల్ని తను పెళ్ళిచేసుకోవాలనే నిబంధన అతన్ని మరింత స్తబ్ధుణ్ణి చేస్తుంది. ఏంచేస్తాడు? గత్యంతరం లేదు. శారదకు మూడో నెల.

సరిగ్గా ఆ టైముకి సావిత్రి జైలు నుంచి విడుదలయి తన అద్భుతచాతుర్యంతో యీ సమస్యల్ని పరిష్కరించిన విధానం ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ప్రస్తుత సమాజంలో మగదిక్కులేని ఆడవాళ్ళు నీతి, నిజాయితీలతో బ్రతకాలనుకున్నప్పుడు — వారు ఎదుర్కోవలసిన యిబ్బందులు ఎలా ఉంటాయో తెలియజెప్పే ప్రయోజనాత్మక చిత్రం 'అంతా మన మంచికే!'

పద్మశ్రీ భానుమతీరామకృష్ణ యీ చిత్రంలో ముఖ్యభూమిక పోషించడమే గాక—సాంకేతికంగా పలుశాఖల్ని నిర్వహించే బాధ్యతను చేపట్టారు. కథ, స్క్రీన్ ప్లే, మాటలు, సంగీతం, దర్శకత్వం — ఇన్ని నిర్వహించారు భానుమతి. ఈ చిత్రంలో ఆమె పాడిన ఆరుపాటలూ ఆణిముత్యాలు.

ఏప్రిల్ 19న నవయుగ ఫిలింస్ ద్వారా విడుదలయి, విజయవంతంగా నడుస్తున్నది.



'అంతా మన మంచికే'లో భానుమతి.



'వంశోద్ధారకుడు'లో కాంచన, శోభన్‌బాబు, బేబీ రాణి.

వంశోద్ధారకుడు

పిల్లలకోసం తాపత్రయపడే శ్రీనివాసరావు భార్య ప్రసవించలేక కన్ను మూసింది. ఆ వార్త విన్న శ్రీనివాసరావు మెట్ల మీదనుంచి జారి పడి దాంపత్యజీవితానికి అర్హతను కోల్పోతాడు. శ్రీనివాసరావు కోచ్ చేస్తున్న ఫ్లయింగ్ క్లబ్‌లో అమర్ అనే యువకుడు వైమానిక శిక్షణ పొందుతున్నాడు. ఆ వూళ్ళోనే గౌరి అనే అందాలరాశి కూడా ఉంటోంది. అమర్, గౌరిల పరిచయం కలహంతో ప్రారంభం అయ్యి క్రమేణా ప్రణయంగా మారుతుంది. పెళ్ళి కాకుండానే వారిరువురూ ఒక వర్షపు రాత్రి కలుస్తారు. వారి వివాహానికి అమర్ తల్లిదండ్రులు అంగీకరిస్తారు. విధి ఏ క్షణంలో ఎలాంటి విచిత్రం కల్పిస్తుందో ఎవరికి తెలుసు ?

రిపబ్లిక్ దినోత్సవ వేడుకల సందర్భంగా ఢిల్లీలో జరిగే వైమానిక విన్యాసాల్లో పాల్గొని ప్రథమ బహుమతితో వస్తున్న అమర్ విమానం ప్రమాదానికి గురి అయింది. అప్పటికే గర్భిణిగా ఉన్న గౌరి అమర్

నిర్వతిని ప్రకూడ వార్త వినగానే అత్మ హత్యకు పాల్పడింది. అయితే శ్రీనివాసరావు అద్భుతుని — విశాల హృదయంతో ఆమె కళంకాన్ని తాను స్వీకరిస్తానని, ఆమెకు పుట్టబోయే బిడ్డకు తాను తండ్రినవుతా నని — ఆమె మనసు, శరీరం అమర్‌కే చెందినా — లోకంకోసం తామిద్దరు నామ మాత్రంగా భార్యా భర్తలుగా వుందామని, ఆమెను తన యింట్లో దేవాలయంలో వున్నంత పవిత్రంగా వుంచుతానని వాగ్దానం చేసి భార్యగా స్వీకరించాడు.

విమానంనుంచి సముద్రంలో పడిపోయిన అమర్ స్పృహలేని స్థితిలో పల్లెయులకు దొరుకుతాడు. వారు అతన్ని రక్షిస్తారు. గౌరి మగబిడ్డను ప్రసవిస్తుంది. గౌరి మరణించినట్లు ఆమె తల్లి అమర్‌తో అబద్ధం చెపుతుంది. అమర్ ఆలోచనలు గౌరిని బాధిస్తున్నా—శ్రీనివాసరావు ఆప్యాయతలో— నానిలో అమర్‌ని చూసుకుంటూ జీవితాన్ని గడుపుతోంది.

గౌరిని భార్యగా పొందలేకపోయినా, ఆమెతో ఆ ప్రదేశాల పాత జ్ఞాపకాలకోసం ఆ వూరు వచ్చిన అమర్‌కి నానితో విడదీయరాని స్నేహం ఏర్పడుతుంది. ఒకరోజు నానిని వెతుక్కుంటూ వచ్చిన గౌరి అమర్‌ని చూసి అప్రతిభురాలవుతుంది! ఆ తర్వాత ఏమవుతుంది అన్నది దర్శకుడు శ్రీ పి. సాంబశివరావు ఎంతో ఆసక్తిదాయకంగా చిత్రించారు. శ్రీనివాసరావుగా యస్. వి. రంగారావు, అమర్‌గా శోభన్‌బాబు, గౌరిగా కాంచన, నానిగా బేబి డాలీ నటించారు.

యస్. ఆర్. నంది సంభాషణలు, వి. యస్. ఆర్. స్వామి ఛాయాగ్రహణం, ఘంటసాల సంగీతం, కోటగిరి గోపాలరావు కూర్పు నిర్వహించిన యీ చిత్రాన్ని శ్రీ ఏ. యస్. ఆర్. ఆంజనేయులు నిర్మించారు.

లక్ష్మీ ఫిలింస్ ద్వారా యీ చిత్రం ఏప్రిల్ 21 న విడుదలయి విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నది.

—మోహన్ కుమార్

మీనాకుమారి చివరి కోరిక!

వహీదారెహమాన్‌కి పిక్చర్స్ లేవా?

మీనాకుమారి మరణించటానికి ముందు నర్సింగ్‌లో చేరినపుడు భర్త కమల్ అమ్రోహికి కబురు పంపింది. చూడాలని వుందని రమ్మనమని చెప్పింది. అపుడామె ఎంతో బలహీనమయిన స్థితిలో ఉంది. మంచం పక్కనే కూచున్న భర్తతో 'చందన్, నేను ఎక్కువ కాలం బ్రతకను. ఇపుడు నాతో ఒక ప్రగాఢమయిన కోరిక బలపడుతున్నది. నేను చనిపోయే ముందు నీ ఒడిలో, ప్రాణాలు వదలాలని ఉంది. అదే నా చివరి కోరిక!' అన్నది.

మీనాకుమారి— భర్తను చందన్ అనే పిలుస్తుంది ఎప్పుడూ. అమ్రోహి—ఆమెను మంజూ అని పిలుస్తారు. అయితే ఆఖరిక్షణాలో మీనాకుమారి భర్త కౌగిలిలో పోలేదు కాని ఆయన సాన్నిధ్యంలోనే మరణించింది.. డాక్టర్లు చెయ్యవలసిందంతా చేశారు. ఆమెను బ్రతికించటం కోసం శాయశక్తులా పాటు పడ్డారు. అయినా, ప్రయోజనం లేకపోయింది.

* * *

మీనాకుమారి 1952 లో కమల్ అమ్రోహిని వివాహం చేసుకుంది. ఆమెది ప్రేమ వివాహం. పెళ్లి అయిన ఆరేళ్ల తర్వాత భర్త యిల్లు వదలి బయటికి వచ్చేసింది— యిక మళ్లీ ఎప్పుడూ వెళ్లని పరిస్థితుల్లో... మీనా అటువంటి నిర్ణయం తీసుకోవటానికి కారణం ఏమిటి? అమ్రోహితో ఆమె వివాహం సరిపడకనా? లేక ఆమెను ఏమయినా బాధ పెడుతున్నాడా? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నం అయ్యాయి.

'కొందరు స్వార్థపరులు, మీనాను తమ అవసరాల కోసం వినియోగించుకోవటానికి మా మధ్య మనస్పర్థలు కలిగేలా చేశారు. మీనా అగ్రశ్రేణి తార అయ్యాక, ఆమె రెమ్యూనరేషన్ విపరీతంగా పెరిగాక కొందరు ప్రబుద్ధులు అసూయ చెందారు. ఆమె సంపాదనలో భాగం కోసం యీ పనికి తల పడ్డారు' అన్నారు అమ్రోహి. ఇటువంటి పనికి తలపడిన వ్యక్తులు కొందరు నిర్మాతలు.

ఆమెను తమ చిత్రాలలో నటింపచేసుకోవటం కోసం వాళ్ళు, మీనా బంధువులతో కలసి— ప్రేమికులయిన భార్యాభర్తల మధ్య స్పర్థలు సృష్టించారు. తను కింద పడిపోతున్నాననీ, తప్పు దోవన నడుస్తున్నాననీ వేరయిన కొద్దికాలం తర్వాత మీనా గుర్తించి గ్రహించింది.

భర్త నుంచి వేరుపడినా, ఆయనంటే ఎంతో గౌరవమూ, ప్రేమా ఉన్నాయి ఆమెకి. తనకి సహాయం కావలసి వచ్చినప్పుడూ, జబ్బున పడినపుడూ భర్తను జ్ఞాపకం పెట్టుకుంటూ ఉండేది మీనా.

1958లో వారు ఆరంభించి కొంతకాలంగా నిలిచిపోయిన 'పకీజా' చిత్రం పూర్తి చేయమని భర్తను తన యింటికి పిలిచి చెప్పింది. ఆతర్వాత నుంచి వారు తరచూ కలుస్తూ ఉండేవారు. గడచిన సంవత్సరాలలోని విషాద గతం గురించి చర్చించలేదామె అమ్రోహితో. పకీజా పూర్తి అయింతర్వాత—అమ్రోహి స్నేహితులు ఆయన్ని మీనాకుమారిని, యింటికి తీసుకు రమ్మన్నారు. ఆమెకు గతం జ్ఞాపకం వచ్చి బాధ పడటం ఆమె ఆరోగ్యానికి మంచిది కాదని అమ్రోహి తన యింటికి తీసుకురాలేదు. అయినా వారిద్దరూ రోజూ ఎక్కడో ఒకచోట కలుస్తూనే ఉండేవారు.

మీనా జీవితంలోని చివరి దినాలు ఎంతో దుర్భరంగా గడిచాయి. జీవితం జీవించటానికే, సుఖించటానికే! అనే సిద్ధాంతం మీద బ్రతికింది. ఆమె ఇవాళ లేనిలోటు ఆమె భర్త కమల్ అమ్రోహి కన్న—చలన చిత్ర పరిశ్రమకు తీరనిది.

* * *

ఈ మధ్య వహీదారెహమాన్ పిక్చర్స్‌లో కన్న— ఫంక్షన్స్‌లోను పార్టీల్లోనూ ఎక్కువగా కనిపిస్తున్నది. అని ఒక బొంబాయి విలేఖరి కామెంట్ చేశాడు. ప్రతిభావంతురాలయిన ఈ చక్కని నటికి ఇవాళ పిక్చర్స్ లేకపోవటం శోచనీయం.

—మోహన్ కుమార్

వెండితెరకి ఒక కొత్త కానుక
నటి రేణుక



'నా ప్రతిబింబాన్ని ప్రేమిస్తాను'

✱ 'నేను డాక్టర్ని అవుదామనుకుంటే, విధి నన్ను యాక్టర్ని చేసింది', అంది వర్ధమానవనటి రేణుక. అది ఎలా సంభవించిందో మీకు తెలియాలిగా.

'ఎస్. ఐ. ఇ. టి. కళాశాలలో పి. యు. సి. చదువుకునే రోజులవి. ఒక రోజు మావయ్య నమఃశివాయం వచ్చి ఎం. జి. ఆర్ తో నటిస్తావా? అని ప్రశ్నించాడు. నేను వుక్కిరి బిక్కిరి అయ్యాను. వేళాకోళంగా అడుగుతున్నాడేమోనని భ్రమపడ్డాను. కానీ ఆయన చెప్పింది నిజమని రంగువూసిన తర్వాత తెలుసుకున్నాను. అలా ప్రారంభమైంది, నా నటజీవితం' అని చెప్పింది రేణుక.

ఎం. జి. ఆర్. తో నాటకం

ప్ర: మీరు నటించిన ఆ చిత్రంపేరు?

జ: అది సినిమా కాదు. నాటకం, బాగా రక్తికట్టింది. నాకు మంచిపేరు వచ్చింది. అప్పుడు నాలో సినిమాల్లో నటించాలి అన్నకోరిక కల్గింది,

ప్ర: మీ కోరిక నెరవేరిందా?

జ: 1965 లో తీరింది. 'మన్ని నమగ' కన్నడ చిత్రంలో నటించాను. దానికి అవార్డు కూడా వచ్చింది.

ప్ర: మీకు కన్నడం వచ్చా?

జ: నా మాతృభాష అదే. నేను పుట్టింది బెంగుళూరులోనే.

ప్ర: మీకు తెలుగు చిత్రరంగంలో ప్రవేశం ఎలా దొరికింది?

జ: ఫల్గుణా అధినేత రాఘవగారికి, నృత్య దర్శకుడు రాజకుమార్ నన్ను పరిచయం చేశారు. వాళ్ల చిత్రాలన్నింటిలో నటించాను.

నటిస్తూ చదవటం కష్టం

ప్ర: పి. యు. సి. చదువుకి నామం పెట్టారా?

జ: అవును. చిత్రాల్లో నటిస్తూ, చదవడం కష్టమనిపించింది.

ప్ర: మీరు ఎన్ని భాషల్లో నటిస్తున్నారు?

జ: తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం చిత్రాల్లో నటిస్తున్నాను.

ప్ర: మీకు తెలుగు వచ్చా?

జ: చదువగలను. వ్రాయలేను. ధారాళంగా మాటాడగలను. నా డైలాగును నేనే చెప్పగలను.



'అలాంటి దృశ్యాల్లో నటించడం కన్నా వస్త్రులు ఉండటమే నయం'

ఫలానా అంటే కుదరదు

ప్ర: మీకు ఏలాంటి పాత్రలంటే యిష్టం?

జ: నటికి ఫలానా అంటూ వుండడం మంచిది కాదు.

అంటే 'ముద్దు' పెట్టుకునే దృశ్యాల్లో కూడా, మీరు...

అలాంటి దృశ్యాల్లో నటించడంకన్నా వస్త్రులు వుండటమే నయం.

ప్ర: భవిష్యత్తుపై మీ అభిప్రాయం?

జ: మరుక్షణం ఏం జరుగుతుందో చెప్పలేం. అలాంటప్పుడు రేపు మంచి జరుగుతుందా, చెడు జరుగుతుందా అని ఎలా తెల్పగలమండీ, శ్రేయోభిలాషులు మంచి జరుగుతుంది అని దీవిస్తూ వున్నారు. దేనికయినా కాలం కలిసి రావాలి గదా.

పాత్రకి న్యాయం చేస్తాను

ప్ర: మీ అభిమాన నటీనటు లెవరు?

జ: భానుమతి, సావిత్రిగార్లు.

ప్ర: వాళ్ళను యిమిటేట్ చేస్తారా?

జ: అంతశక్తి నాకు లేదు వాళ్ళు మహానటీమణులు. నా శక్తికి తగ్గ విధంగా నాకిచ్చిన పాత్రకి న్యాయం చేస్తాను.

ప్ర: మీరు ఎవర్నైనా ప్రేమించారా?

జ: నా ప్రతిబింబాన్ని ప్రేమిస్తాను.

ప్ర: పెండ్లి ఎప్పుడు చేసుకుంటారు?

జ: దైవం నిర్ణయించినప్పుడు, పెండ్లి



ప్రొద్దుటి తాజాతనము

గంటల గంటలకొద్దీ

● ప్రాతః కాలపు అభినవ చైతన్యాన్ని స్నానం అయిన తరువాతకూడా గంటలకొద్దీ వుంచుకోండి. పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్కతో.

భారతదేశంలో విస్తారంగా అమ్ముడయే టాల్క్ కోమలమైన పరిమళం వస్తూనే వుంటుంది.

పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్ చర్మపు తేమను పీల్చుకుంటుంది. సన్నిహితమైన లాలిత్యాన్ని కల్గించి మండు వేసవికాలంలో ఉక్కపెట్టేటప్పుడు కూడా చల్లదనాన్ని నవచైతన్యాన్ని సువాసనను మీకు కలిగిస్తుంది. ఏటికేడాది అన్ని కాలాలలోను మీరు వుపయోగించగల టాల్క్.

3 సైజులలో లభిస్తుంది:
ఫ్యామిలీ – లార్జి – మీడియమ్.



పాండ్స్

డ్రీమ్ ఫ్లవర్ టాల్క్

మీ శాహతుకు మృదువైన లక్జరీ టాల్క్

చెస్‌బ్రో-పాండ్స్-ఇన్‌కార్పొరేటెడ్.
(పరిమిత బాధ్యతతో U.S.Aలో స్థాపితము!)

...నటి రేణుక

యోగం వచ్చినప్పుడు...

ఉపనాయిక పాత్ర

ప్ర: ఇప్పుడు ఏ చిత్రంలో నటిస్తున్నారు?

జ: 'మేనకోడలు'లో ఉపనాయికగా నటిస్తున్నాను. మంచి పాత్ర నిచ్చారు నిర్మాత సుసీల్ చౌదరిగారు. బాగానే చేశాను అనుకుంటున్నాను. అయినా తీర్పు నివ్వవలసింది ప్రేక్షకులు గదా!

ప్ర: మీకు డ్యాన్సు వచ్చా?

జ: వెస్టరన్, భరతం వచ్చు.

దేవుడిమీద నమ్మకం

ప్ర: మీకు దైవంమీద నమ్మకం వుందా?

జ: శివుని ఆజ్ఞ లేనిదే చీమయినా కుట్టదంటాను, నేను.

ప్ర: మీకు సినిమాల్లో వేషాలు రాకపోతే...

జ: నా దురదృష్టానికి చింతిస్తాను. మంచిరోజుకోసం నిరీక్షిస్తాను.

ఆశ్చర్యకరమైన సంఘటన

ప్ర: మీకు సడన్ సర్‌ప్రైజ్ నిచ్చిన సంఘటన ఏదయినా వుందా?

జ: నాకు హిందీ చిత్రంలో మాలా సిన్హాకి చెల్లెలి పాత్ర లభించడమే. కలలో కూడా వూహించని విషయం యిది. ఎడిటర్ కమ్ డైరెక్టర్ [illegible] గారు నాకు యీ అవకాశాన్ని యిచ్చారు.

— ఇంటర్వ్యూ: శ్రీనివాస్ ●

సినిమా

ఏకాంత మండపంలో

కృష్ణ — జ్యోతిలక్ష్మి

ధైర్యసాహసాలకు పెట్టింది పేరు రాజేష్. అతగాడ్ని వాంఛించింది జ్యోతి. తన మనస్సులోని కోరికను రాజేష్‌కు తెలపడం ఎలా? రాజేష్ యింటి దగ్గరే పొంచివుండి, అతడ్ని వెంబడించింది. తన కారు చెడిపోయినట్టు అబద్ధమాడి, అతగాడిని లిఫ్ట్ అడిగింది.

'సరే పదండి, మీరెక్కుతారా లేక నన్నెక్కించమంటారా' అంటూ మోటార్ బైకును స్టార్ట్ చేశాడు, రాజేష్. జ్యోతిని ఎక్కించుకున్న రాజేష్ వూరి చివరన మోటార్‌బైకును ఆపాడు. 'ఇంతకి మీ ఫ్రెండ్ వుండేదెక్కడ? ఎలా వుంటాడు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు రాజేష్. 'అతడు చాలా అందంగా వుంటాడు, చక్కగా మాట్లాడి, కవిత్వం చెపుతాడు, మోటారుబైకును స్పీడుగా డ్రైవ్‌చేస్తాడు' అంది జ్యోతి. 'మరి నే వెళ్లొస్తా,' అన్నాడు రాజేష్. 'వచ్చింది వెళ్లటానికా?' అంది చిలిపి చిన్నారి జ్యోతి. ఆకాశం వురుములు మెరుపులతో గర్జిస్తూ వుంది. 'వర్షం వచ్చేట్టుంది. రండి, ఆ మండపంలోకి వెడదాం' అంటూ ఏకాంత మండపానికి దారి తీసింది జ్యోతి రాజేష్ ఆమెను అనుసరించాడు. 'కట్' అన్నారు దర్శకుడు కె. ఎస్. ఆర్. దాస్. ఈ దృశ్యం ఎస్. ఆర్. కంబైన్స్ వారి 'హంతకుల — దేవాంతకులు' చిత్రంలో కనిపిస్తుంది. రాజేష్‌గా కృష్ణ, జ్యోతిగా జ్యోతిలక్ష్మి నటించారు. ఎస్. వి. సుబ్బరాజు, ఎం. కె. రాధలు నిర్మించే యీ చిత్రం అన్నపూర్ణా ద్వారా విడుదలవుతుంది. ఈ చిత్రంలో నాగేష్ ఒక ముఖ్య భూమికను నిర్వహించడం విశేషం.



'మేనకోడలు'లో జమున, కృష్ణ.

* * *

ప్రస్తుతం నాగేష్ అనేక తెలుగు చిత్రాల్లో నటించడానికి అంగీకరించారు. నాగేష్ రన్నింగ్ క్యారెక్టరు వేసి విడుదలయ్యే మొదటి చిత్రం 'హంతకులు—దేవాంతకులు' అవుతుంది.

రాజబాబు

కలలో లక్ష్మీఛాయ

రాజబాబు ఒక లంచ్‌హోంలోకి వెళ్లాడు. ఆకలితోవున్న బాబు తన కిష్టమొచ్చినంత

సినిమా డైరీ

● సుజాతాలక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్ వారి తాతా సాంఘిక చిత్రం 8 రీళ్లు తయారైంది. కె. హేమాంబరధరరావు దర్శకుడు.

● అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్‌వారి [illegible] చిత్రం 12 రీళ్లు తయారైంది. ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు.

● త్రివేణి ప్రొడక్షన్స్ వారి 'బడిపంతులు' 5 రీళ్లు తయారైంది. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

● మాధవ్‌రాజ్ పిక్చర్స్‌వారి 'మావూరి మొనగాళ్లు' మే 5న కళ్యాణీ పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది. విజయ్ దర్శకుడు.

● సుందరం మూవీస్‌వారి 'ఊరికి ఉపకారి' 8 రీళ్లు తయారైంది. కె. ఎస్. ఆర్. దాసు దర్శకుడు.



అతనంటే నాకుప్రాణం. అతన్తో ఎట్లాచెప్పేది?
50g
Binaca
Binaca
Green

తిన్నాడు. తన్నా లాగాడు. అతడి దగ్గర డబ్బులు లేవు (బిల్లు యివ్వడానికి) రాజబాబును చీకటి కొట్లో (పామాన్నకొట్టు) బంధించారు. త్రాగిన మైకంలో వున్న బాబుకి ఒక వింత కల వచ్చింది. ఆ కలలో అప్సరసలాంటి అందగత్తె కనిపించింది. కనిపించి వూరుకుందా? ఆడుతూ, పాడుతూ తన్ను దరిజేరమని బాబును పిలిచింది.

చూడగానే కైపెక్కించే చుక్కనురా
తాకగానే ఝల్లనిపించే పిల్లనురా
పొంగే వయసును, లొంగని మనసును
నీకే యిస్తా, ఇలా, ఇలా రా

అని పిలిచిన ఆ వన్నెల వినవక రను, రాజబాబు కౌగలించుకున్నాడు. కళ్ళు తెరచి చూచాడు. అక్కడ అతివ లేదు. ఆనందమూ లేదు. 'కట్' అన్నారు దర్శకుడు జానకీరాం. ఈ దృశ్యం శ్రీరాం ఫిలిమ్స్ వారి 'నిజం నిరూపిస్తా'లో కనిపిస్తుంది. కలలో కనిపించిన కన్నెపిల్లగా హిందీ నటి లక్ష్మీఛాయ నటించింది. ఈస్ట్మన్ కలర్‌లో నిర్మితమవుతున్న యీ చిత్రంలో కృష్ణ, విజయలలిత, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, నాగయ్య, రావుగోపాలరావు, మిక్కిలినేని, జ్యోతిలక్ష్మి, జూనియర్ కాంచన, హెలెన్ ముఖ్య పాత్రధారులు. అనేక కన్నడ చిత్రాలకు దర్శకత్వం, ఛాయాగ్రహణం నిర్వహించిన జానకీరాం

సినిమా

నిర్మాణ, దర్శకత్వాన్ని, [illegible] చేపట్టిన చిత్రమే 'నిజం నిరూపిస్తా'. శ్రీ ఫిలింస్ విడుదల.

శ్రీరామునిఅవతార సమాప్తి

యమధర్మరాజు విప్రరూపమున వచ్చాడు. వైకుంఠమునకు రమ్మని శ్రీరాముని కోరాడు. 'ఆంజనేయుడ్ని వదిలి రాలేను,' అన్నాడు దశరథ తనయుడు. ఇంతలో దుర్వాసుడు రాముని దర్శనార్థమై వచ్చాడు. తన స్వామివారి ప్రసంగమునకు అంతరాయం కలగరాదు అన్న భావంతో ఆ మునీంద్రుని ఆపాడు. కోపోద్రిక్తమానసుడైన దుర్వాసుడు శపించడానికి కమండలము ఎత్తబోయాడు. ఆంజనేయుని పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యి అయినది.

రఘువంశ రక్షణార్థము, శ్రీరామ, యమధర్మరాజుల ప్రసంగమునకు భంగం కలిగించాడు హనుమంతుడు. నియమానుసారంగా అంజనేయునికి దేశ బహిష్కార దండన విధించాడు శ్రీరాముడు. తనకున్న ఆ ఒక్క పాశముకూడా తెగిన తర్వాత, తను వుండడం నిరర్థకం అని యెంచి అవతారం చాలించాడు శ్రీరాముడు. రామావతారము ముగిసినది. అటుపిమ్మట శ్రీమన్నారాయణుడు శ్రీ కృష్ణావతారం ఎందుకు దాల్చవలసి వచ్చింది? దేశ బహిష్కృతుడైన ఆంజనేయుడు ఏం చేశాడు? అన్న విషయాలని వచ్చేవారం రాస్తాను. ఈ వుదంతం పూర్ణిమా పిక్చర్స్ వారి 'శ్రీ కృష్ణాంజనేయ యుద్ధం'లో కనిపిస్తుంది. శ్రీరామ ఆంజనేయులుగా ఎన్టీరామారావు, రాజనాల నటించారు. సత్యభామగా వాణిశ్రీ నటించింది. ఈ పౌరాణిక చిత్రంలో 8 పాటలు, 22 పద్యాలు వున్నాయి. డి.ఎన్. రాజు నిర్మించిన ఈ చిత్రానికి సి.ఎస్. రావ్ నిర్దేశకుడు. తారకరామ విడుదల.

మీకు తెలుసా?

ప్రముఖనటి మీనాకుమారి చెల్లెలు మధు ఒక కారును తస్కరించి పట్టుబడిందట. గతంలో ఒకసారి ట్రాన్సిస్టర విషయంలోకూడా యీమె తన హస్తలాఘవాన్ని ప్రదర్శించిందట.

'దొరా' చిత్రం తమిళంలో నిర్మించబడుతుంది.


రాజకపూర్ తమ్ముడు శశికపూర్‌కి 'షర్మిలీ' విజయంతో డిమాండు పెరిగింది. ఇప్పుడు 3 కొత్త చిత్రాలకు సంతకం చేశాడు.

మరాఠీ ఫిలిమ్స్ అవార్డులను తమిళ నటుడు శివాజీగణేశన్ అందచేస్తారట. ఈనెల 30న బొంబాయిలో బహుమతి ప్రదానం జరుగుతుంది.

ప్రముఖ దర్శకుడు వి. పుల్లయ్య ప్రభుత్వ అతిథిగా ఏప్రిల్ 21న మాస్కో వెళ్ళారు. 10 రోజులు పర్యటించి వస్తారు.


నాయక పాత్రల్లో కృష్ణంరాజు

'నన్ను పరిశ్రమకి కథానాయకుడిగా పరిచయం చేసిన శ్రీ ప్రత్యగాత్మను నేను ఏన్నటికీ మరువలేను. 'చిలకా గోరింకా'



'శ్రీకృష్ణాంజనేయ యుద్ధం'లో వాణిశ్రీ, రామారావు.


కుటుంబ సమేతంగా చూడండి!
ఒకే బస్సులో ప్రయాణించిన పలురకాలైన కుటుంబాలకు
అనేక పుణ్యక్షేత్రాల యాత్రలో కలిగిన అపూర్వ అనుభవాలు
చిత్రించే అద్భుత చలన చిత్రం....
శ్రీ విజయరాణి పిక్చర్స్
తిరుపతి-కన్యాకుమారి యాత్ర
(పూర్తి పంచరంగుల చిత్రం)
కెమెరా సంగీతం ఆర్టు
W.R.సుబ్బారావు • A.A.రాజ్ • గంగా
కథ, డైరెక్షన్
A.P.నాగరాజన్
మాటలు-పాటలు
శ్రీ శ్రీ
ఆంధ్ర, సీడెడ్, నైజాం : విజయా కంబైన్స్ రిలీజ్
VIJAYA



దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ మూర్తిరాజుగారిని నిర్మాత డి. వి. ఎస్. రాజు సత్కరించిన సందర్భంలో తీసిన చిత్రం. రామబ్రహ్మం, ఆనందమోహన్, వి. బి. రాజేంద్ర ప్రసాద్‌లని కూడా చిత్రంలో చూడవచ్చు.

చిత్రం విడుదలైన తర్వాత నేను విభిన్న పాత్రలను పోషించాను. ప్రజాదరణ, పరిశ్రమ ఆదరణ, వుండడంవల్లనే నేను నిలబడగలిగాను' అన్నారు 'బడిపంతులు' సెట్లో కృష్ణంరాజు.


ముమ్మందు మీరు కథానాయకుని పాత్రను పోషించరా? అని ప్రశ్నించాము. నాకు యిప్పుడు నాల్గయిదు చిత్రాల్లో నాయక పాత్రలే దొరికాయి. రెండింటిలో జమునగారి కాంబినేషన్. ఒకదాంట్లో చంద్రకళ కాంబినేషన్. 'శ్రీ పూర్ణా మూవీస్ నిర్మిస్తున్న చిత్రానికి ప్రత్యగాత్మగారు దర్శకులు కావడం నా అదృష్టం. నాచేత

సినిమా

కథానాయకుడి వేషం వేయించిన ప్రత్యగాత్మగారివద్ద మళ్ళీ నేను నాయక పాత్రను పోషించడం ... నాలో కొత్త ఆశల్ని పురికొల్పుతున్నది' అన్నారు కృష్ణంరాజు.

అర్హతలువున్న నటుడు

ఒక నాయకుడికి కావలసిన అన్ని అర్హతలు కృష్ణంరాజుకు వుండబట్టే ప్రత్యగాత్మలాంటి ప్రముఖ దర్శకుడు ఆనాడే హీరో ఛాన్సు ఇచ్చి ప్రోత్సహించారు.



'బంగారుబాబు' అవుట్‌డోర్‌లో అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ, నిర్మాత రాజేంద్రప్రసాద్.

'బంగారుతల్లి' విడుదలైన తర్వాత శ్రీ కృష్ణంరాజు బహుముఖ ప్రజ్ఞావంతుడు అన్న పేరును సంపాదించారు. ఇప్పుడు హీరో అవకాశాలు వస్తున్నాయి.

మంత్రికి సినిమా ప్రముఖుల సన్మానం

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ మూర్తిరాజు మద్రాసు వచ్చిన సందర్భంలో ఆయన్ని ఏప్రిల్ 14వ స్థానిక అశోకా హోటల్‌లో సినిమా ప్రముఖులు కొందరు ఘనంగా సత్కరించారు.



హీరో కృష్ణ తమ్ముడు, శ్రీ పద్మాలయా మూవీస్ నిర్మాత అయిన శ్రీ జి. ఆదిశేషగిరిరావు వివాహ సందర్భంలో తీసిన చిత్రం. వధువు చి. సౌ. లలితా ప్రమీల.

'సీటికీ మాటికీ ప్రభుత్వం, ప్రభుత్వం అంటూ మాపై భారాన్ని త్రోయడం మాని, పరిశ్రమ తరఫున యేదేని మంచిని చెయ్యడానికి పూనుకోవడం ఉచితం' మాటల్లోగాక చేతల్లోగూడా కనిపించాలి, అన్నారు కూడా.

'ఒక నటుడు ఒక చిత్రం డబ్బును తనది కాదనుకుంటే, నిర్మాతలు కొంత ధనాన్ని యివ్వదల్చుకుంటే, హైదరాబాదులో పూనా ఫిలిం ఇనిస్టిట్యూట్‌లాంటి సంస్థను స్థాపించవచ్చు. తద్వారా కొత్త ట్యాలెంటుకు అవకాశం కలిగించవచ్చు' అని సలహా యిచ్చారు మూర్తిరాజుగారు.

హోటల్ అశోకాలో జరిగిన యీ సమావేశానికి ప్రముఖ నటుడు శ్రీ ఎన్టీరామారావు అధ్యక్షత వహించారు. నిర్మాత డి. వి. ఎస్. రాజుగారు మంత్రిగారి ప్రజాసేవను, త్యాగనిరతని, మంచి మనస్సును సోదాహరణంగా వివరించారు. నిర్మాత పుండరీకాక్షయ్య వందన సమర్పణ గావించారు.

పద్మశ్రీ పిక్చర్స్ కలర్ చిత్రం


'ప్రేమించి చూడు', 'సిరిసంపదలు' చిత్రాలను నిర్మించిన పద్మశ్రీ పిక్చర్స్ చాలా కాలం తర్వాత అక్కినేని నాయకత్వంలో ఈస్ట్మన్ కలర్ చిత్రాన్ని ప్రారంభించారు. ఇప్పటికే నాలుగు సెట్లలో పని జరిగింది.



వధువు: కృష్ణ, చెల్లెలు టి. సి. లక్ష్మీసుశీలాదేవి, వరుడు : వి. సూర్యనారాయణ.

ఊటిలో నాలుగు పాటల చిత్రీకరణ కూడా పూర్తయింది. జూన్‌లో ఆఖరి షెడ్యూలు జరుగుతుంది.

పై చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచన్ను, మహదేవన్ సంగీతాన్ని, కె. ఎస్. ప్రసాద్ ఛాయను నిర్వహిస్తున్నారు నాయక నాయికలుగా అక్కినేని, వాణిశ్రీ నటిస్తున్నారు. అగ్రశ్రేణి నటులు ఎస్వీ రంగారావు, జగ్గయ్య, గుమ్మడి, శాంతకుమారి, రాజబాబు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు 'సుపుత్రుడు' నాయిక లక్ష్మి వేస్తున్నది చిన్న వేషమే కానీ ఆ వున్న వేషంలో తన సత్తాని నిరూపించింపట వి. వెంకటేశ్వర్లు నిర్మిస్తున్న యీ చిత్రానికి సి. పుల్లయ్య : దర్శకుడు. శ్రీఫిలింస్ విడుదల.



పెళ్ళిలో కృష్ణతో [ముచ్చటిస్తున్న అక్కినేని నాగేశ్వరరావు. ప్రక్కనున్న వ్యక్తి శ్రీ మూర్తి (పద్మాపిక్చర్స్)

శివాజీతో రేఖ!

హిందీలో బిజీనటిగా వెలుగొందే రేఖ (పుష్పవల్లి కుమార్తె) దాసీ ఎంట్ర ప్రయిసెస్‌వారి తమిళ చిత్రంలో శివాజీతో నాయికగా నటించడానికి సమ్మతించింది. ఈ చిత్రానికి ఏ. సి. త్రిలోక్‌చందర్ దర్శకుడు.


మద్రాసులో టి. వి.

1973 వచ్చేసరికి, మద్రాసులో టెలివిజన్ తలుపుతట్టే అవకాశం కనిపిస్తూవుంది. టి. వి. స్టేషన్ నిర్మాణానికి తమిళనాడు ప్రభుత్వం అయిదెకరాల భూమిని ఈనాముగా ఇచ్చింది.

భోలారామ్ లో రాజేష్

వెంకటేశ్వరా పిక్చర్స్ నిర్మించే 'భోలారామ్' కలర్ చిత్రంలో రాజేష్ ఖన్నా నాయకుడిగాను, హేమమాలిని, రాఖీ నాయికగాను నటిస్తున్నారు. వి. గోపాలకృష్ణ నిర్మించే యీ చిత్రానికి సత్పాల్ దర్శకుడు, ఆర్. డి. బర్మన్ సంగీత సారధి.

—శ్రీనివాస్



తన తమ్ముడు, చెల్లెలు వివాహాల సందర్భంగా విచ్చేసిన ప్రముఖ నటుడు యన్. టి. ఆర్. తో కృష్ణ.

పుస్తకాలు

చరిత్రకెక్కిన చరితార్థులు

రచయిత: —శ్రీ చల్లా రాధాకృష్ణ శర్మ, డిమ్మీ 96 పేజీలు. వెల రూ. 2—50. ప్రకాశకులు—యం. శేషాచలం అండ్ కో మచిలీపట్నం మద్రాసు, సికింద్రాబాదు.

వివిధ రంగాలలో పేరు ప్రఖ్యాతులు గడించి, స్వార్థత్యాగులై, తమ జీవితాలను దేశం కోసం ధార పోసిన పెద్దల చరిత్రలు పెద్దలకంటే పిల్లలకే ఎక్కువ ఉపయోగకరమై ఉంటాయి. ఈ ఆశయంతో శ్రీ రాధాకృష్ణశర్మగారు సాంఘిక, రాజకీయ వైజ్ఞానిక, సారస్వత రంగాలలో ప్రసిద్ధి కెక్కిన భారతీయ మహానాయకుల చరిత్రలను ఇదివరలో ఆంధ్ర ప్రభ, 'బాల ప్రభ,' విభాగంలో ప్రకటించి ఆంధ్రుల ఆదరాభిమానాలను చూరగొన్నారు. ఆ మహనీయులలో పాతిక మంది చరిత్రలను సంగ్రహ రూపంగా, పవిత్రంగా ఈ పేరుతో ప్రకాశకులు ప్రకటించారు.

శ్రీ రాధాకృష్ణశర్మగారు సంస్కృతాంధ్ర తమిళ భాషా వాఙ్మయాలలో గొప్ప కృషి చేసిన విద్వత్కవులు. డాక్టరేటు పట్టాన్ని పొందిన విమర్శకాగ్రగణ్యులు. పిన్నల యొక్కయు, పెద్దల యొక్కయు, అభిరుచులకు తగినట్లు చక్కని శైలితో రచన సాగించగల సమర్థులు. అందువల్లనే ఈయన కూర్చిన యీ మహాపురుషుల చరిత్రలు పిల్లలనే కాకుండా పెద్దలను కూడా ఆకర్షించగలవంటే ఆశ్చర్యం లేదు.

ఇందులో తమిళులైన రంగనాథ శాస్త్రి, ముత్తుస్వామి అయ్యర్, శ్రీనివాస శాస్త్రి, సుబ్రహ్మణ్య భారతి చిదంబరం పిళ్లెల యొక్కయు కేరళ రాజకవి స్వాతి తిరునాళ్ యొక్కయు మహారాష్ట్రులు గోఖలే, తిలకుల యొక్కయు, వంగీయులు వివేకానందస్వామి, జె. సి. బోస్, సరోజినీదేవి, శారదామణిదేవి, అరవిందులు, చిత్తరంజన్ దాస్, రామమోహన రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగరుల యొక్కయు, పార్శీ దాదాభాయి నౌరోజీ యొక్కయు, పంజాబీ లజపతిరాయ్ యొక్కయు, బీహారీ రాజేంద్రబాబు యొక్కయు, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లాల్ బహదూర్ శాస్త్రి యొక్కయు ఆంధ్రుల చిలకమర్తి, ప్రకాశంపంతులు, వెంకటరత్నం నాయుడు, వీరేశలింగంల యొక్కయు సంగ్రహ చరిత్రలు పిల్లలకు వచ్చే భాషలో కూర్చబడినవి. ఆదర్శప్రాయాలైన యీ చరిత్రలు పిల్లల మనోవికాసానికి సహకరించ గలవని గట్టిగా చెప్పవచ్చును. పెద్దలుగూడా గుర్తింపగల విషయాలు చాలా ఉన్నవి.

—అంగీరస ●

మోషెదయాన్...

(9వ పేజీ తరువాయి)

అసలా వుత్తరంలో...

మోషె : షలామ్:

ఈ నా వుత్తరం మీకు నా ఆఖరి కానుక. నేను మీకిచ్చిన కానుకల జాబితాలో యీ వుత్తరం అఖరున పెట్టుకుంటే; మీకెవరైనా స్నేహితులంటూ వుంటే వారు దీన్ని చూస్తారు. మిమ్మల్ని నా హృదయం ఎంతగా నమ్మిందో మీకు తెలియదు. కానీ మీరు నాకిచ్చిన ప్రతిఫల మేమిటి? నాకు ద్రోహం చేయడమేగాక, నానా దుర్భాషలూ కూడా ఆడారు.

మనిద్దరికీ మధ్యా జరిగిన ఏ విషయమూ మీకు గుర్తుంచుకోడం సుతరామూ యిష్టంలేదని నాకు తెలుసు. మీరు మరచిపోడమే మంచిది. దేశాన్ని రక్షించే మీలాటి రక్షణమంత్రి తన ఆడస్నేహితురాండ్ర కోర్కెలకు తన కార్యక్రమాలను సర్దుకోడం కష్టం కాదా!

మీరు నన్ను వివాహం చేసుకుంటారని నేను త్రికరణశుద్ధిగా నమ్మానని మీకు తెలుసు. కానీ, మీ దారి నిష్కళంకం చేసుకోడానికి మీకు ఎంత అబద్ధమైనా పెద్దది కానేకాదు.

నాకిక విశ్రాంతి అనేది లేదు. నాకే కాదు మీకూ అది వుండదు. వుండనీయను. నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఎవరి పాప ఖర్మ వారు అనుభవించి తీరాలి.'

...అనుంది.

దయాన్ ప్రత్యర్థి, పార్లమెంటు మెంబరు అయిన యూరీ అవ్నేరీ యీ సావకాశాన్ని చక్కగా వుపయోగించుకున్నారు. తన పత్రిక, 'ఈ ప్రపంచం'లో యీ విషయాలనాయన భూతద్దంలో చక్కగా చూపించారు.

'ఈ రకమైన బాధ్యతారహితమైన పనులు, క్రూరతనపు చేష్టలు ... వీటిలో ప్రజానీకానికి సంబంధాలు' అని పతాక శీర్షికలు పెట్టి రాశాడాయన.

'మోషెదయాన్ ప్రేమ గోతిలోపడ్డారు. తన యీ రహస్య ప్రేమాయణం మీద ప్రజానీకం ఆక్షేపించాలకుండా ఆయన బోలెడు డబ్బు ఆ గొడవకిచ్చి సర్దుబాటు చేశారు.

'ఈ రకమైన బాధ్యతారహితమైన క్రూర చేష్టలు చేసిన యీయన దేశభద్రతలు భద్రంగా వుంచారన్న నమ్మకమేమిటి' అని ఆయన చదువరులను ప్రశ్నించారు.

ఇన్ని గొడవలు రేపినా ప్రజలకు దయాన్ మీదున్న అభిమానాలు రవ్వంత కూడా తగ్గలేదు. ఆయన ప్రేమకథలు, గాథలు విన్నా, వారవి వినిపించుకోలేదు. అంతేకాక ఒక వ్యక్తిని 'కథపులో కొట్టినందుకు' ప్రజ యూరీ అవ్నేరినే విమర్శించింది

ఎటొచ్చీ ఎలిషెవా సంఘటనవల్ల మోషేదయాన్ ప్రధాని అయ్యే అవకాశాలు నాశనమైపోయినా, ఆయన మాత్రం ఇజ్రేలు ప్రజలు మెచ్చే నాయకుడుగా, వారి హృదయాల్లో స్థానం కోల్పోలేదు. ఆయన ధైర్య పరాక్రమాల మీదా, శక్తిసామర్థ్యాల మీదా ప్రజలకు నమ్మకం పోలేదు.

ఆయనింకా ఇజ్రేలు ప్రజలు మెచ్చే నాయకుడే.

(అయిపోయింది) ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1; and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3. Editor : S. Sambhu Prasad.


ఎవడ్రా ఇదికడ్డు పెట్టింది!
నాజుట్టు నాఇష్టం అని ఎందుకన్నావురా నాయనా

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.